

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

1-3-'61

వెల- 25 నయాపైసలు



బోరిబందర్ (బొంబాయి)

ఫోటో—ఎస్. వి. సత్యనారాయణ (సికిందరాబాదు)


బియ్యం
చక్కెర
సమృద్ధి
కాని ఏం లాభం?
మనకు అందుబాటులో
లేవు
సత్వర
విచారణ
జరగాలి
అరాచక శక్తులు

ఆంధ్రసచిత్ర వారపత్రిక

తెలుగు వెలుగులు

"పారావత కలరుత మాధుర్యంతో అలతి అలతి పదాల కూర్పు బిగువుతో జిగితో ఆధునిక కవితామార్గంలో, విశిష్టతగడించుకొన్న" ...అని గురుదేవులు శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రిగారినిగూర్చి "తెలుగు వెలుగులు" లో ముచ్చటిస్తూ తాము వ్రాసిన మాటలు అక్షరాలానిజం.

ముత్తెపుసరుల పోహళింపువంటి పదాభ్యుచితబంధముతో అక్షరరమ్యతను సాధించిన కవిశేఖరులు వారు.

ఇన్నిసాళ్ళకైనా శ్రీ శాస్త్రిగారిని మీ పత్రిక తెలుగు వెలుగులలో చూచినందుకు మహదానందంకలిగింది.

చక్కటి ఆశయంతో, చిక్కటి పదలాలిత్యంతో పాఠకుల మనస్సులకు మలయమారుతాన్ని వీచే మీ 'తెలుగు వెలుగు'లు శీర్షిక చిరస్థాయిగా వర్ధిల్లుగాక!

మా భద్రమ్ (సామర్లకోట)

* * *

15-2-61 తేదీ సంచికలో మీరు ప్రచురించిన తెలుగు వెలుగులలో శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రిగారిని గురించి చదివి ఆనందించితిని. ఇంకా ఇటువంటి మేధావుల గురించి వేయవలసిందని ప్రార్థించుచున్నాను.

కోటిపల్లి రామకోటేశ్వరరావు
(విశాఖపట్నము)

* * *

కార్టూనులు

(మా) మీ పత్రిక వారంవారం శోభాయమానంగా తయారై వస్తున్నది. 15-2-61 నాటి ఆంధ్రపత్రికలో శంకర్ గారి ఎప్పుడూ ఇంతే చూశాను. ఆ భార్య సరదాకై అనుకొండి పాడుకుంటుంటే, భర్త అది అద్దమే ననుకుంటూ, (అద్దంలో ప్రతిబింబంలేదు) చూపడం బాగుగాలేదు. ఆమె సరదాకి ఇంట్లో పాడుకుంటుంటే ఆ భర్త విని సహించలేడా? ఇల్లాగయితే పాడుకోవాలనుకున్న ఆమె కోర్కె తీర్చుకొనుటెట్లు?

కె. రంగనాయకి (నర్సాపురం)

* * *

15-2-61 పత్రికలోని బహుమతిపొందిన శ్రీ కృష్ణ కాశ్యపగారి కార్టూను చాలా బాగుంది. ఇది చూచిన ప్రతివారికి నవ్వు పుట్టుకొస్తుంది.

అబ్దుల్ రహమాన్ (గద్వాల్)

* * *

మీ పత్రికను ప్రత్యేకించి కొనటానికి రెండే కారణాలున్నాయి: "ఊమెన్"గారి వ్యంగ్య చిత్రాలు, తర్వాత శ్రీ కృష్ణగారి "న్యూఢిల్లీ లేఖ". వీరిరువురికి నా అభినందనలు.

జోగయ్య (మశీదుపల్లె)

* * *

కవితా కింకిణి

15-2-61 తేది పత్రికలోని సంసార మాధురి కవిత చదివి చాలా తనిసితిని. "బహుమతి పొందిన కవిత" అని చూచి మిమ్ము మనములో అభినందించకుండా ఉండలేకపోయాను.

కవి సంసారములోని మాధుర్యాన్ని అపూర్వంగా వర్ణించాడు. "అరయ ముద్దులొల్కు ప్రియురాలి మనోజ్ఞ ముఖాబ్జ చంద్రికోదారము తారక దంతకాంతుల వితానము నవ్వుల, వెల్లులుండ సంసారము సంఘకారమయ సాగరమంట విచిత్ర మయ్యోడిన్" నిజమే సంసారములోని మాధుర్యాన్ని చవిచూడని అభాగ్యులు, ప్రియురాలి "చంచలపు చెలువారు కనుంగవ లేమెఱుంగులను చూడనోచుకోని అమాయకులే కాపురము దుఃఖపయోనిధి అని వాపోతారు. పాపం!

మాధుర్యామృత కలశము సంసార పయోనిధి విద్రచ్ఛినవారికే లభించగలదు. సన్యాసులకు పైతము తిరిగి ఆశ రేకెత్తించుసారము ఉందా కవిత్వంలో. చవులూరగ వ్రాసిన రచయితకు దానిని అందంగా ప్రచురించిన ఆంధ్ర పత్రిక సంపాదకులకు నా హృదయపూర్వక ధన్యవాదములు.

నాగం గోపాల్ రెడ్డి (వరంగల్)

* * *

కథ కాని కథ

"కథ కాని కథ"లు ఈమధ్య చాలా బాగున్నవి. నా ఉత్సాహాన్ని నా అభిమాన పత్రికకు తెలుపుకొనుచున్నందులకు నేనెంతో సంతోషిస్తున్నాను.

పూరి బాలస్వామిగుప్త (వెలుదండ)

* * *

కథలు

ఈవారం (15-2-61) పత్రికలో 'విమోచన'కథ చదివాను. కథ చదువుతున్నంతసేపూ మనసు పరిపరి విధాల పోయింది. సూటిగా గుండెల్లో నాటుకుపోయే కథయిది. రాధమ్మ తన కోడలు 'ధరణి'నికూడా తనలాగే ఊహించుకోవటం రచయిత వాస్తవికంగా చిత్రించారు. నిజంగా 'ధరణి'వంటి వదిన ఉన్న సంసారం నిత్యకల్యాణం పచ్చతోరణం. నేటి కోడళ్ళకు ఒక మంచి సందేశమిచ్చి, సంఘానికి నీతిగరిపేకథ యిది. ఈ కథ చదివిన తరువాత నాలోవచ్చిన అనుభూతి మాటలలో వ్రాయలేను. సుమారు పది వారాలనుంచి మీ (మా) పత్రికలో యిట్లాంటికథ చదువలేదు. ఈ కథారచయిత శ్రీ 'హరిబాబు' గారికి నా హృదయపూర్వక నమస్కృతులు.

వి. వి. బి. రామారావు (అయినవిల్లి)

* * *

ఈవారం (15-2-61) మీ (మా) వీక్లీలో ప్రచురించిన కథలు చాలా చాల్గా బాగున్నాయి. "ప్రతీకారం" కథ చదువుతుంటే మనస్సుని గిలిగింతలు పెడుతోంది. ఆ విధంగానే "అంతేనా," "మిధ్యాసుందరి" కథలు గూడా మృదుమధురముగా, చక్కని హాస్యముతో ఆహ్లాదకరంగా వున్నాయి.

"విమోచన'కథలో రాధమ్మ మనోసంక్షోభము చక్కగా చిత్రించారు రచయిత. ఈ కథా రచయితలకు నా మనః పూర్వక అభివందనములు. అట్లే ఆయాకథలకు సంబంధించిన చిత్రములు వేసిన వారినిగూడ మెచ్చుకొనకతప్పదు. ఆ బొమ్మలలోని "లతాంగి నిలు"నిజము గాకనుపిస్తారా?అని చూస్తున్నా.

కె. యస్. శివాజి (విశాఖపట్టణం)

* * *

15-2-61 వారపత్రికలో వీ రాజీ గారు రచించిన ప్రతీకారం కథ చాలా బాగున్నది. కాని మంచి జనాభాగణన సేకరణలో ఉండి మీ విలువైన, రసవత్తరమైన పత్రిక చదువుటకు వ్యవధి లేకున్నది. మార్చి 5 సూర్యోదయమైన వెనుక తీరిక దొరుకును మీపత్రిక చదువుటకు; ఇంత ఘనమైన పత్రిక అందిస్తున్నందులకు మీకు నాధన్యవాదములు.

జి. జి. కమలం (గణపవరం)

* * *

శ్రీ ఎం. వెంకటరెడ్డి (కడప) గారు "పరిపూర్ణ" అను కథానికపై సూచించిన తప్పు నిజమైనదని నేనూ అనుకొనుచున్నాను. ఎందుచేతనో మీగుకూడా ఆ సందేహమును నివృత్తి చేయలేదు. కారణం అవగాహన అవసంలేదు. మీకు కూడ ఆ విషయంలో సందేహంగా ఉన్నదా? ఉన్న యెడల ఆ విషయంపై రచయిత అయినా సందేహనివృత్తి చేయవలసిందని కోరుచున్నాము.

వేదం రామన్ (మద్రాసు)

*మాకు సందేహమేమీ లేదు.

* * *

వనితలకు వినతి

'వనితాలోకం' శీర్షిక రచనలు పంపగోరేవారు కవరుపైన స్పష్టంగా 'వనితాలోకం శీర్షికకు' అని వ్రాయాలి. లేకపోతే అసంఖ్యాకంగా వచ్చే రచనలలో వనితల వ్యాసాలు విడతీయడం కష్టసాధ్యం.

వనితలు పంపే వ్యాసాలు తగుమాత్రపు పరిమితికి – అంటే అచ్చులో రెండు పేజీలకు మించకుండా ఉండాలి.

వ్రాసే రచనగానీ, చేసే సూచనగాని సమకాలీన సాంఘిక పరిస్థితులకు సంబంధించేదిగా ఉండాలి ప్రయోజనాత్మకమైన వ్యాసాలకు ప్రాధాన్యంలభిస్తుంది.

కాగితానికి ఒకే వైపున సిరాతో వ్రాసిన రచనలే అంగీకారపాత్రం కాగలవు. డిజైనులు, పంపేవారు అవి పావుతావు సైజు డ్రాయింగు పేపరుమీద ఇండియన్ ఇంకుతో వ్రాసి పంపవలెను. రచయితుల చిరునామా లేని ఏ రచనా ప్రచురణార్హం కాదు.

గమనిక

కార్టూన్ పోటీలో పాల్గొనగోరేవారు తగుమాత్రపు సైజు కాగితంపై ఇండియన్ ఇంకుతో కార్టూన్ వ్రాసి పంపాలి. క్రింద చిరునామా స్పష్టంగా వ్రాయాలి. చాలీచాలని కాగితాలపై పెన్సిల్తోను, కలంతోను వ్రాసే బొమ్మలు పోటీకి స్వీకరించడం లేదు.

—సంపాదకుడు.

22-2-61వ సంచికలో శ్రీ అంబే గోపాలకృష్ణగారు వ్రాసిన 'క్రొత్తపద్ధతి' అన్న కథ చదువుతున్నంతసేపూ నవ్వువచ్చింది. ప్రతి పేరాలో హాస్యం ఉట్టిపడుతుంది. ఇటువంటి హాస్యరచన వ్రాసినవీరికి నా అభినందనలు పత్రికాముఖంగా తెలియజేస్తున్నాను.

వి. ఆర్. శేఖర్ (చేబ్రోలు)

* * *

15-2-61 పత్రికలో, విమోచన కథ అద్భుతంగా వుంది. కోడలిమంచి తెలుసుకోలేని, రాధమ్మలాటి అత్తలు అత్తపెత్తనం

వచ్చిన దగ్గరనించి, జీవితాంతంవరకు, తమని తామే తిట్టుగుంటూ, అనుక్షణం, కళ్ళనీళ్ళు పెట్టుగుంటూ, జీవితానికి సుఖం మనస్సుకి శాంతిలేకుండా వుండేవాళ్లని, నిత్యజీవితం లో చూస్తూనే వున్నాము. కథ వ్రాసిన హరిబాబుగారికి, చిత్రం వేసిన (శంకర్ గారేనా?) (మా) హృదయపూర్వక అభినందనాలు.

వి. సేతు (హైదరాబాదు)

* * *

1-2-61 తేదీ ఆంధ్ర సచిత్ర వారపత్రికలో "జీవితగీతం" అను కథ పత్రికకు జీవం పోసినది. కథ చాల సహజం ఉన్నది. రచయిత శ్రీ టి. రాఘవేంద్రరావుగారికి నా ధన్యవాదాలు!

ఎం. రామారావు (జంషెడ్‌పూరు)

* * *

15-2-61 వారసంచికలో 'హవిస్' రచించిన 'అంతేనా' కథ చదివి విస్తుపోనివారు లేరు. ఈ కథలో... శాస్త్రి బావమరది లక్ష్మీనారాయణ. అతనికి మాలతి నిచ్చి వివాహంచేయాలని శాస్త్రి ఉద్దేశ్యం. పరిస్థితుల ప్రభావంవల్ల మాలతిని సారధికి, సారధి చెల్లెలు శ్రీదేవిని లక్ష్మీనారాయణకు ఇవ్వటం ఈ కథలో జరిగే ఒక తంతు. ఆ తంతులో ఒక వింత జరిగింది. మరి ఆ వింతను రచయిత, ప్రచురించిన మీరు గ్రహించారో లేదో. మొదటి 'వరుస' ప్రకారం లక్ష్మీనారాయణ, సారధి అన్నదమ్ములు అవుతారు. రెండవ 'వరుస' ప్రకారం అంటే - సారధి చెల్లెలను లక్ష్మీనారాయణ వివాహమాడటముతో బావా, బావమరుదులు అవుతారు. హిందూసంప్రదాయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కథను వ్రాసినట్లులేదు. కథ కోసం వ్రాసిన కథలాగా ఉన్నది. వాస్తవికతలేని ఈ కథానికలో మనం నేర్చుకోతగ్గది 'అంతేనా' అనిపిస్తుంది.

రావు, మూర్తి (హైదరాబాదు)

ఉత్తరాలు

శ్రీ మధురాంతకం రాజారాంగారు వ్రాసిన "కమ్మ తెమ్మెర" కథ మళ్లీ, మళ్లీ చదవాలని పిస్తోంది.

శ్రీ మ. రాజారాంగారి కథలన్నీ ఒక యెత్తు "కమ్మ తెమ్మెర" కథ ఒక యెత్తూను.

ఎ. వి. రంగయ్య (గుంతకల్లు)

* * *

1—2—61 తేదీ నాటి ఆంధ్రపత్రికయందలి కథలలో "మడుగులో మాణిక్యాలు" అను కథ చాలా బాగున్నది. రచయితకు ధన్యవాదాలు.

కె. అహమ్మద్‌ఖాన్ (గుత్తి)

* * *

8—2—61 తేదీ పత్రికలో ప్రచురింపబడిన "బలీయసీ కేవల మీశ్వరాజ్ఞా" కథ అను నిజంగా చాలా బాగుంది. మనుష్యుల మనస్తత్వాలను వివిధ పరిస్థితులలో చక్కగా విశదీకరించారు రచయిత కా. కృ శర్మగారు. ఇంత చక్కటి కథను వ్రాసినందుకు వారికి, ప్రచురించినందుకు సంపాదకునకు నా ధన్యవాదాలు.

కె. పార్థసారధి (తిరుపతి)

8—2—61 తేదీ సంచికలో బలీయసీ కేవల మీశ్వరాజ్ఞా" అన్న శర్మగారు వ్రాసిన కథలోని రామం పాత్ర ఒక విశిష్టతనుకల్గి పఠితల సానుభూతిని పొందునట్టిదిగా ఉన్నది. సుమారు అరడజను పాత్రలు ఈ రచనలో మనం ఎప్పుడో చూచినట్టివిగా—నేర్పుగా పరిచయం చేయబడ్డాయి. కన్నబిడ్డల అభిరుచులను, మనోభావాలను పరిపూర్ణంగా కాకపోయినా, కొద్దిగానైనా అర్థం చేసికోలేక, కన్న తలిదండ్రులే తమ సంతతికి దూరమై విరోధులై పోవడం ఈ కథలో స్పష్టంగా నిరూపించబడింది. ఈ కథద్వారా శర్మగారు మనలో కొందరి లోపాలను, కొందరి మంచితనాన్ని చక్కగా పరిచయం చేశారు.

టి. రమణమూర్తి (అనపర్తి)

8—2—61 తేదీ వారపత్రికలో యఱ్ఱం సెట్టిగారు రచించిన 'అర్ధరాత్రీ—ఆత్మహత్యా' అనే కథలో "నా ఫోటో తేవన్నా మింగారా ఏమిటి" అనే మాట చచ్చేంత హాస్యాన్ని ఒలికించింది. ఇలాంటి రచనలు ఇకముందు మన పత్రికలో ప్రోత్సహించిన మన పత్రిక క్షేమంగ్గా ఉండగలదు.

కె. భగవాన్ (తాడేపల్లి)

* * *

8—2—61 తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురించిన శ్రీ యన్. జయరామిరెడ్డి గారి రచన "సంక్రాంతి సెలవుల్లో" చాల బావుంది. శ్రీ రెడ్డిగారు పల్లెటూరి జీవితాన్ని చాల చక్కగా చిత్రించారు. రచయితకు, యిలాంటి రచనలు ప్రచురిస్తున్న మీకు నా ధన్యవాదాలు.

ఎ. లక్ష్మీనారాయణ (త్యాళ్ళూరు)

* * *

మీరు బాల సాహితిలో ప్రచురించుచున్న "చాటు కథా మంజరి" మాబోటి బాలలు చదివి దానిని బాగుగా నమిలి జీర్ణించుకొనేందుకు కష్టంగా ఉంది. ఇకనైనా దానిని గూర్చి తగు జాగ్రత్త తీసుకుంటారని నేను భావిస్తున్నాను. ఈమధ్య బాలల కథలు చాలా బావుంటున్నవి. 8—2—61 తేదీ సంచికలో ప్రచురించిన 'అంతా ఉట్టిదే' కథ చాలా తమాషగా ఉంది.

డి. బదిరీనారాయణరావు (రాయచోటి)

* * *

1—2—61 సంచికలో 4వ పేజీలోని కార్టూన్ చాలా బాగుంది. ఒక వైపు ఇళ్ళు మునిగిపోతుంటే తన కొడుకు నాన్నా! నా ఎక్కాల పుస్తకం అనటం చాలా బాగుంది. చిత్రకారుడు శ్రీ సుసర్లగార్కి నా హృదయ పూర్వక అభినందనలు.

టి. వి. ఎస్. సుధాకరరావు (చింతలపూడి)

* * *

1—2—61 సంచికలోని 'అందెం రామకృష' (రాజమండ్రి)గారు రాసిన ఉత్తరం చదివాను. నటుడి కర్తవ్యం నటన గురించి రాయటమే అయినా వారు రాసిన వ్యాసాన్ని 'శుద్ధ దండుగ' అని అనుట తగదు. రాసినది నటుడు అయినప్పటికీ, రాసిన మంచి వ్యాసాన్ని దుయ్యబట్టటం దేనికి ? నటుడు అయినప్పటికీ ఎల్లప్పుడూ నటన గురించే రాయాలనుకోవటం పొరపాటు. అసలు ఎవరయినా రాసిన వ్యాసాలలో

(6-వ పేజీ చూడుడు)

కథ కాని కథ

కథకాని కథల పోటీకి రచనలు పంపేవారు కొంతమంది తమ రచనలు కేవలం చిన్న చీటీముక్కలమీద వ్రాసి పంక్తిలో పంక్తిని ఇరికిస్తున్నారు. ఇలాంటివి పరిశీలించటం కష్టం కాబట్టి, రచనలు పంపేవారు రచనకుతగ్గసైజు కాగితంమీద పంక్తికీ పంక్తికీ మధ్య బాగా ఖాళీవదలుతూ వ్రాయాలని కోరుతున్నాము. కాగితాలకు ఒక వైపునే వ్రాయడం కూడా అవసరం.

—సంపాదకుడు

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 25

1-3-61
బుధవారం

శార్వరి ఫాల్గున శుద్ధ చతుర్దశి

★


విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి,
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం:
అంజలీదేవి




ముఖచిత్రం కథ

ఈ వారం ముఖచిత్రం శీర్షికకు సంబంధించిన వ్యాసాన్ని 14 వ పేజీలో చూడండి.

వచ్చే వారం......

'మగవారికి మాత్రమే'—ప్రశ్నావళి
దొరికిన దొంగ, అంగరక్షకుడు—కథలు
చిక్క దేవరాయలు—చాటు కథామంజరి





ఉత్తరాలు

(4-వ పేజీ తరువాయి)

కానీ, మరి ఏ యితరములయిన వాటిలోగాని తప్పు లున్నయెడల చూపెట్టవలెనుగానీ, అనవసరంగా ఒకరిని విమర్శించ కూడదు.

కావూరి శర్మ (బిలాస్‌పూరు)

* * *

గళ్లనుడికట్టు

తాము తమ వార పత్రికలో ప్రకటించుచున్న గళ్ళనుడికట్టుకు, మరునటి వారములో సమాధానములు ప్రకటించుచున్నారు. గళ్ళనుడికట్టు పూరించి పంపుడనికాని, వద్దనికానీ మీరు ప్రకటించలేదు. పైగా గళ్ళనుడికట్టు పూరించి పంపినవారి పేర్లు ప్రకటించుటలేదు. కాబట్టి వృథాగా 15 న. పై. ఖర్చుపెట్టి కవరులోపంపి ప్రయోజనమేమి?

జి. నారాయణరెడ్డి (బి. యాలేరు)

*పూరించి పంపమని మేము కోరలేదే!

* * *

మీ (మా) పత్రికలో ఈమధ్య ప్రచురించుచున్న గళ్ల నుడికట్లు ఏమీ ఉత్సాహము కల్గించుట లేదని చెప్పుటకు చాల విచారించుచున్నాను. 1—2—61 పత్రికయందు గళ్లనుడికట్టు 37 అధారములో 22 నిలువుగడి ఇచ్చి ఆధారమివ్వలేదు. అది మీ తప్పో, లేక అచ్చు తప్పో తెలియకున్నది. ఏది ఏమైనను మీరు ఇటుల ప్రచురించిన యెడల మా ఉత్సాహమునకు భంగము కలిగించినవా రగుదురు. ఇటువంటి తప్పులు ఇకమీద రావని ఆశించుచున్నాను.

మండాల కామరాజు (చెక్కురి)

*అది పొరపాటే. ★

ఉపాధ్యాయుడు — సూర్య వంశమని, చంద్రవంశమని పేర్లు ఎలా వచ్చాయో చెప్పరా?

విద్యార్థి — పగలు పుట్టిన వారికి సూర్యవంశం వారని, రాత్రి పుట్టినవారికి చంద్ర వంశం వారని పేరు పెట్టారండి.

—పి. నరసింహామూర్తి (అనంతపురం)



యుగవెలుగులు 73

క్రమ్మచ్చులో లాగిన కనకశలాకవంటిది కళాకులపతి, శిష్యవరదుడు అయిన శ్రీ వరదా వేంకటరత్నంగారి జీవితం. ప్రకృతి గతిలాగ ఆయన జీవితగతి నియమబద్ధం. అన్నిటా నిరాడంబరత్వం ఆయన నియమ నిష్ఠలకు అలంకారం.

విద్యార్థులు ఆయన సొమ్ము. వారి అభివృద్ధి, అరమరికలులేని శిక్షణ, సాధన, ఆయన తపస్సు. వినయం, నిబ్బరం, నిష్కర్ష ఆయన ధర్మం. ఈ రత్నత్రయంతోనే ఆయన నాలుగు దశాబ్దాలక్రితం మిత్రుడు శ్రీ దామెర్ల రామారావు సంస్మరణ చిహ్నంగా "రామారావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్" రాజమహేంద్రవరంలో స్థాపించి, ఆంధ్రదేశమేకాక, ఇతర రాష్ట్రాలూ గర్వించదగిన ఉత్తమ లలిత కళాశాలగా దానిని తీర్చిదిద్ది, ప్రతిజ్ఞా పాలనంలో యుగంధరునంతటివాడని వాసికెక్కారు.

అనుకరించటం ఆయనకు సుతరామూ గిట్టదు. వ్యక్తిగత ప్రతిభ ఈ అనుకరణలో విశేషంగా దెబ్బతింటుందని ఆయన అచంచల విశ్వాసం. ఎవరైనా మరొకరి బొమ్మలు కాపీకొట్టడం ఆయన ఎన్నిటికీ సహించరు. పరిశీలించి స్వయంగా వేయటంలోనే వ్యక్తిగత ప్రావీణ్యం, చిత్రకళా నైపుణ్యం పుట్టిపడుతుందని సదా హెచ్చరిస్తూ వుంటారు.

ఈ గుణపాఠాన్ని ఆయన పసితనంలోనే నేర్చుకున్నారు. విద్యార్థి దశలోనే ఆనాటి ట్రెయినింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కూల్డ్రేదొర, ఆయన చిత్రకళా నైపుణ్యాన్ని పసికట్టారు. శ్రీ దామెర్ల రామారావు, శ్రీ వరదా వెంకటరత్నం వీరిరువురూ కూల్డ్రే దొరకు అభిమానపాత్రులు. శ్రీ వేంకటరత్నంగారు చిత్రకళారంగంలో ఇంతగా ప్రవేశించటానికి కూల్డ్రే దొర ప్రోత్సాహం, ఆదరణాభిమానాలు కొంతవరకు కారణం కాకపోవు. చిన్నతనంలో ఒకసారి కూల్డ్రేదొర శ్రీ వెంకటరత్నంగారి చిత్ర రచనలు చూడటం తటస్థపడింది. వాటిలో వెల్లివిరుస్తున్న అనన్య సామాన్య ప్రతిభను చూసినారు. అమితానందోత్సాహాలతో మునకలు వేశారట. ఏ బొమ్మలు వేసినా వెంటనే తమకు చూపించమని ఆదేశించారట. ఆ విధంగానే శ్రీ వెంకటరత్నంగారు తాము రచించిన కొన్ని ప్రకృతి దృశ్యాలు తీసుకుని, వారికి చూపించారట. అన్నీ వేర్వేరు చిత్రాలనుండి కాపీ గొట్టినవే. కూల్డ్రేదొర గంభీరంగా వాటినన్నింటిని తిలకించి, మంచి మాటలతో "ఈ పద్ధతి మంచిదికాదు. మీ భారతదేశంలో ఎంత అందమైన ప్రకృతి దృశ్యాలు వున్నాయో నేను చూపిస్తాను" అని అక్కడనుండి తరచు శ్రీ రామారావు, వెంకటరత్నంగారలను వూరిబయట ఏకాంత స్థలాలకు తీసుకు వెళ్లేవారట. ఆ ప్రకృతిలోని అందాన్ని విప్పి చెప్పేవారట. ఈ సంఘటనవల్ల శ్రీ వెంకటరత్నంగారు చాలా సిగ్గుపడ్డారట. తర్వాత వారు మళ్ళీ ఎన్నడూ అనుకరించటానికి పూనుకోలేదని స్వయంగా చెపుతుంటారు.


రంగులుపులుముకొని ఆనందించే చిత్ర కళా విద్యార్థులకు వారు క్రమేపీ తప్పులు తెలియజేసి, వారికి కళలో మెలుకువలు వివరిస్తారు. ఎవరినీ నిరుత్సాహపరచటం వారి మతం కాదు. ప్రతీ వ్యక్తిలోనూ నిగూఢంగా ప్రతిభ దాక్కుని వుంటుందని, తగిన ప్రోత్సాహం యిస్తే అది వెలికివచ్చి ప్రకాశిస్తుందని వారు చెప్తారు. కళాధ్యయనంలో అశ్రద్ధ చేస్తే వారు వూరుకోరు. కఠినంగా మందలించి అయినా విద్యార్థులను సరియైన మార్గంలో త్రిప్పుతారు. ప్రతిభాశాలురుగా తీర్చి దిద్దటమే వారి ఆశయం. ఈ ఆశయసిద్ధికి వారు ఎన్ని కష్టాలనైనా సరకుగొనరు. పైకి ఎంత కఠినంగా మందలించినా, లోపలవారి మనస్సు ఎంత సున్నితమో ప్రతి విద్యార్థికీ తెలుసు. వారి ఆశయమేమిటో అందరికీ తెలుసు. అందుకే వారిని గురించి తలచుకున్నప్పుడు ఆనందాశ్రువులు రాలకమానవు.

చిత్రలేఖనం ఆంధ్రుల ఆస్తి అన్నంతటిది ఆయన అభిమానం. ఈ దృష్టితోనే ఆయన రేఖా పటుత్వంలో, మార్దవంలో పరాకాష్ఠ అంది శ్రీ రాయ్‌చౌదురివంటివారి మన్ననలు పొందింది; నూనూగు మీసాల వయసువాడే ఆయనకు ఇంగ్లాండు, కెనడా మున్నగు విదేశాలలో బహుమతులను, మహామతుల మెప్పును సంపాదించి పెట్టింది.

చిత్ర రచనలోనేగాక వ్యాస రచనలోను ఆయన ఆరితేరినవాడు. సూక్ష్మ పరిశీలన, విషయ వివేచన, నిష్పాక్షిక దృక్పథం వెల్లివిరిసే ఆయన వ్యాసాలు ఆయన పాండిత్యానికి గండరింపులు. కళకు, జీవితానికిగల సంబంధానుబంధాలను విడమరచి చెప్పడంలో ఆయనకు ఆయనే సాటి. తన శిష్యులకూ ఈ రచనా చమత్కృతి అబ్బాలని ఆయన తహతహ. చిత్రకళకు పరిశీలన జీవగర్ర అని ఆయన తరచు చేసే ఉపదేశం. ఈ సూత్రాన్ని జీవితానికీ అన్వయించాలని, అప్పుడే చిత్రకారుడు ఇతరుల చిత్రాలలో గుణాలు, తన చిత్రాలలో దోషాలు కనిపెట్టగలిగి, మెట్టుపై మెట్టు చేరుకోగలడని ఆయన వ్యాఖ్య. ఇంతటి నిబంధనలతో శిక్షణ పొందడంవల్లనే, ఆయనా, ఆయన అంతేవాసులూ ఆంధ్రచిత్రకళలో ఉత్తమ సంప్రదాయాలు స్థాపించగలిగారు.

"సిరిరామోకాలడ్డువారుంటారా ?" అని పాత సామెత. కాని అడ్డే ధీరరత్నాలు ఉంటారు వేంకటరత్నంగారివంటివారు. ఆయన తనంతదా వలచి వచ్చిన సంపదలను, పదవులను నిరాకరించి తన జీవితాన్ని, జీవిత సర్వస్వాన్ని చిత్రకళకే అంకితం చేశారు.

కళ అనే పరదాతో వ్యాపించిన పెక్కు పడమటి 'యిజాల' బురదలో దిగక, భారతీయ సంప్రదాయాలను నవ్య రీతులలో వెలారుస్తున్న వరదావారు, వారి విద్యా సంతతి దినదిన ప్రవర్ధమానమవుతూ, సహజ సుందరమైన కళాకుసుమాలు వికసించడానికి దోహదం కాగలరనడంలో సందేహంలేదు. శ్రీ వేంకటరత్నం తెలుగుతనం గుబాళించే లలిత కళావిస్తరణకు మహాయత్నం. ★



సంయుక్త అరబ్ రిపబ్లిక్ విమాన బలాధ్యక్షుడు ఎయిర్ మార్షల్ సిద్కీ మహమ్మద్ ఇటీవల ప్రధానమంత్రి శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూను కలుసుకొన్నారు. ప్రధాని కుడివైపు ఉన్నవారు ఢిల్లీలోని సంయుక్త అరబ్ రిపబ్లిక్ రాయబారి.

''అంతా మీ చలవే. ఈ ఘనత అంతా తమరిదే. నాదేముంది? ఏదో తమాషాగా ఒక ఊహ పోయింది. అంతే'' అన్నాడు వినమ్రతతో తలవంచుకున్న కొర్డీ. అతనికి నవ్వు ఆగటంలేదు. ఎక్కడో ఫ్రాన్సులో ఉండాల్సినవాడు తను ఇక్కడ డిప్పు దున్నాడు. సాము, గరిడీలు చేసినవాడు, అగ్నిమాపకదళనాయకు డయ్యాడు. అక్కడినించి ఒక్కదెబ్బన ఈ పూట ఒక చక్కని చుక్క తాలూకు దప్పిన మొగుడయి వూరుకున్నాడు, అదీ రాజ హోదాలో.

ఏనుగుమీద హౌదాలో స్పృహలేకుండా పడి ఉన్న ఆ వితంతు స్త్రీకి జరుగుతున్న కథ ఏమిటో కొత్తగా తెలిసే కుదువు కూడా తెలియకుండా మత్తుగా పడుకుని ఉంది.

గజవాహనం క్రమంగా అరణ్యాలు దాటి ఒక మైదానంలో ప్రవేశించింది. అక్కడనించి మరీ వేగంగా పోయింది. ఉదయం 7 గంటల వేళ విశ్రాంతి కోసం ఆపాడు మావటీడు. హౌదాలో యువతి యింకా తెప్పరిల లేదు. కొంచెం నీరు, కొంచెం బ్రాందీ పట్టించి చూశాడు, పార్సీ. మత్తు వదలలేదు. గంజాయి భంగులాంటి మత్తు పదార్థాల ప్రభావం ఎంతటిదో బాగా తెలిసిన సర్ ఫ్రాన్సిస్ క్రోమార్టీ, మరేమీ ప్రమాదం లేదని ధైర్యం చెప్పాడు. ఆయన భయపడేది వేరే విషయం. ఈ అమ్మాయి కోలుకోవడం కాదు. ఆ తరవాతి కథ ఏమిటి అన్నది. ఆమె ఈ దేశంలోనే ఉన్నట్టయితే, ఏ మూల దాగినా, తిరిగి పట్టుబడి పోవడం ఖాయం. ఆ దురాచారాన్ని అమలు జరిపించ దలచుకున్న మూఢ భక్తులు దేశం అంతటా వెల్లువెదరుగా ఉన్నారు. ఇంగ్లీషు పోలీసువాళ్ళు ఎంత అడ్డుపడా లనుకున్నా వీళ్ళు ఆమెను ఎలాగో అలా పట్టుకుని ఎత్తుకుపోయి మారణహోమం చేసేస్తారు. అది మద్రాసైనా ఒకటే, కలకత్తా అయినా అంతే, బొంబాయి అయినా అంతే. అలా తరిమి తరిమి పట్టుకొన్న సందర్భం ఒకటి ఆయనకు ఇటీవలే తటస్థపడింది. అందువల్ల యీ అమ్మాయి బతికి బాగుండాలంటే దేశం వదలి పోవాల్సిందే. ఈ దేశంలో ఉన్నంతకాలం ప్రమాదం తప్పదని హెచ్చరించాడు సర్ ఫ్రాన్సిస్.

అయితే యీ సంగతి ఆలోచిస్తాను అన్నాడు ఫిలియాస్‌ఫాగ్.

పది గంటలకల్లా అలహాబాద్ చేరుకుంది గజవాహనం. కోల్బీ దగ్గర ఆగిపోయిన రైలుదారి తిరిగి యిక్కడ మొదలై కొనసాగుతుంది. ఇక్కడనుంచి కలకత్తాకు ఒక పగలూ, ఒక రాత్రి ప్రయాణం.

అందువల్ల ఫిలియాస్‌ఫాగ్ వేళకు చేరుకొంటా డన్నమాటే. కలకత్తా నించి హాంగ్‌కాంగ్ పోయే ఓడ మర్నాడు మధ్యాహ్నం (అక్టోబరు 25) పన్నెండు గంటలకి బయల్దేరుతుంది.

ఆ యువతిని స్టేషనులోని విశ్రాంతి మందిరంలో పడుకోబెట్టారు. ఊళ్ళోకి వెళ్ళి, ఆమెకు అవసరంకాగల చీరెలూ, తదితర సామగ్రులూ తీసుకురావలసిందని చెప్పి పాస్పార్టును పంపించాడు ఫాగ్. త్వరగా వెనకొచ్చెయ్యమని హెచ్చరించాడు.

పురవీధులలోకి శరవేగంతో పరుగెత్తాడు పాస్పార్టూ.

దేశంలోని పుణ్యక్షేత్రాలలో అలహాబాద్ ఒకటి. అలహాబాద్ అంటే భగవన్నగరం అని తాత్పర్యం. పుణ్య నదులు గంగా, యమునల సంగమ స్థలంలో నిలిచినందువల్ల యిది పుణ్యక్షేత్ర మయింది. దేశం నలుమూలలనుంచీ తీర్థికులు యిక్కడికి వస్తూవుంటారు. బ్రహ్మదేవుడి అనుగ్రహం వల్ల గంగానది దివినుండి భువికి దిగి వచ్చిం దనీ, రామాయణోతిహాసం వల్ల తెలుస్తోంది.

చీరెలు, ఇతర సామగ్రులు కొనే పనిలో పడిగ పాస్పార్టూ నగరం నాలుగు వీధులూ కలియ దిరిగి బాగుగా చూశాడు. పూర్వం ఈ నగర రక్షణకై నిర్మించిన బ్రహ్మాండమైన కోట యిపుడు రాష్ట్ర కారాగారంగా మారిపోయింది. ఇప్పుడు పెద్ద పెద్ద పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు కూడా బహుళంగా లేవు. లండన్ రీజెంట్ వీధిలో ఉండే పెద్ద దుకాణాల లాటివి—అన్ని రకాల వస్తువులూ అమ్మేవి—ఎక్కడేనా ఉన్నాయేమోనని వెతగ్గా వెతగ్గా పాస్పార్టూకు చివరకు తనకు కావలసిన వస్తువులు ఒక మారుబేరాల దుకాణంలో ఒకసారి చేతులు మారిన బాపతువి అమ్మేచోట— దొరికాయి. ఒక తిక్కరకం యూదుడు దుకాణం మీద కూర్చున్నాడు. స్కాచ్ దుస్తులు, పెద్ద అంగరఖా ఒకటి, ఆటర్ చర్మంతో చేసిన గౌను, పాదాలమీద జీరాడే అంత పొడుగున్నది—కొన్నాడు. యూదుడు వీటికి 75 పౌండ్లు అడిగాడు. విస్తు

"మీరు పాట వింటారా? వాయిద్యం నేర్చుకుంటారా? ఇందిరా?" అనడిగాడు సుందర్రావు.

"మీ పాటనే వింటాను" అన్నది ఇందిర.

నెల్లాళ్ళయి ఇదే వరస. సాధనకన్న పాట వింటేనే మనసుకు ఆనందం. ఇది ఇందిర మనసు. మరి విధ్యుక్తధర్మం విస్మరించిన సుందర్రావు గతి?

తాను చెప్పినది చేయడమే అతని విధి అని శాసిస్తుంది ఇందిర.

ఏమైనా ఎడబాటు తప్పనిదే అయింది.

మధ్యలో తండ్రి వివాహం నిశ్చయం అయిందంటాడేమిటి?

"హబ్బ! చంపేశావు. ప్రెస్ కాన్ఫరెన్సుల్లో విలేఖరు లడిగినట్టు అన్ని ప్రశ్న లడిగితే నే నెలా జవాబు చెప్పి యాడవను?" అన్నాడు రామం సిగరెట్టు పెట్టె బయటకు తీస్తూ.

"అయితే ఒక్కొక్క ప్రశ్నకే జవాబు చెప్ప వోయ్ భగవాన్లూ" అన్నాడు సుందర్రావు. రామం సిగరెట్టు వెలిగించుకోబోతూ ఈ మాట విని నవ్వాడు. ఆ నవ్వుకి అగ్గిపుల్ల ఆరిపోగా ఇంకొకటి ముట్టించి, సిగరెట్టు వెలిగించాడు. "వెరీ గుడ్! చమత్కారంగానే మాటాడుతున్నావే! దూరం నించి నిన్ను చూసి ఇవ్వాళో బుద్దుడు ఆవేదం సేవించా వని భ్రమపడ్డాను!" అన్నాడు రామం సిగరెట్టు పొగ వదులుతూ.

"అది సరిలే! ఇక ఆరంభించు నీ కథ."

"నా కథ నే నేకరుపెడతా గాని మహాత్మా! మీ కథ కానీండి" అన్నాడు రామం సుందర్రావు వీపు తడుతూ. సుందర్రావు గట్టిగా వూపిరి పీల్చి ప్రారంభించాడు. "అయితే కాసుకో! మొదటిసారి నేను బియ్యే పరీక్ష ప్యాసయినప్పుడు 'జనరల్ ఎకనామిక్స్' పేపర్లో ......"

"ఘోరం! ఘోరం! ఇన్ని వివరాలను భరించ లేం! క్లుప్తంగా చెప్పెయ్!" రామం మధ్యలో అడ్డు తగిలాడు.

"క్లుప్తంగా అయితే విను. సంక్షిప్త వార్తలు. ఈ సుందర్రా వనేవాడు పోయిన సెప్టెంబరులో బియ్యే పాసయ్యాడు. అప్పట్నుంచీ వీధులు సర్వే చేస్తున్నాడు."

"ఉద్యోగం, గట్రా ...." రామం ప్రశ్నార్థకంగా చూశాడు.

"వేన్నీళ్ళకు చన్నీళ్ల మాటేనా నువ్వనేది?" సుందర్రావు సీరియస్‌గా అడిగాడు.

"అంటే?" ఆశ్చర్యపోయాడు రామం.

"సరే లేవోయ్? ఇంతేనా నీ తెలివి! మా నాన్నమ్మకు తెలిసే విషయం నీకు అంతు పట్టలే దన్న మాట. ఉద్యోగం సంపాదించే ప్రయత్నంలోనే ఉన్నాను గాని ఇంకా అదృష్టం ఎదురుపడలా."

"తెలుస్తూనే ఉంది, నీ వాలకం చూస్తే" అన్నాడు రామం అరంగుళం అరిగిన సుందర్రావు పాదరక్షలను చూస్తూ.

"గ్రహించావు కదూ! ఇక నీ విషయం కానీ."

"చెబుతా కానీ, ముందు నువ్వీ ప్రశ్నకు జవాబు చెప్పు మనం కాలేజీలో చదివేటప్పుడు నీవు జోరుగా పాటలు పాడేవాడివి కాదూ!"

"బాగున్నావా బంగారయ్యా అంటే బర్రె యీనిందా అన్నాట్ట నీలాటి నాయనే ఒహడు. పూర్వ గాథాలహరిలో వృత్తాంతా లన్నీ యిప్పు డెందుకు గానీ, నీ సంగతి చెప్పవోయ్ బ్రదర్."

"అవసరముండే అడుగుతున్నానురా! నేను ప్రోగ్రామ్ నిర్వాహకుడుగా "ఆకాశవాణి" లో పని చేస్తున్నాను. ఏణ్ణర్ధం నుంచీ విజయవాడలో ఉన్నాను. కొద్దిరోజు లయింది ఇక్కడి కొచ్చి. మే మిప్పుడు "నవ్య సౌరభాలు" అనే కొత్త కార్యక్రమం ఏర్పాటు చేయబోతున్నాం. మన దేశంలోని యువ గాయకు లందర్నీ ఈ కార్యక్రమంలో శ్రోతలకు పరిచయం చేయాలని మా సంకల్పం. నీవూ దీనిలో పాల్గొనరాదుట్రా!"

"చాలా థాంక్సురా, రామం! కానీ మన మా అవతారం చాలించేశాం. కాలేజీ వదిలేశాక సంగీతాని కిన్నీ తిలోదకా లిచ్చేశాను" అన్నాడు సుందర్రావు.

"రేడియోలో పాడడమంటే ఏవి టనుకున్నావురా! అస్త్ర సన్యాసం చేసిన అర్జునుడిలా మాట్లా



డకు. ఒక్కసారి పాడావంటే దేశం మొత్తంమీద లెక్కలేనంత మంది నీ కంఠాన్ని విని ఆనందిస్తారు తెలుసా !"

"నా క్కావలసింది కీర్తి కాదోయ్, ఉద్యోగం ! తెలిసిందా ?"

"సుందర్ ! బొత్తిగా అంత వ్యాపారంలా మాటాడతావేం? ఇలా అయిపోతా వనుకోలేదు" చివాట్లు పెట్టే ధోరణిలో అన్నాడు రామ్మూర్తి.

"నా పరిస్థితుల్లో ఉంటే నీవూ ఇలాటి కబుర్లే చెప్పేవాడివి !"

"పోనీలే ! నీవు మా ప్రోగ్రాంలో పాల్గొన వలసిన అవసరం లేదు. రేపు మధ్యాహ్నం మూడు న్నరకి మా స్టూడియోలో ఆడిషన్ పరీక్ష ఉంది. కొందరు యువకుల కంఠాన్ని రేపు పరీక్షించబోతున్నాం. నీవు ఎలాగూ సర్వే డిపార్టుమెంటులో పని చేస్తున్నావు కాబట్టి మా స్టూడియోకి రావడానికి నీ కెలాటి కష్టమూ ఉండదు. వచ్చిన వాడివి అలాగే పాల్గొన్నావంటే, దానిలో పాసయాక కదా నిను ప్రోగ్రాంకు తీసుకుంటారు. అంత అపాయం జరగదులే !" అన్నాడు రామం తేలికగా నవ్వుతూ.

"ఏమిటోయ్ అంత డామేజిగా మాట్లాడుతున్నావు ? ఒక్క బిగిన నీవు పెట్టే టెస్టులు ముక్కైపోసవుతాను. నీకు మళ్ళీ గుర్తుకు తెస్తే పొ. డ. వాయించుకుంటున్నా నను కుంటావు గాని ఇంటర్ యూనివర్సిటీ సంగీతపు పోటీల్లో కర్నాటక సంగీతం, లలిత సంగీతం రెంటిలో గాత్రంలో ఫస్ట్ ప్రైజు ట్రోఫీని గెలిచాను. ఎరుగుదువా !"

"వాల్లేరా ! పూరుకున్నకొద్దీ ఊం డచ్చాలు కొట్టేస్తున్నావు. నీ తలమీ దొరిగిపోయే జేజివాయన లెందరో మా దగ్గర చతికిలబడిపోయారు. పాడగానే సరిపోలేదు. కంఠం మైక్కి సరిపోవాలి. కబుర్లెందుకు ? కలేజా వుంటే రేపు స్టూడియోకి రా ! నీ వెందుకూ పనికిరావని నిరూపించేస్తాను" అన్నాడు రామం చేతులు దులుపుకుంటూ.

"పందెమేనా ?"

"పందెమా ! నీవు సెలక్టయితే నేను చెవి కోయించుకుంటాను. సరా !"

"ముందే చెబుతున్నానోయ్ ! చెవి వృధాగా పోగొట్టుకుంటావు."

"అయితే తప్పక వస్తావుకదూ."

"తప్పక వస్తాను. నీ చెవిమీద ఒట్టు !"

"వెరీగుడ్."

కాసేపుండి మిత్రులు విడిపోయారు.

మరురోజు రేడియో స్టేషనులో టెస్టు అయిపోయాక దానిలో పాల్గొన వచ్చినవారే కాదు, అక్కడి సిబ్బంది యావత్తూ సుందర్రావుని అభినందించారు. "ఈయన కంఠం మన కార్యక్రమానికి వన్నె తెస్తుం దనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు" అన్నా రొకరు. రామం ఎంతో సంతోషించాడు. ఈ విజయమంతా తనదే అయినట్టు మురిసిపోయాడు.

బయటికి వచ్చాక సుందర్రావు "ఏమోయ్, వాన్‌గోగ్ ! ఇపుడు నీ చెవిని ఎవరి చేతిలో ఉంచుతావు ?" అన్నాడు పరిహాసంగా.

రామం నవ్వి "ఇప్పుడు టిఫెన్ నీ కడుపులో

వసంత

ఉంచబోతున్నానోయ్" అన్నాడు. కాసేపాగి "పాపం! నా మాటలకు మోసపోయి నీ వివాళ వచ్చావను కుంటాను" అన్నాడు.

"లేదు లేరా ! నీ కంటే రెండాకులు ఎక్కువే చదివాను. మీ కార్యక్రమం ఇరవైనాలుగో తేదీనాడు కదూ ! అప్పటి వరకూ నే జెప్పినట్లల్లా చేస్తావు కదూ !"

"బాబ్బాబు ! ప్రోగ్రాంనాడు మొహం తప్పించ గలవు ! చెడ్డపే రొస్తుంది. నీ వేం చెబితే అది చేస్తాను". బ్రతిమాలుకున్నాడు రామ్మూర్తి.

"సరే ! అలా రా దారికి" అన్నాడు సుందర్రావు.

> ఉపాధ్యాయుడు—చైనా జనసంఖ్య చాలా అధికం. ఎంత అధికమంటే మనం ఒక్కసారి గాలిపీల్చి వదిలే సరికల్లా ఒక చైనావాడు చస్తూ ఉంటాడు...
>
> ఒక అమ్మాయి పాఠం విన కుండా అప్పుడే పరుగెత్తుకొని వచ్చినట్లు రొప్పుతూ ఉంటే "ఏమిటది" అని ఉపాధ్యాయుడు గద్దించి అడిగాడు,
>
> "చైనా వాళ్ళను చంపేస్తున్నాను సార్" అన్నది ఆ విద్యార్థిని.
>
> —కె. సౌభాగ్యవతి (పాస్కెళల్లు)

ఇరవైనాలుగో తారీఖు వచ్చేసింది. రేడియో ప్రోగ్రాంకు వెళ్ళామా వద్దా అని సుందర్రావు ఆలోచించాడు. కానీ రామ్మూర్తికి మాట ఇచ్చాడు. కాబట్టి వెళ్లా లనుకున్నాడు. తనకి యింట్లో వాతావరణం ఏమీ నచ్చలేదు. అందరూ ఏదిటో శత్రువును చూసినట్టుగా చూస్తున్నారు. ఆ రోజు ఉదయమే గడ్డం చేసుకుందామని తమ్ముణ్ణి వేన్నీళ్ళు తెచ్చిపెట్టమంటే, నాన్న విని "చదువు కునేవాణ్ణి లేవకపోతే పోయి తెచ్చుకోరాదూ ! నీకంతా తీరుబాటేగా !" అన్నాడు. తనెలాగ ఏడవ లేకుండా ఉన్నాడో ఆశ్చర్యం. ఛీ, ఛీ, ఈ కల్మషంలో యిక వూపిరి పీల్చలే ననుకొని గడ్డమైనా చేసుకోకుండానే బయటికి వచ్చేశాడు. పన్నెండు న్నర వరకూ అటూ యిటూ తిరిగాడు. బాగా ఆకలేస్తున్నా లెక్కచేయకుండా ఒంటిగంటకు రేడియో స్టేషన్ చేరుకున్నాడు. రామం ఎంతో ఆప్యాయంగా పిలిచి పలుకరించాడు. "ఏరా ! అలా దిగాలుపడి వున్నావేమిటి ?" అని అనునయంగా అడిగాడు. తనకి భయం పట్టుకుందని బొంకేశాడు సుందర్రావు. రామ్మూర్తి అతడికి ప్రోత్సాహాన్నిచ్చే మాటలు మాటాడాడు. ఖులాసా కబుర్లు చెప్పి నవ్వించాడు. ఆ క్షణంలో రామం అతడి కెంతో సన్నిహితుడుగా కనిపించాడు. అతడి భుజంమీద తల పెట్టి ఏడ్చి తన బాధలు చెప్పుకోవా లను కున్నాడు. ఇంతలో ప్రోగ్రాం వేళయింది. బరువు గుండెలతోనే లోపలికి నడిచాడు.

సుందరికాండ

అందమైన వో భవనం. దానిలో సుందరమైనవో హాలు. అందులో "ఎవరి అరవిందాక్షి ?" అని అందరి డెందాలూ కొందలపడ జేసే వో సౌందర్య రాశి. పసందయిన ఆ సుందరి పేరు ఇందిర.

ఇందిర సోఫాలో చేరగిలబడి కూర్చొని రేడియోను వింటోంది.

"ఆకాశవాణి. నేడు "నవ్య సౌరభాలు" అనే మా కొత్త కార్యక్రమంలో మొదటిసారిగా హైదరాబాదుకు చెందిన కె. సుందర్రావు అనే యువకుని కంఠాన్ని మా శ్రోతలకు పరిచయం చేయబోతున్నాం .... రండి సుందర్రావుగారూ ! మీ గానాన్ని వినిపించండి" అంటోంది వో కంఠం రేడియోలోంచి.

సుందర్రావు ఒక విషాద గీతాన్ని అందుకున్నాడు. శివరంజనిలో, తారస్థాయిలో గాంధారం వద్ద ఆరంభించి జాలీ, విచారమూ ముప్పిరిగొనేలా రాగాన్ని ప్రసరించాడు. మంద్రంలో పంచమాన్ని తాకి హృదయంలోని వేడి నిట్టూర్పులు వెలికి వచ్చినట్టు భ్రాంతి గొలిపాడు. "ఎంత అనిశ్చలమైన దీ జీవితం !" అని స్ఫురింపజేసేటట్టు ఒక స్వరం కూడా సరిగా నిలవక దూరదూరంగా అంగలు వేసుకుంటూ కంఠాన్ని ముందు వెనుకలకు పరువెత్తించాడు. తన జీవితంలోని నిస్సారతను చూపుతున్నట్టు పేలవంగా పాడాడు. పాట వింటున్నంతసేపూ ఆ అనుభవమే కలుగలేదు. "ఇదొక దౌర్భాగ్యజీవి విషాదగాథ. అతడి యెదలో గూడుకట్టుకున్న నిశ్శబ్దమైన ఆర్తనాదాన్ని వింటున్నాం" అని భ్రమింపజేశాడు. సాహిత్యమూ, సంగీతమూ రెండూ పోటీ పడగా వానిని సంధానించే నియంతగా తన కంఠాన్ని విప్పి, కాసించి అనురసంధ్యలో తల్లికోసం పలవరించే లేగ దూడను, అమాయిక బాల కనుకొలకులలో మెరిసే తుషారకణాలనూ, అరవిచ్చిన కన్నులనుండి రెప్పల మీదుగా జారిపోయిన మధుర స్వప్నాలలోని సందేశాన్ని తలపింపజేశాడు.

పాట అయిపోయేసరికి ఇందిర తామర పత్రాల వంటి నేత్రాల్లో బయలుదేరిన బాష్పాలు మెత్తని బుగ్గల మీదుగా దారి చేసుకుని చారలు చారలుగా నీలి రేయాన్ చీర క్రింది వెల్వెట్ బ్లవుజుమీద పడి యింకిపోయాయి.

"మీ పాట అద్భుతంగా ఉంది సుందర్రావు గారూ ! మీరు మాకి ఆనందాన్ని కలిగించినందుకు ధన్యవాదాలు. తరచు మీరు మా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉండాలి ...... " రేడియో పలుకుతోంది.

ఓ దాసీది గదిలో కొచ్చి "అమ్మగారూ, మాస్ట

"అమ్మ వచ్చారు" అని చెప్పి వెళ్ళిపోయింది. ఇందిర త్వరత్వరగా ముఖం తుడిచేసుకుని విసుగ్గా రేడియో ఆఫ్‌చేసి, వయొలిన్ ముందేసుకుని కూర్చున్నది.

ఓ నాలుగు పలాల గరళాన్ని చేతిలో వుంచి "ఇది అమాంతం మింగెయ్!" అంటే ఇందిర నిస్సంకోచంగా మింగేసి ఉండేది. కాని మాస్టరమ్మ వద్ద సంగీతం నేర్చుకోవాలంటే ప్రాణగండంగా ఉంది ఇందిరకు. పైగా ఈరోజు మనసు కూడా అంత బావుండలేదేమో, తన కోపాన్నంతనీ వయొలిన్ మీద చూపిస్తూ శ్రుతిచేయ నారంభించింది.

కళ్ళజోడు పెట్టుకుని, చేతిలో సంచీ వూపుకుంటూ నడి వయస్సులో వున్న ఓ స్త్రీ ప్రవేశించింది. "ఏం ఇందిరా? నిన్నటి పాఠం వచ్చిందా?" అంటూ సోఫాలో కూలబడింది.

"ఆఁ! వచ్చింది" అని గట్టిగా తలూపి వర్ణం వాయించడం ప్రారంభించింది. కాసేపు విని టీచరు "అన్నీ తప్పుగానే వాయిస్తున్నావు. రిషభం అది కాదు రెండోది" అన్నది కోపంగా.

ఇందిర హైస్కూలు అమ్మాయిలా తలూపి మళ్ళీ మొదటినుండి వాయించడం ప్రారంభించింది. ఈసారి ఏమి అపస్వరం వినబడిందో "అయ్యో, అయ్యో! ఇంత నిర్లక్ష్యమా! ఇలా వాయించావంటే నీ కసలు సంగీతం రానేరాదు" అన్న దావిడ.

"పోనీలెండి! రావాలని కోరుకున్న దెవరు?" అన్నది ఇందిర కమాను పెట్టెలో ఉంచుతూ.

"ఏవిటమ్మాయ్! పెడసరంగా ఆ మాటలు? సంగీతం అంటే ఆషామాషీ అనుకున్నావా?" అంది కోపంతో ఎర్రగా అయి ఆవిడ.

ఇందిర ఇది విని మరీ రెచ్చిపోయింది. "చూడండి టీచర్! ఈరోజు నా మనసేమీ బావుండలేదు. పైగా సంగీతం నేర్చుకోవాలని నాకేమంత పెద్ద అభిలాష లేదు. ఈ సంగతి మీరు గుర్తుంచుకుంటారు కదూ! వస్తాను, నమస్తే." అని వయొలిన్ అక్కడ ఎత్తేసి చరచరా హాల్లోంచి వెళ్ళిపోయింది.

సంగీతం టీచరు కళ్ళజోడు లోంచి నిదానంగా వెళ్ళిపోతున్న ఇందిర కేసి చూసింది. తర్వాత క్రింద పడిపోయిన వయొలిన్ కేసి చూసి తెల్లబోయింది. ఆమె కేమీ అర్థం కాలేదు.

అరణ్య (లేక పార్కు) కాండ

పెద్ద జరీ బోర్డరు ఆకుపచ్చ సిల్కు చీర, నయాపైసా బొట్టు, కళ్ళకు కాటుక తీర్చి అపరంజిబొమ్మలావున్న ఇందిర పోర్టికోలోకి వచ్చి డ్రైవర్ని కేకేసింది. డ్రైవర్ కారు తీసుకొని రాగానే "పబ్లిక్ పార్కుకి పోనియ్!" అని పురమాయించింది. దారిలో కొంచెం ఫలహారం కొని కట్టించుకుని మరీ పార్కుకు వెళ్ళింది.

పార్కు దగ్గర కారు ఆగాక వాచీకేసి చూసుకుంది. ఉదయం పదకొండు గంట లయింది. "సాయంత్రం నాలుగింటికి కారు తీసుకొచ్చి ఇక్కడే నన్ను కలుసుకో" అని చెప్పింది డ్రైవరుతో.

"మరి, అమ్మగారూ! మధ్యాహ్నమంతా ...." డ్రైవర్ నసిగాడు.

"ఎక్కడో ఉంటాను. నీ కెందుకు? వెళ్ళు" అని కసిరేసి పార్కులోకి వెళ్ళింది.

మధ్యాహ్నం కావస్తోంది. కాబట్టే జనం పార్కులో పలచగా ఉన్నారు. నిర్జనంగా ఉన్న ఓమూల ఫలహారం ముందేసుకుని కూర్చుంది. కాసేపు తనకు స్వతంత్రం లభించిందని సంతోషించింది. ఇందిర తండ్రి ఓ పెద్ద లక్షాధికారి. పెద్ద వ్యాపారస్థుల్లో ఒకడు. ఇందిరకు తల్లి లేదు. తండ్రికి ఇంటి గొడవలు చూసుకునే ఓపిక లేదు. కాబట్టి ఇంట్లో ఇందిర మాటే చలామణీ అవుతోంది. జీవిత మంటే ఆమెకు పువ్వుల బాటే కావచ్చు. కాని దానిలోనూ కంటకా లున్నాయనేది స్పష్టం. ఆమె జీవితంలో ముఖ్యమైనదని అనదగిన కంటకం ఆమెకు సంగీతం చెప్పే టీచరు పేరిట చెల్లుబాటవుతున్నది. నాగసాకి మీద ఆటం బాంబు వేయడం వల్ల ఆ వాతావరణం ఎలా కలుషితమైపోయిందో, హైదరాబాద్ నగర వాతావరణం కూడా అలా కలుషితమై పోవడానికి ఆవిడే కారణమని ఇందిర దృఢవిశ్వాసం. ఆవిడ జ్ఞాపకం రావడంతోటే ఇందిర గుండెల్లో రాయి పడింది. ఒంటిగంట కుండే పాఠాన్ని తప్పించుకోవాలని తనిలా పారిపోయివచ్చేసింది. పాఠం చూస్తేనా వచ్చి చావదాయిరి! కష్టపడి కృషి చేయడాని కయినా ఉత్సాహ ముండి ఏడిస్తేనా?

"హూఁ! శుద్ధ రిషభం కాదు. రెండోది!" అని బరువుగా నిట్టూర్చింది. గడ్డిపరక నోట్లో ఉంచుకొని నములుతూ తిరిగి ఆలోచనల్లో పడిపోయింది. ఆలోచించేకొద్దీ చెడ్డ తలంపులు వికటాట్టహాసం చేస్తూ ఆమెకు భయం కలిగించినై. ఈ బాధ భరించలేక ఆలోచించడం మానేయాలనుకుంది. గాలికి మెల్లగా వూగే సరుగుడు చెట్లను చూసింది. కాసేపు రోడ్డుమీంచి వినబడే అరుపులను విన్నది. మరి కాసేపు దూరంగా కనవచ్చే నౌబత్ పహాడ్‌వేపు చూసింది. అయినా ఆలోచనలు ఆమెను వెన్నాడుతూనే ఉన్నాయ్.

"ఛీ! ఏవిటీ అర్థం పర్థం లేని ఆలోచనలు? ఏదేనా మంచి విషయం గురించి ఆలోచిస్తే?" అనుకుంది. తనకి సంగీతమంటే ఇష్టమేనా? ఎందు కిష్టంలేదు.? ఆ రోజా అబ్బాయెవరో రేడియోలో పాడితే ఏడ్చేసింది తను. తన కళ్ళ వెంట నీ రెలా కారిందో తనకే తెలియదు. పరవశత్వం అంటే అదే నేమో! కాని టీచర్ పాటలు చెబితే కాస్తయినా బుర్ర కెక్కదేం? ఆ సాలూ, రీలూ, గాలూ ఎంత చెప్పినా అర్థంగావు. ఆ అబ్బాయి పాడితే మట్టుకు వినసొంపుగా ఉంది. మనసుకు హాయనిపించింది, పంటచేల మీద నించి పైరు గాలి వీచినట్టు, ఆకాశంలోంచి జాలువారే అమృతధారతో తడిసినట్టు. అబ్బ! అంత బాగా పాడగల అబ్బాయి లుంటారా! సినిమాల్లో పాడుతుంటారుగాని వారు యంత్రాలతో ఏదో మంత్రం చేస్తారులెద్దూ! కాని ఆ అబ్బాయి రేడియోలో నిజంగా వచ్చి పాడాడంటే, నిజంగా అతడంత బాగానూ పాడగలిగినవాడై ఉండాలి. సంగీతం నేర్చుకుంటే అలాటి వాళ్ళ దగ్గర నేర్చుకోవాలి. వాళ్ళటీచరు పాడుతుంది చూడరాదూ! దానిలో అన్నీ ప్రతిమధ్యమాలూ, కాకలి నిషాదాలూ విన

వసంత

బడతై తప్ప పాట మచ్చుకైనా వినబడదే ! అన్నట్టు ఆ అబ్బాయి దీ వూరేనట. ఎక్కడున్నాడో తెలిస్తే బావుణ్ణు ......

వాచీ చూసుకుంది. ఒక గంట మాత్రం గడిచింది. ఏం చేయాలో తోచక దిక్కులు చూస్తోంది. ఫలహార మేమన్నా తిందామనుకొన్నది. కానీ ఆకలి వేస్తున్న ట్టనిపించలా. ఇంతలో ఎవరో ఇద్దరబ్బాయిలు తను కూర్చున్న స్థలానికి దగ్గరగానే వచ్చి కూర్చున్నారు. వాళ్ల లోకంలో వాళ్లున్నట్టున్నారు. ఏదో మాటాడుకుంటూ హడావిడిగా వచ్చారు. ఒకడు ముంజేతిమీద ఆనుకొని కూర్చున్నాడు. ఇంకొక అబ్బాయి శుభ్రంగా మఠం వేసుకున్నట్టు కూర్చున్నాడు. ఏం ప్రదేశాలో, కాసేపయినా ఒంటరిగా కూర్చోడానికి వీలుండదు. ఎక్కడికయినా ఇంకోచోటికి పోదామా అని తన పెద్ద కళ్లను సారించి అటూ యిటూ చూసింది.

"రేరాజు రాకకై విరియు కలువలు రెండు" అంటున్నాడో అబ్బాయి. ఈ మాటలు విని తను ఆశ్చర్యపోయింది. తనను చూసే అంటున్నారేమో ! తన కళ్లను కలువలతో పోలుస్తున్నాడా? ఎంత సాహసం ! కోపంతో కళ్లు దించేసుకుని తల వంచుకుంది.

"ప్రియు కరస్పర్శచే దొరలు సిగ్గది మెండు" అదే గొంతు మళ్లీ పలికింది. ఆ కంఠం ఎక్కడో విన్నట్టే వుంది. కానీ కోపంలో తనిదేమీ పట్టించుకోలా. ఇప్పుడు తనకి రుజువయిపోయింది, వాళ్లెందుకిలా వెకిలి వేషాలేస్తున్నారో! ఒంటరిగా ఉన్న అమ్మాయిలను చూస్తే అబ్బాయిల కెంత లోకువ ! ఛీ! ఇలా కాదు. వీరికో గుణపాఠం నేర్పాలి, అనుకుంది మెల్లగా వారు కూర్చున్న స్థలంవేపు ధైర్యంతో నడిచి వెళ్లింది.

"నమస్తే ! నా పేరు ఇందిర !" అన్నది కోపంగా వారి నుద్దేశించి. మిత్రు లిద్దరూ ఆశ్చర్యంతో తికమక లయ్యారు. ఒకడు మాత్రం రెండోవాడితో "ఒరే ! మెంటల్ హాస్పిటల్లో డాక్టర్లు ఈరోజు జాగ్రత్తగా ఉన్నట్టు లేదురా !" అన్నాడు. రెండో అతను మాత్రం ధైర్యంగా "నమస్తే ! నా పేరు సుందర్రావు !" అన్నాడు.

ఇందిర కోపంగా రెండో వ్యక్తి వేపు చూసింది. "మావాణ్ణి ఆట్టే గమనించకండి. వాడు ట్టి సైడ్ హీరో. తొందరపడి అభిప్రాయాలు వ్యక్తీకరించడం వాడి రివాజు. పేరు రామ్మూర్తి. రేడియోలో ఉద్యోగం వెలగబెడుతున్నాడు" అన్నాడు సుందర్రావు.

"ఒంటరిగా ఉండే అమ్మాయిలను ఏడిపించే ఉద్యోగం మీరు వెలగబెడుతున్నారా ?" గంభీరంగానే మొహం జేవురింపజేసుకుని అడిగింది.

"కరెక్ట్ ! బాగా అడిగారు. మీరేనా బుద్ధి చెప్పండి. పై జెప్పబడిన ఏ డైలాగు నైతే విని మీరిక్కడి కొచ్చారో సదరు డైలాగును ఉచ్చరించింది వీడే" నన్నాడు రామ్మూర్తి.

"పొరబడ్డారు ! నా ఉద్యోగం అది కాదు. మొన్న మొన్నటి వరకూ హైదరాబాద్ రోడ్లు కొలిచే డిపార్టుమెంటులో పనిజేశాను. ఈ మధ్యే ఈ రామ్మూర్తి అనేవాడి ప్రోద్బలంతో రేడియో కార్యక్రమాల్లో పాల్గొంటున్నాను. ఇంకా నా సంగతి చెబితే సొ. డ. అనుకుంటారేమోనని భయంగా ఉంది. లాపోతే మొన్న 24 వ తేదీనాడు "నవ్య సౌరభాలు" అనే కార్యక్రమంలో బ్రహ్మాండమైన ఓ పాట పాడేశానని చెప్పేద్దును" అన్నాడు గర్వంగా. ఇందిర తెల్లబోయి అతణ్ణి చూసింది.

"నిజంవేనండి ! ఇతడి గానం అద్భుతంగా వుందనీ, తిరుగా ఇతడిచే పాటలు పాడించమనీ శ్రోతలు చాలామంది దేశం నలుమూలలనుంచి మాకు ఉత్తరాలు వ్రాశారు" అన్నాడు రామ్మూర్తి.

"ఏంవనుకున్నారు మరి ! రేపో పాట మళ్లీ రేడియోలో పాడబోతున్నాను. ఆ పాటను సిద్ధం చేసుకోడానికనే ఇక్కడి కొచ్చాము. ఆ పాటను రెండు సార్లు పలుకుదామని అనుకున్నాను ఇంతలోకే మీరున్నూ ......" సుందర్రావు ఆమె మొహంలోకి చూస్తూ అన్నాడు, కాస్త ఆశ్చర్యపోతూ.

ఇందిర మెల్లగా వారి ప్రక్కనే చదికిల బడింది. రామం గాభరా పడ్డాడు. "ఒరేయ్ ! కొంపదీసి ఈ అమ్మాయి మూర్ఛబోవటం లేదుగదా !" అన్నాడు. ఈ మాట ఆటంబాంబులా పనిచేసింది. ఇందిర తారాజువ్వలా లేచి "ఇన్సల్ట్ ! నాకు మూర్ఛరోగ ముందంటున్నారా ! ఇందాక పిచ్చెక్కిం దన్నారు, ఇప్పుడు మూర్ఛ అంటున్నారా !" అన్నది కోపంగా. సుందర్రావు సర్దివేసే ధోరణిలో "పోనీలెండి ! మావాడు ట్టి తొందర మనిషి. వాణ్ణి ఆట్టే గమనించకండి" అన్నాడు.

"గమనించను సరే. వీళ్లైతే నేనూ ఇన్సల్టు చేస్తాను" అన్నది.

"సరే, అలాగే చేయండి" అని వప్పుకున్నారిద్దరూ.

"ఇప్పుడు కాదు. నా కెప్పు డిష్టమయితే అప్పుడు చేస్తాను" అన్నది.

"సరే, సరే !" బేషరతుగా అంగీకరించారు.

ఇందిర నవ్వు తెచ్చుకుని, "ఇంతకూ రేడియోలో పాడిన సుందర్రావు మీరేనా ?" అని అడిగి, అతడి ప్రక్కనే కూర్చుంది.

"మరేనండి !" అన్నాడు సుందర్రావు బెరుగ్గా. ఏం మాటలాడితే ఏం ముంచుకు వస్తుందోనని భయపడ్డాడు కూడా.

"అబ్బ ! ఎలాగైతే నేం కనిపించారు ! మిమ్మల్ని కలుసుకోవాలని ఎన్నాళ్లనించో అనుకుంటున్నాను."

"ఆ విషయం మీరు నాకు ముందుగా తెల్పి వుంటే నేను వెంటనే వచ్చి మిమ్మల్ని కలుసుకునేవాణ్ణి సుమండీ !" అన్నాడు సుందర్రావు.

"మరేం ! మీరంత బాగా పాడారు కదా మీకు సాపాలు తెలీవా ?" అనడిగింది ఇందిర.

"తెలీకేం ? మహ చక్కగా తెలుసు."

"తెలిస్తే మరేం ! మీ రవి పాడలేదేం ? పాట లాగే పాడారే !" ఈ కాంప్లిమెంటు అద్భుతంగా ఉందనుకున్నాడు సుందర్రావు.

"పాటను పాటలాగే పాడాలి. సాపాలు కావాలంటే అవొచ్చు. వింటారా ?" అన్నాడు.

"వద్దు వద్దు. అనబోకండి. నాకు తల తిరిగి నట్టుంటుంది. మరేఁ ! మా పంతులమ్మే ! అన్నీ అలాగే పాడా లంటుంది. అలా పాడితే ఏఁవైనా బావుంటుందీ ?"

"ఏం బావుంటుందీ ! ఏమాత్రం బావుంటుందీ!"

"మనిద్దరి భావాలు బాగా సరిపోయాయే ! మరేఁ ! ఆవిడ నా కన్నీ అవే నేర్పుతుంది. అలా చేయడం ఏఁవైనా బావుందీ ?" బుంగమూతి పెట్టి మురిపెంగా అడిగింది.

"అబ్బే ఏం బావుందీ ? కాస్తయినా బావులేదు."

"భలే ! భలే చెబుతున్నారండీ ! మరేఁ ! ఆవిడన్నీ అలాగే పాడుతుంది. ఇలా చేస్తే ఏఁవయినా బావుం టుందీ ?"

"ఆవిడయితే బావుంటుంది. ఎందుకంటే ఆవి డకు సరిగ్గా నేర్పడం రాకపోవడమే గాక, సరిగ్గా పాడడం కూడా రాదని నా అభిప్రాయం."

"గుడ్ ! నా అభిప్రాయం కూడా అదే ! మరేఁ! నాకో మంచి అయిడియా తట్టింది. మా టీచ రుంది చూడండీ .... "

సుందర్రావు పార్కంతా కలియజూశాడు. "అబ్బే ! ఆ మూల ఒక ఫలహారం పొట్లం తప్ప మీ టీచ రెక్కడా కనబడ్డం లేదండీ !" అన్నాడు. రామం గొంతు తగ్గించి అతడితో రహస్యంగా "ఒరేయ్ ! వోవరాక్షన్ చేస్తున్నావురా ! కాస్త తగ్గు" అన్నాడు. సుందర్రావు అతడి వంక తిరిగి మెల్లగా "నీకేం తెలుసోయ్ ! మతి తప్పిన అమ్మాయిల దగ్గర శ్రుతిమించి ప్రవర్తించాలి!" అన్నాడు.

ఇందిర చెబుతోంది : "మా టీచరుంది చూడండి. ఆవిడను మానాన్నతో చెప్పి ఈరోజు నించీ ఇంటికి పంపించెయ్యదలుచుకున్నాను."

"మంచి పని చెయ్యదలచుకున్నారు. ఎవరింట్లో వా రుండడం మంచిది." సుందర్రావు ఆమె నిశ్చ యాన్ని హర్షించాడు.

"మీ రిప్పుడు నాతో మా యింటికి రారాదూ ? అనడిగిం దామె.

"మధ్య నే నెందుకండీ ?" అతడు విస్తు బోయాడు.

"మా టీచరుకు గుడ్‌బై చెబుతా నన్నాను కదా ?"

"అవును."

"అప్పు డామె మొహ మెలా ఉంటుం దంటారు చూట్టానికి ?"

"బలే రంజుగా ఉంటుందండీ !"

"రంజుగా ఉంటుంది కదూ !"

"సందేహమా !"

"అయితే ఆవిడ మొహం చూద్దురుగాని పదండి."

'చూడా లంటారా ?"

"తప్పకండా !"

"వెళ్లాలంటారా ?"

"అవశ్యం" అంటూ ఇందిర లంచ్ బాస్కెట్ వేపు దారితీసింది.

"ఒరే రామం ! కర్తవ్యం ?" సుందర్రావు ప్రశ్న

"వెంబడించడం."

"మరి నీవో ?"

"అనవసరం !"

"ఓరి రావణాసురుడా ! ఆప్తమిత్రుణ్ణి, అందులో నీ ప్రోగ్రాం కోసం ఎంతో కష్టపడిన వాణ్ణి మనస్సు సరైన స్థితిలో ఉన్నదని రుజువు గాని వో అమ్మాయితో వదిలేసి చక్కా పోతావుట్రా ఈవిడే యిలా ఉన్నదే ! ఇక యీమె తండ్రి ఎలా ఉంటాడో !" ఆకాశానికి నమస్కరించాడు.

"ఏం చేస్తాం. ఏడు. నీ ఖర్మ .... వస్తానండి తొందరాదేవిగారూ !" రామ్మూర్తి అన్నాడు.

"మంచిది. వెళ్లిరండి హరమతిగారూ" అన్నది ఇందిర.

*   *   *   *

ఆఫీసురూం లోనికి చెంగున లేడిపిల్లలా ఎగురు కుంటూ వచ్చి ఇందిర రఘునాధరావుగారు రాసు కుంటున్న కుర్చీ మోచేతిపై కూర్చుంది. సుంద ర్రావు బడిపిల్లవాడిలా ఆమె ననుసరించి వచ్చి టేబుల్ దగ్గర నిలబడిపోయాడు.

"భోజనానికి పిలవడాని కొచ్చావా, అమ్మాయ్ ?' అనడిగారాయన తలెత్తకుండానే.

"కాదు నాన్నా ! మా టీచరును మానిపించె య్యండి !" అన్నది ఇందిర.

రఘునాధరావుగారికి తొందరగా మాట అర్థం కావు. ఎప్పుడూ ఫైళ్లలో తలదూర్చి ఉండడమే అందుకు కారణం. ఆయన తలెత్తి కుమార్తె వంక కాసేపు చూసి "నీ వనే దేమిటమ్మాయ్ ?" అనడిగారు.

"నాకు సంగీతం చెప్పే టీచరు లేదూ ! ఆవి డను మానిపించెయ్యండి నాన్నా !" అన్నది ఇందిర వోపిగ్గా.

"మరి నీవు సంగీతం నేర్చుకుంటా నంటివి కదమ్మా ?" అనడిగారు తిరిగి తల ఫైళ్ళలోనికి పోనిస్తూ. ఒక్కోసారి ఆయన బుర్ర అమోఘంగా పనిచేస్తుంటుంది.

"నేను ఆవిడ దగ్గర మానేసి, సుందర్రావ్ అనే ఆయన దగ్గర సంగీతం నేర్చుకుంటానండీ ! ఇదిగో ఈయన గొప్ప విద్వాన్ ! రేడియోల్లో పాడుతుంటాడు" అని సుందర్రావును చూపింది.

రఘునాధరావుగారు తలెత్తి సుందర్రావుని చూశారు. అతణ్ణిగురించి ఇందిర చెప్పింది ఆయన వినలేదు. తేరిపార అతడి వంక చూశారు. ఎవరీ నూతన వ్యక్తి ? ఏం పనిమీద వచ్చాడో ఆయనకు తెలియలేదు. బహుశః ఏదో వ్యాపారం పనిమీదనే వచ్చివుంటా డనుకున్నారు. "నమస్తే ! అలా కూర్చోండి !" అని కుర్చీ చూపించారు. సుంద ర్రావు జంకుతూ కుర్చీలో కూర్చున్నాడు.

"మీరేం పనిమీద వచ్చారండీ ?" అనడిగారు.

"నేను .... నేను .... మీ అమ్మాయి .... " సుంద ర్రావు నీళ్లు నమిలాడు. ఇందిర కలిగించుకుని "కాదు నాన్నా ! ఈయన సుందర్రావని ప్రఖ్యాత సంగీత విద్వాంసులు. నే నీయన దగ్గర సంగీతం నేర్చుకుంటాను" అన్నది.

"మరిప్పుడు నీ కొక టీచ రున్నది కదమ్మా ?" ఆమె తండ్రి అడిగాడు.

"మ .... మ్మరేనండీ .... " సుందర్రావేదో చెప్పబోయాడు.

ఒకరు — సినిమా ఎలా ఉందిరా?

మరొకడు — చాలా బాగుందిరా!

ఒకరు—జనం ఎలా వస్తు న్నారు?

మరొకరు—టిక్కెట్లు కొను క్కొని గేటు లోపలి నుంచి వస్తున్నారు.

—కె. ఎస్. మూర్తి (అనకాపల్లి)

"ఆవిణ్ణి తీసివేయాలని చెప్పాను కదండీ !" ఇందిర కంఠంలో విసుగుతోచింది.

"ఓహో ! ఆవిణ్ణి తీసివేయాలంటావా ! బావుంది. చక్కగా చెప్పావమ్మా ! అరటిపండొలిచి చేతబెట్టినట్టు చెప్పావు. బాగా అర్థమయింది. ఆవిడను తీసివేయాలన్నమాట. వెరీ గుడ్ ! తీసి వేయాలి !" మర్చిపోకుండా యీ విషయం వల్లె వేస్తున్నట్టు అన్నారు రఘునాధరావుగారు.

"అంతేకాదు ! ఈ సుందర్రావుగారిని ఆవిడ స్థానంలో వేయాలి" అన్నది ఇందిర పట్టుదలగా.

"ఓ .... హోహో ! అలాగా. ఈయన్ను ఆవిడ స్థానంలో వేయాలి. బావుంది. అలానే చేసేద్దాం. వెంటనే చేసేద్దాం !"

"అది కాదండీ .... " అని సుందర్రావు ప్రారం భించాడు కాస్త ధైర్యాన్ని కూడగట్టుకుని.

"అరే ! అదికూడా కాదన్నమాట ! ఏదో చిక్కుగా ఉన్నట్టుందే వ్యవహారం చూస్తే" అన్నారు రఘునాధరావుగారు తిరుగా ఫైళ్లలోకి తల దూరుస్తూ.

"మరేనండి .... " సుందర్రావు మొదలెట్టాడు మెల్లగా.

"చెప్పండి" సుందర్రావుకు ప్రోత్సాహం ఇస్తు న్నట్టు తల వంచుకునే చెప్పారు రఘునాధరావు గారు.

"నేనండీ .... "

"కానీండి !"

"చూడండి ! .... "

"తర్వాతండి ?"

"అహ ! అది కాదండి."

"సర్లెండి."

ఛ ! ఈ రకంగా అయితే సంభాషణ కాస్త యినా ముందుకు జరగదని సుందర్రావుకి అర్థమై పోయింది. సాహసించి, ఊపిరిపీల్చుకుని ఒక్క గుక్కలో చెప్పేశాడు. "నేననే దేమంటే మీ అమ్మా యికి సంగీతం ట్యూషన్ చెప్పడానికి నే నిప్పుడు ఇక్కడికి రాలేదు !"

"ఓహో ! అలాగా !" అన్నారు రఘునాధ రావుగారు ఓ ఫైల్‌ను సీరియస్‌గా చదివేస్తూ.

(52-వ పేజీ చూడండి)


G. RAMU

అటు అమెరికాలో చలనచిత్ర కళలో శిక్షణ సంస్థలు వుండడమేకాక, పెద్ద స్టుడియోలకు అనుబంధ శిక్షణసంస్థలు వున్నవి కాగా విశ్వ విద్యాలయాలలోనే అభినయ తరగతులున్నవి సినిమా రంగంలో ప్రవేశించే సరికే పరిపుష్టమైన శిక్షణ అలవడి వుంటుంది ఇక్కడ ఆంధ్ర దేశంలో అట్టివేవీ లేకపోగా ఆ చదువులకు నోచుకొనగల, నోచుకొన్న 'తారలు' ఎందరు వుంటారు? 1927 మే 14 న తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురంలో జన్మించిన 'అంజమ్మ'కు స్వగృహమే, స్వకుటుంబమే అభినయ శిక్షణ కేంద్రమైంది నాటక కుటుంబంలో పుట్టిన అంజలి బాల్యదశలోనే స్టేజి ఎక్కారు బాల నాయకుని వేషాలు వేసేవారు "హరిశ్చంద్ర"లో లోహితాస్యుడి పాత్ర ధరించేవారు

అమ్మాయి అబ్బాయి వేషాలు వేస్తూవుంటే అబ్బాయి ఆదినారాయణరావు అదే గోదావరి మండలం నాటకాలలో ఆడవేషాలు వేస్తూవుండే వారు దరిమిలా ఆయన నాటక కంపెనీ సంగీత నిర్వాహకుడైనారు నాటక మండపమే అంజలి, ఆదినారాయణరావులకు (1942 లో) వివాహ మండపమైనది మరి నాలుగేళ్ళలో (1946) స్టార్ మేకర్ శ్రీ చిత్తజల్లు పుల్లయ్య "గొల్లభామ" మోహినిగా అంజలీ, మరి నాలుగేళ్ళకు (1950) బి ఏ సుబ్బారావు "పల్లెటూరి పిల్ల" సంగీత దర్శకుడుగా ఆదినారాయణరావూ వెండి తెరకు పరిచయమైనారు 1953 లో అంజలి పిక్చర్స్ స్థాపించి స్వంతంగా చిత్ర నిర్మాణం సాగిస్తున్నారు వీరి తాజా చిత్రం "ఋణానుబంధం"లో వేషభాషలు గురించి పట్టించుకోక పోవడమంటూ జరిగితే అంజలి బాగానే నటించారని చెప్పవచ్చు

ఈ మధ్యకాలంలో ఉత్తమ హిందీ సంగీత దర్శకుడుగా బొంబాయి ఫిలిం జర్నలిస్టులు "సువర్ణ సుందరి" ఆదినారాయణరావును ఎన్నుకొనడం, అంజలి బొంబాయి హిందీ చిత్రాలలో సయితం నటించడం జరిగింది

అబల సబల

అబల అంజలి ఇక్కడ మద్రాసులో దక్షిణ భారత ఫిలిం వాణిజ్య మండలి ఉపాధ్యక్షురాలుగా (1950—1951) మొన్న దక్షిణ భారత ఆర్టిస్టుల సంఘం అధ్యక్షురాలుగా పని చేసి ఎబల అని అనిపించుకొన్నారు ఈ పదవులకేమిగాని ఈమె అసలు బలం ఘంటసాల బలరామయ్యగారి "శ్రీ లక్ష్మమ్మ కథ" నిర్మాణ సమయంలో (1950) తేలింది. అటు మీర్జాపురం రాజా ఆధ్వర్యాన శ్రీ గోపీచంద్ "లక్ష్మమ్మ", ఇటు ప్రతిభా బ్యానర్‌లో శ్రీ ఘంటసాల బలరామయ్య "శ్రీ లక్ష్మమ్మ కథ" పోటా పోటీగా "షూట్" చేశారు రెండు నెలలలోపు షూటింగ్ రోజులలో రెండు చిత్రాలూ తయారైనవి రెండవ చిత్రంలో అంజలికాదు శ్రీ లక్ష్మమ్మకు వాహిని స్టుడియోలో రాత్రింబగళ్ళూ మకాం చిత్రంలో నిర్విరామమైన షూటింగ్ రాత్రింబగళ్ళూ పని చేస్తున్నందు

62 వ పేజి చూడండి



'భట్టి విక్రమార్క'లో ఎన్. టి. రామారావుతో



'కన్నకూతురు'లో అక్కినేని నాగేశ్వరరావుతో

తొలివలచినది రంభ

రంగధామ్

పుట్టి పెరిగిన వాతావరణం గిట్టదు. కొత్తది సృష్టించుకో గలిగిన కండపుష్టి లేదు. అయినా అవ్వా కావాలి, బువ్వా కావాలి ఆ అబ్బాయికి.

పద్మను పెళ్ళి చేసుకొంటే... అన్నీ సమస్యలే. ఇదీ విశ్వం సమస్య.

ఆలాంటప్పుడు శీను అకస్మాత్తుగా కనుపించి భేషైన సలహా ఇచ్చాడు. తీరా చూస్తే... డామిట్ ! కథ అడ్డంగా తిరిగింది !

"బామ్మా, నా కొలుక్కి అన్నం పెత్తుకోవాలి. పప్పా బియ్యం ఇత్తావా?" అని మూడేళ్ళ రాధ వంటింటి గుమ్మం దగ్గర నిల్చుని అంటోంది. ఒక చేతిలో అతి జాగ్రత్తగా ఒక చిన్న చంద నపు బొమ్మను పొదివి పట్టుకొని, ఇంకో చేత్తో మొహంమీదికి పడిపోతున్న జుత్తును వెనక్కి తోసుకుంటూ, తను మహ ఆత్రుతలో వున్నట్లు మొహం పెట్టేసి నించుంది. రాధకి ఆ చంద నపు బొమ్మే కొడుకు.

రాధ బామ్మ పరధ్యానంగా వున్నట్లుంది. ఆవి డకి ఆవేళ ఏకాశి. దేవుళ్ళని తోముకొని, స్నానం చేసి మడిగట్టుకునేటప్పటికి వంట కాలస్యమై పోయింది. తొందరగా వండి కొడుక్కి ఆఫీసు వేళకు వడ్డించాలి. అందులో మనవడు వూరు నించి నిన్ననే వచ్చాడు. ఏడాదినుంచీ కాలేజీ చదువు కోసం పరాయివూళ్ళో హాస్టలు మెతుకులు తింటు న్నాడు. వాడి కిష్టమైన వంకాయ మెంతికారం కూర చెయ్యాలి. మనవరాలు పురిటికి వచ్చింది. నెల బాలింతరాలు. ఆమెకి పథ్యంగా వేరే వండాలి. కోడలు ఇంకా చెరువునుంచి రాలేదు. రాధ మాటలు ఆవిడకి సరిగా విన్పించలేదు.

రాధ మాటలు అప్పుడే నిద్రనుంచి లేచి బద్ధ కంగా పక్కమీద పడుకునే ఆలోచిస్తున్న విశ్వా నికి విన్పించాయి. పసిపాప వూహలూ, దాని ముద్దు మాటలూ వింటూంటే విశ్వం మనస్సు ఎంతో ఆనందం పొందింది.

రాధ మళ్ళీ అడిగింది. అడుగుతూ పొయ్యి మంట చేసుకుంటున్న బామ్మ దగ్గరగా వెళ్ళింది.

"ఒయ్యో! అయ్యో! మడీమైలా లేకుండా వంటింట్లోకి వచ్చి నన్ను ముట్టేసుకుంటావుటే. పొద్దున్నే నీ కొడుకూ--నువ్వూనూ, చంపుకు తినేస్తున్నావ్. నన్ను ముట్టుకుంటే ఇప్పుడు చచ్చి నట్టు చెరువుకువెళ్ళి స్నానం చేసి రావాలి. ఊఁ.... ఇంద, ఈ పప్పు తీసుకొని, ఏవీ తగలకుండా బయ టకు వెళ్ళు. రాను రాను ఈ ఇంట్లో అనాచారం ఎక్కువైపోతోందమ్మా" అంటూ, తనకి దగ్గ రగా వచ్చి నిలబడ్డ రాధను కేకలేస్తూ, వంటిం ట్లోంచి బయటకు పొమ్మంటూ, నాలుగు పప్పు గింజలు ఆ పసిదాని చేతిలోవేసింది రాధ బామ్మ.

విశ్వానికి, నాయనమ్మ చిన్నపిల్లని అన్న మాటలు కర్ణకఠోరంగా విన్పించాయి. అంత వరకూ రాధ మాటలవల్ల తనకు కలిగిన ఆనందాను భూతి నాయనమ్మ మాటలతో భగ్నమైంది.

మూడేళ్ల పసిపాపకు మడీ, మైలా ఏం తెలు స్తాయి? నాయనమ్మ, అంత మంచి హృదయం గల మనిషి, ఇలా కేకలేస్తోందేమిటి? ఇంట్లో నాయ నమ్మ మాటలు అందరికీ అలవాటే. అందర్నీ అనాచారం చేస్తున్నారంటూ కేకలేస్తూనే వుం టుంది; మళ్ళీ అందరికీ బోలెడంత చాకిరీ చేస్తుంది. పిల్లల్ని పక్కల్లో పడుకోబెట్టుకొని ఎన్నో కథలు రాత్రిపూట చెబుతూంటుంది.

చిన్నపిల్ల రాధ కూడా ఆ మాటలు పట్టించు కున్నట్లు లేదు. దాని దృష్టిలో అది వుంది. పెద్ద వాళ్ళచేత కసుర్లూ, తిట్లూ తినడం పిల్లల కల వాటయిపోయింది. పెద్దవాళ్ళకి ఈ యింట్లో ఇరవైనాలుగు గంటలూ చిన్నవాళ్ళని సాధిం చడం, అదిక్కడ పెట్టావు, ఇదక్కడ పెట్టావు, ఇది పాడుచేశావు, అది పాడుచేశావు అని అనడం అలవాటు. వాళ్ళకన్నా చిన్నవాళ్లలో తప్పులు ఎంచడమే తమ పెద్దతనానికి సార్థకంగా భావి స్తారు.

విశ్వం తల్లి చెరువునుంచి వచ్చి "నాయనా లేచావా. మొహం కడుక్కొని, ఫ్లాస్కులో వున్న కాఫీ తాగు" అని చెప్పింది.

ఇంటిమీదా, తలిదండ్రులమీదా ఎంతో ఆప్యా యత పెట్టుకుని వచ్చిన విశ్వానికి, ఆ వేళ ప్రొద్దున్న ఇంట్లో జరుగుతున్న దినచర్య ఏమీ రుచించలేదు. తన కాలేజీ, హాస్టలూ, అక్కడ జీవి తంలోని హాయీ జ్ఞాపకానికి వచ్చాయి. అక్కడ స్వేచ్ఛ వుంది. కాని మనలను ప్రేమించేవారెవరూ వుండరు. ఇక్కడ ప్రేమా, అభిమానం అన్నీ వున్నాయి; కాని మనస్సును అనవసరంగా బాధ పడేట్టు చేస్తారు.

ఒకరోజంతా ఇంట్లో గడిపేటప్పటికి విశ్వా నికి మనస్సు పూర్తిగా పాడైపోయింది. అతను కాలేజీ చదువుకువెళ్ళి ఏడాది తరువాత ఇంటికి వచ్చాడని అందరూ అభిమానం, ప్రేమా, ఆప్యా యతా చూపిస్తున్నారు. కాని, మామూలుగా వుండే సాంసారిక వాతావరణం, పెద్దదయిన తల్లీ—ఆవిడ కొడుకూ—కోడలూ వాళ్ల మధ్య వుండే పొరపులూ, అభిప్రాయభేదాలూ, దృక్ప థాల్లో తేడాలూ, ఇవి విశ్వానికి చీదర కలిగిం చాయి.

పైగా మాటిమాటికీ నాయనమ్మ తనను "అదేమిట్రా, మైలగుడ్డలతోటే భోంచే స్తావా?" అనీ, "ఎంత కాలేజీలో చదువుకున్నా ఆచారం అక్కర్లేదురా?" అనీ, ఏ పని చెయ్య బోయినా తనొక చాతకాని, తెలివితక్కువదద్దమ్మ అన్నట్లు మాట్లాడడం, "ఇప్పటివాళ్లకేం తెలు స్తుంది? మా కాలంలో ఇలాగే మెసిలామా? ఇలాగే పిల్లల్ని పెంచామా?" అని తన తల్లిని, తండ్రిని కూడా అంటూండడం విశ్వం మనస్సు పాడుచేశాయి.

భోజనాలూ, పనులూ అయ్యాక మధ్యాహ్నం తల్లీ అక్కయ్యా తన కాలేజీ చదువు గురించీ, హాస్టలు గురించీ ప్రశ్నలు వేశారు. విశ్వం హుషారుగా జవా బిచ్చాడు. వాళ్లిద్దరూ తనొక ఘనకార్యం చేసిన వాడిలా చూస్తున్నారు. నాయనమ్మ ఇంట్లో లేదు. పురాణానికి వెళ్లింది. తండ్రి ప్రొద్దున్న నగా వెళ్లి, రాత్రి ఎనిమిదింటికిగాని తిరిగిరాడు. విశ్వం తల్లి, కొడుక్కి మధ్యాహ్నం ఉప్మా, కాఫీ చేసిపెట్టింది. విశ్వం రాధతో కొంచెంసేపు ఆడుకున్నాడు. సాయంకాలం బట్టలు వేసుకుని వూళ్లోకి బయల్దేరాడు.

నడుస్తూన్న విశ్వం మనస్సులో అనేక ఆలో చనలు వచ్చాయి. తన చిన్నతనపు రోజులన్నీ జ్ఞాపకానికి వచ్చాయి. అతను ఏడాది క్రిందట స్కూలు ఫైనలు పాసయి ఆ వూళ్ళో కాలేజి లేక పోవడం వల్ల పైవూరికి వెళ్లాడు, ఇంటరులో చేర డానికి.

తను స్కూల్లో చదివిన రోజులు ఎంత హాయిగా గడిచాయి! అప్పటికీ ఇప్పటికీ ప్రపంచం ఎంతో మారిపోయినట్లుంది. తనూ తన స్నేహి తులూ ఆడిన ఆటలూ, చెప్పుకున్న కబుర్లూ విశ్వానికి ఒక్కటొక్కటే జ్ఞాపకానికి వచ్చాయి.

చిన్నప్పుడు, అయిదారేళ్ల వయస్సప్పుడు తనూ, శీనూ, రామూ కలిసి తమాషా ఆటలు ఆడే వారు. శీనుగాడింట్లో పెద్ద పందిరి పట్టె మంచం వుంది. దానిక్రింద పాతాళలోకం వుందని శీను చెప్పాడు. వాడు ఆ మంచం కోళ్లకి ముందు



పైపున ఒక తెరకట్టి, వెనకాల తను కూచొని, పాతాళలోకం గురించి అనేక విషయాలు చెప్పేవాడు. అవన్నీ వింటూ తనూ, రామూ గడగడ వణికిపోయేవారు. అక్కడ రాక్షసుల్ని ఎంతమందిని శీనుగాడు చంపాడో లెక్కలేదు.

శీనుగాడింట్లో అటక వుంది. నిచ్చెన వేసు కుని అదెక్కి, దానిమీద దేవలోకం వుందనేవాడు. తనూ, రామూ బ్రతిమాలగా ఎలాగో నిచ్చెన ఎక్కించి దేవలోకంలోకి తీసుకెళ్లాడు. అక్కడ పెట్టెలూ, పాత కొయ్యముక్కలూ, బూజూ, దుమ్మూ తప్ప మరేం లేవు. తమ వూహలో అదే స్వర్గం.

ఆ రోజుల్లోనే రామూ ఒక అద్భుతం చెప్పాడు. అదేమిటంటే, ఒక కానీ మనం దేవుణ్ణి తల్చుకొని భూమిలో పాతామా, అది కొన్నాళ్లకు చెట్టయిపోతుంది. చెట్టు నిండా కాన్లు కాసేస్తాయి. తనూ, శీనూ, రామం చాలా కాన్లు పాతారు. కాని ఒక్కటీ చెట్టవలేదు. కొంపతీసి భూదేవికి తమమీద కోపం వచ్చిందేమోనని మళ్లీ మళ్లీ కాన్లు పాతి భూదేవిని ప్రార్థించే వాళ్లు. భూదేవి తమ మొర ఆలకించనేలేదు.

కొంత వయస్సు, అంటే పది పదకొండేళ్లు వచ్చేటప్పటికి రాజకుమారుడూ, మంత్రికుమారుడూ ఆటలాడుకునేవాళ్లు. అప్పుడే రాజకుమార్తెగా పద్మ కూడా వీళ్ల ఆటల్లో పాల్గొనేది. ఒకసారి బాలనాగమ్మ ఆట ఆడారు. అందులో తను బాలవర్ధిరాజా, శీనుగాడు మాయలఫకీరు, పద్మావతి బాలనాగమ్మ. శీనుగాడు ఫకీరుగా బాగా తయారయ్యాడు.

ఆ వయస్సులోనే ఒకసారి మేష్టారు "కాళిదాసు' నాటకం వేయించారు. పద్మావతి కాళిదాసు భార్యగానూ, తనని కాళిదాసుగానూ వేయించారు. చూసిన వాళ్లంతా చాలా బావుందన్నారు. తనకి పద్మావతి చాలా బాగా నటించినట్లు తోచింది. ఆరోజునుంచీ తను పద్మావతి యింటికి వెళ్లడం ప్రారంభించాడు.

ఒకనాడు పద్మావతి వాళ్లింట్లో, వాళ్లక్క పద్మావతికి భోజనంపెడుతూ, తనను కూడా భోజనం చెయ్యమంది. తను తెలియక భోంచేశాడు. పైగా ఆ సంగతి ఇంట్లో చెప్పేశాడు. అమ్మ "వెధవా, బ్రాహ్మణ పుట్టుక పుట్టి భోగం వాళ్లింట్లో అన్నం తింటావా?" అని తన వీపు మీద నాలుగు అంటించింది. ఇంట్లోవాళ్లంతా తనమీద విరుచుకుపడ్డారు. అప్పటినుంచీ భోగం వాళ్లంటే ఏమిటో తెలుసుకోవాలని తను చాలా తాపత్రయపడ్డాడు. కాని ఎవర్నడగాలో తెలియ లేదు. వయస్సు వచ్చినకొద్దీ విషయాలు అర్థమవసాగాయి.

విశ్వం కాళ్లు పద్మావతి ఇంటివేపు దారి తీశాయి. విశ్వం మనస్సులో పద్మావతిమీద గొప్ప ఆకర్షణవుంది. కాలేజీ చదువులో తను నేర్చుకున్న విషయాలూ, అక్కడ తన చదువులో గొప్పతనం అన్నీ పద్మావతిముందు చూపెట్టి, ఆమె నాశ్చర్యపరచాలనే రహస్య కాంక్ష అతని హృదయంలో వుంది.

పద్మావతి ఇంటికెళ్లగానే వాళ్లక్క ముందు

ద్వారం దగ్గర నిల్చుని వుంది. "ఏం పంతులుగారూ వూరినుంచి ఎప్పుడొచ్చారు?" అని పలకరించింది.

విశ్వం "నిన్ననే వచ్చా"నని, "పద్మేది?" అని అడిగాడు.

పద్మ అక్క శేషు, విశ్వాన్ని హాలులో కూర్చోమని చెప్పి, మేడమీదికి విన్పించేట్టు, "పద్మా, మీ పంతులుగారొచ్చారే" అని కేకేసి, తను లోపలికి వెళ్లిపోయింది. విశ్వానికి పద్మ ఇల్లు ఎప్పుడు చూసినా, సినిమాల్లో చూపించే శ్రీమంతుల మేడలు జ్ఞాపకమొస్తాయి. వాళ్ల ఇల్లు అంత అందంగానూ, శుభ్రంగానూ వుంటుంది.

మేడమీదనుంచి పద్మ దిగి వచ్చింది. వస్తూనే తనని చూసి చిరునవ్వు నవ్వింది. విశ్వానికి, తన

> తెలుగు క్లాసులో పాఠం వినకుండా పరధ్యానంగాఉన్న గోపిని ఉపాధ్యాయుడు ఇలా అడిగారు:
>
> "సున్న ఉభయాక్షరం ఎలా అయిందో చెప్పరా, గోపీ."
>
> "అది తెలుగులోను, లెక్కలలోను కూడా ఉంది సార్."
>
> —ఎల్. కె. శాస్త్రి (ఉయ్యూరు)

తల్లి, తండ్రి కూడా చూపించని ఆత్మీయత పద్మ చూపించినట్లయింది.

విశ్వం పద్మ చాలాసేపు మాట్లాడుకున్నారు. పద్మ స్కూలుఫైనలు వరకూ చదివి మానేసింది. విశ్వం కాలేజీ చదువుకు వెళ్లాడు.

మొదట్లో కొద్దిక్షణాలు ఇద్దరి మధ్యా కొత్తదనం ప్రవేశించింది. కానీ, కొంచెం సేపటిలో అది మాయమై ఇద్దరి మాటల్లోనూ ఒక ఆర్ద్రతా, మమతా ప్రవేశింశాయి. ఇద్దరి మనస్సులోనూ యౌవ్వనం యొక్క తొలి ఆవేశం తొంగిచూస్తోంది. కొంతసేపు అవీ ఇవీ మాట్లాడాక పద్మని, విశ్వం "నా ఉత్తరానికి జవాబివ్వలేదేం?" అని అడిగాడు.

పద్మ కొంచెం ఆలోచించి, "ఎలా ఇవ్వాలో తెలియక" అంది.

విశ్వం, "నేనేమైనా తప్పు రాశానా?" అని అడిగాడు.

పద్మ, "తప్పుకాదు.....మన స్నేహం....పెరిగి పెరిగి......ఎంతవరకు వెళ్తుందా? అని—" అంది—

బలవంతంగా తన చేత ఎవరో ఆ మాట అని పిస్తున్నట్లు.

విశ్వానికి పద్మ మాట అర్థం కాలేదు. "నాతో స్నేహం చెయ్యొద్దని నీకెవరైనా చెప్పారా?" అని అడిగాడు.

పద్మ "లేదు. కాని, మీరేం చేసినా ఫరవాలేదు. నా విషయం అలాకాదుగా?" అంది.

విశ్వం "సరే. నువ్వేమంటున్నావో అర్థం కాలేదు. నేనంటే నీ కిష్టంలేదని తెలుస్తోంది......నే వెళ్లొస్తా" అని లేచాడు కొంచెం కోపంగా.

పద్మ తల వంచుకుంది. విశ్వం తటపటాయించాడు. తల వంచుకున్న పద్మ కళ్లలోంచి రెండు అశ్రుబిందువులు నేలమీద పడ్డాయి. అవి చూసి విశ్వం కరిగిపోయాడు. పద్మకి దగ్గరగా వెళ్లి "పద్మా" అని పిల్చాడు. పద్మ పలకలేదు. విశ్వమే మాట్లాడాడు. "నేను నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. నువ్వు కూడా ప్రేమించావని తలుస్తున్నాను. నా హృదయంలోని భావాలన్నీ నీకు తెలియపరుస్తూ నీ కా ఉత్తరం రాశాను. నువ్వు జవాబివ్వడానికే వీల్లేని కారణం ఏమిటో నాకు తెలియటంలేదు" అన్నాడు.

పద్మ ఏమీ జవాబు చెప్పలేదు.

"ఆ కారణం ఏమిటో నేను చెప్తాను పంతులుగారూ. మీరు బ్రాహ్మణులు. మేము కళావంతులం. మీరు ఏనాడూ మా అమ్మాయిని పెళ్లి చేసుకోరు. ఒకవేళ చేసుకోవడానికి మీ రిష్టపడినా మీ వాళ్లొప్పుకోరు. కాబట్టి పద్మ అనవసరంగా మీతో పరిచయాన్ని వృద్ధి చేసుకుని, మీరు కల్పించే ఆశలకు లొంగిపోదల్చుకోలేదు" అంది వెనకనుంచి శేషు.

విశ్వం ఆశ్చర్యపోయాడు. ఈ యధార్థ ప్రాపంచిక విషయాన్ని తనెప్పుడూ ఆలోచించలేదు. తనూ, పద్మప్రేమా, తమ యిద్దరి అభిరుచులలోనూ భావాలలోనూ వున్న సారూప్యం, తమ రహస్య కాంక్షల్ని వెల్లగక్కే చూపులూ, చేష్టలూ అవే అతని మనస్సు నింతవరకూ ఆక్రమించాయి. ఇప్పుడు తను వూహించని చోటునుంచి ఒక అస్త్రం వచ్చి తన మనస్సును దూసుకుంది. విశ్వం తెలివితక్కువవా డేమీ కాదు. "నేను మీ చెల్లెల్ని పెళ్లి చేసుకోనని మీరెలా చెప్పగలరు?" అని అడిగాడు శేషుని.

పద్మ తలెత్తి అక్కవైపు చూసింది. ఆమె కళ్లల్లో ఒక గర్వం మెరిసింది. "చూశావా, ఆయన నావాడని చెప్పానా?" అన్నట్లున్నాయి ఆ కళ్లు.

శేషు పద్మ భావాలు గ్రహించి చిన్న నవ్వు నవ్వుకుంది. విశ్వానికి జాగ్రత్తగా సమాధానం చెప్పాలనుకుంది. "పంతులుగారూ! మీరూ నేనూ పద్మా ఏది జరగాలనుకుంటున్నామో అది జరగడానికి సంఘం ఒప్పుకోదు. మనం ఆ పని చెయ్యగానే సంఘంలో మనను గురించే పెద్ద అలజడి పుట్టుతుంది. మీ యింట్లోనే మీకు వెలి వేస్తారు. మీరు వయస్సులో చిన్నవారు. అనుభవంలేక ఇది చాలా సాధారణ విషయంగా భావిస్తున్నారు. మీ తల్లి తండ్రులు మిమ్మల్ని చాలా మాటలంటారు. వీటికి మీరు తట్టుకోలేరు. మీ యిద్దరి

జీవితం చాలా దుఃఖ భాజనమవుతుంది. మీరు మీ కులంలోని పిల్లని చేసుకుంటే ఇలాటివేమీ వుండవు" అని శాంతంగా చెప్పింది.

విశ్వం వెంటనే ఏమీ మాట్లాడలేదు. అక్కచెల్లెళ్లిద్దరూ అతని వైపు చూశారు. విశ్వం యొక్క యువక మనస్సులో శేషు ఒక తుఫాను రేపింది. అంతవరకూ హృదయంలో పొంగే యౌవన కాంక్ష లేగాని, యదార్థ విషయా లతనికి స్ఫురించ లేదు. శేషు మాటలకి తను సమాధానం చెప్ప లేడు. ఆ విషయం బాగా ఆలోచించాలి. అయినా తను మాత్రం పద్మని వదిలి జీవితం గడపలేడు. పద్మని గొప్ప ఆవేశంతో ప్రేమించాడు. ఆ ప్రేమ ఇలాటి పరీక్షకు నిలబడవలసి వస్తుందని వూహించ లేదు.

"ఎన్ని చికాకులొచ్చినా, ఎవరేమన్నా సరే నేను పద్మనే ప్రేమిస్తున్నాను. పెండ్లి చేసుకుంటాను" అన్నాడు.

శేషూ, పద్మా ఇద్దరి ముఖాలూ వికసించాయి. శేషు, పద్మని దగ్గరగా తీసుకొని, "మా పద్మ అదృష్టవంతురాలు" అని, "మీ రిద్దరూ మాట్లాడుతూ వుండండి. కాఫీ కలిపి తెస్తాను" అని లోపలికి వెళ్లింది.

శేషు లోపలికి వెళ్లగానే, పద్మ విశ్వం వైపు చూసి చిన్నగా నవ్వింది. కాని వెంటనే మొహం ప్రక్కకి తిప్పేసుకుంది.

విశ్వం అప్పటివరకూ జరిగిన సంఘర్షణ మరిపించాలని, "ఇంకనుంచీ ఉత్తరాలు రాయడాని కేమైనా అభ్యంతరం వుంటుందా?" అని అడిగాడు.

పద్మ ఆలోచించింది. అక్కయ్య నడగందే తను ఆ విషయం చెప్పడానికి వీలులేదు. ఎందుకంటే అక్కయ్య విశ్వం విషయంలో తననేమీ స్వతంత్రించి వ్యవహరించవద్దని చెప్పింది. పద్మ సహజంగా చాలా తెలివైనదీ, చురుకైనదీ. అయినా విశ్వం ఉత్తరం వచ్చిన దగ్గర్నుంచీ శేషు రాత్రింబగళ్లు పద్మని కూచోబెట్టి, అతనికీ తమకీ వున్న తేడా బోధపరిచింది. అతను పద్మని పెళ్లి చేసుకోవడంకల్ల అని చెప్పింది. అతని ప్రేమ కబుర్లకులొంగి పద్మ ఏమాత్రం మెత్తబడినా, పద్మని గోతిలోత్రోసి అతనిదారి అతను చూసుకుంటాడని చెప్పింది. అవసరం వచ్చినప్పుడు తనే అతనితో ఆ విషయం కదిపి, అతని మనోభావాల్ని కనిపెట్టి అతనితో ఎలా ప్రవర్తించాలో తనకి చెబుతానంది. అందుకని పద్మ "ఏమో, నాకు తెలియదు" అంది.

విశ్వానికి కొంచెం చిరాకు కలిగింది. కాని అతనిలో అది పైకి చూపించగల శక్తి లేదు. ఎందుకంటే శేషు అతనిలో కదిపిన భావాలు చాలా బలంగా అతని మనస్సు నాక్రమించుకున్నాయి. వాటి గురించి అనేక ఆలోచనలు బుర్రలో పరిగెడుతున్నాయి. ఈ—తన—మానసిక బలహీనతను పైకి వెలిబుచ్చకుండా పద్మకి తన యెడలనున్న గౌరవానికి భంగం కలగకుండా ప్రవర్తించాలని అవస్థ పడుతున్నాడు. ఏవో అర్థంలేని మాట లైనా మాట్లాడి తన అంతర్యం ఎదుటివారు కనిపెట్టకుండా కాపాడుకోవాలని ప్రయత్నించాడు. పద్మ తనకు కొంచెం సాయపడితే బాగుండు ననుకున్నాడు.

పద్మ కూడా ఒక విధమైన అవస్థలో వుంది. ఇంతవరకూ, ఆటల్లోనూ, చదువుల్లోనూ వున్న స్నేహం వేరు. ఇప్పుడతను, తనని పెళ్లిచేసుకుంటానని గట్టిగా చెప్పాడు. ఆమె హృదయంలో ఒక వైపున ఆనందం, సిగ్గూ, మరొక వైపున నిజంగా అలా జరుగుతుందా? అనే అనుమానం, ఇకనుంచి ఇతనితో ఎలా ప్రవర్తించాలి—అనే సమస్యా—ఆమెను పట్టుకు లాగుతున్నాయి.

ఇద్దరూ ఏవో ఆలోచనల్లో మునిగిపోయారు. శేషువచ్చి చెరొక కప్పు కాఫీ ఇచ్చేదాకా వాళ్లీ లోకంలో పడలేదు. శేషు వాళ్ల స్థితి గ్రహించింది. శేషు కూడా స్కూలు ఫైనల్‌దాకా చదివింది. తమ కులంలోనే ఒకాయన్ని పెళ్లి చేసుకుంది. శేషుకి పిల్లల్లేరు. చెల్లెలు పద్మనే తన సర్వస్వంగా పెంచింది. పద్మకి పెళ్లి చేద్దామని, మంచి వరుణ్ణి వెతకాలనుకుంటోంది. ఇంతలో విశ్వం, పద్మకి ఒక ప్రేమ లేఖ వ్రాశాడు. అది శేషు చేతిలో పడింది. పద్మని ఆరాతీసి వాళ్లిద్దర్నూ ప్రేమ కలాపంలో పడ్డారని తెలుసుకుంది. అక్కంటే పద్మకి పంచప్రాణాలూనూ. అందుకని శేషు పద్మయొక్క సమస్య ఎలా పరిష్కరించాలా అని ఆలోచిస్తోంది.

విశ్వం కాఫీ త్రాగి "వెళ్లి వస్తా"నని లేచాడు.

పద్మ "పనుందా?" అంది.

విశ్వం "అవును" అన్నాడు.

శేషు "రేపు మళ్లీ తప్పకుండా వస్తారు కదా?" అంది.

విశ్వం "అలాగే" అన్నాడు.

విశ్వం వెళ్లిపోగానే శేషు పద్మని "ఇంకేమైనా అన్నాడా ఆయన?" అని అడిగింది.

పద్మ "ఏమీ లేదు. వుత్తరాలు రాయడానికేమీ అభ్యంతరం లేదుగదా అన్నారు" అని, అక్కని "రాయకూడదా ఏమిటే?" అని గారంగా అడిగింది.

శేషు నవ్వుతూ, "ఈ సెలవులై ఆయన మళ్లీ వూరు వెళ్లేటప్పటి సంగతి కదా! అంత లోపల ఆ విషయం ఆలోచించలేకపోతామా!" అంది.

ఆవేళ రాత్రి విశ్వానికి నిద్దర పట్టలేదు. శేషు అన్న మాటలు యధార్థమైనవి. అవి విన్న వెంటనే సహజంగా కోపం కలిగినా, జాగ్రత్తగా ఆలోచిస్తే అవన్నీ ఎక్కడైనా జరిగేవే. పదేళ్ల క్రిందట వాళ్ల బంధువు ఒకాయన తమ కులం కాని స్త్రీని వివాహమాడారు. అతనికి తమ కులంలో వెలి అయింది. అతనివల్ల తమ కులమంతా అప్రతిష్ఠపాలైందని విశ్వం తండ్రీ, నాయనమ్మా అనుకొన్నారు. అతను బంధువుల ఇంటికి రావడానికి సిగ్గుపడేవాడు. వచ్చినా అతనికి వంటింట్లో వడ్డించేవారు కారు.

కాని, రోజులు మారిపోతున్నాయి. ఒకప్పుడు సంఘంలో దూష్యం, అపవిత్రం అనిభావింపబడే పనులే నేడు తప్పనిసరిగా ఆచరింపబడుతున్నాయి. అవి చేయగల శక్తి వుంటే చాలు.

తాను పద్మని పెళ్లిచేసుకోడానికి తన వాళ్లె వరూ అంగీకరించరు సరికదా, తనని ముందర తనవాళ్లే గెంటేసి, వెలివెట్టి, తనమీద కక్ష గట్టుతారు. తను, తనవాళ్ల యిష్టం ప్రకారం వాళ్ళు కట్టబెట్టిన పిల్లను చేసుకుని, సంఘంలో పరువూ, ప్రతిష్ఠ నిలబెట్టుకోవడానికి ప్రయ

తావలచినదిరంభ

త్నించడమో, లేక ప్రేమించిన పద్మని పరిణయ మాడి, తాను కంటున్న ప్రణయ స్వప్నాల్ని యథార్థం చేసుకోవడమో, ఈ రెంటిలో ఏదో ఒకటి నిశ్చయం చేసుకోవాలి. ఈ రెండు పనులలో కూడా కొంత మంచీ, కొంత చెడ్డా వున్నాయి. తను అందరిమాదిరిగా పెద్దల ఆజ్ఞానువర్తియై ప్రవర్తిస్తే జీవితాంతం ప్రేమ మాధుర్యాన్ని కోలుపోతాడు. తను తెగించి పద్మను చేసుకుంటే, కన్న తల్లిదండ్రులకే దూరమవుతాడు. అది తను

భరించగలడో, లేడో వూహించలేకపోతున్నాడు.

విశ్వం ఆలోచనలు ఎటూ తెగలేదు. చివరకు కొన్నాళ్లవరకూ ఈ సమస్యను పరిష్కరించడం వాయిదా వెయ్యాలనుకొన్నాడు.

సెలవు రోజుల్లో ప్రతి రోజూ సాయంకాలం పద్మ ఇంటికి వెళ్లేవాడు. తనూ, పద్మా మేడ మీది గదిలో కూచొని 'కారమ్సు' ఆడడం, రేడియో ప్రోగ్రాములు వింటూ, కబుర్లు చెప్పుకోవడంతో కాలం గడిపేవారు. శేషు కూడా వాళ్ళ హద్దు మీరకుండా వుండేట్లు చూస్తూ, వాళ్లతో కాల క్షేపం చేసేది.

విశ్వం ఇంటిదగ్గర, విశ్వం పద్మ యింటికి తరుచుగా వెళ్తున్నాడని తెలిసి, తల్లి నాయనమ్మా అడిగారు. విశ్వం తను మామూలుగా స్నేహితురాలని వెళ్తున్నానన్నాడు. కాని తన మనస్సులో విషయం చెప్పలేదు.

నాయనమ్మ మెల్లిగా అంటించింది — "ఎంత స్నేహితురాలైనా అంత తరుచూ వెళ్లకూడదు నాయనా. లోకం, మనం అనుకున్నట్లు అనుకోదు."

విశ్వానికి కోపం వచ్చింది. కాని తను కోపం బయటికి కక్కితే ఇంట్లోవాళ్ల అనుమానాలు మరీ వృద్ధవుతాయి. ఇంట్లో వాగ్యుద్ధాలు పెరుగుతాయి. అతని కటువంటివి ఇష్టం వుండవు. ఆడవాళ్లతో అంతర్యుద్ధం జరపడం అంటే అతనికి తగని విసుగు. బయట మగవాళ్లతో ఎంత దెబ్బలాటకైనా సిద్ధం. అందులో నాయనమ్మ మాటల్లో అఖండురాలు. కాలికివేస్తే మెడకీ మెడకివేస్తే కాలికీ వేస్తుంది. అందుకని విశ్వం తన కోపాన్ని తనలోనే అణచుకొని, "అలాగే మానేస్తాలే నాయనమ్మా" అన్నాడు. తల్లి మొహంలోనూ, నాయనమ్మ మొహంలోనూ సంతోషం కన్పించింది.

విశ్వం మనస్సు మాత్రం నిరంతరాలోచనతో నిండిపోయింది. నాయనమ్మా, తల్లి, తండ్రీ, వీళ్లంతా తనమీద వాళ్లకేదో అధికారం వున్నట్లూ, తన బాగోగులు తనకన్నా వాళ్లే బాగా నిర్ణయించగలరన్నట్లూ మాట్లాడుతారు. ఇంట్లో వున్నంత సేపూ అతనికి వుక్కిరి బిక్కిరిగా వున్నట్లుండేది. పద్మ ఇంటికి వెళ్ళితే హాయిగా వూపిరిపీలుస్తున్నట్లుండేది. ఒక్కొక్కప్పుడు "నా వాళ్లందర్నీ వదులుకొని నేనేం బావుకుంటాను?" అనుకునేవాడు ఇంకొకసమయంలో జీవితాంతం పద్మ లేకుండా విషాదమయంగా గడపాల్సిందేనా! అని విచారించేవాడు.

సెలవులయిపోవడం, విశ్వం కాలేజీకి వెళ్లిపోవడం జరిగింది. తను వెళ్ళుతునప్పుడు పద్మా, శేషూ ఎంతో అభిమానాన్ని చూపించారు. పద్మ కన్నీళ్లు పెట్టుకుంది. ఇంట్లో కూడా తల్లీ, తండ్రీ, నాయనమ్మా తనమీద గాఢమైన ప్రేమని వ్యక్తపరిచారు. అతని మనస్సు మళ్లీ వూగులాటలో పడింది.

కాలేజీకి వెళ్లి వస్తున్నా, విశ్వంలో హుషారు లేదు. ఒక వైపున పద్మా, మరొక వైపున తన తలిదండ్రులూ తనను పట్టుకులాగుతున్నట్లుండేది. తన బాధంతా ఎవరితోనైనా చెప్పుకుని, హృదయాన్ని తేలిక చేసుకుందామనుకొన్నాడు. ఎవరైనా తనకి తగిన సలహా ఇస్తే బావుండుననిపించింది.

ఒకనాడు విశ్వం కాఫీహోటలులో కూర్చొని, కాఫీకి ఆర్డరిచ్చి ఆలోచిస్తూ, సర్వరు కాఫీ తెచ్చి పెట్టిన విషయం కూడా గమనించలేదు. ఇంటి విషయాలూ, పద్మ గురించిన ఆలోచనలూ మనస్సు నాక్రమించి, చాలాసేపు పరధ్యానంగా వున్నాడు భుజంమీద ఎవరో చెయ్యివేసి, "ఏమిట్రా బ్రదర్ దీర్ఘాలోచనలో పడ్డావు?" అని అడిగేదాకా విశ్వం తేరుకోలేదు.

విశ్వం గబుక్కున చూస్తే, తన బాల్య స్నేహి



తావలచినదిరంభ

తుడు శీనూ రూపం, బల్లమీద ఖాళీ చేయబడిన కాఫీ కప్పూ కన్పించాయి. శీను పకపక నవ్వుతూ, "నేనే ఖాళీ చేశానురా, మళ్లీ ఇంకో దానికి ఆర్డ రిచ్చానులే" అన్నాడు.

విశ్వానికి శీనును చూడగానే ప్రాణంలేచి వచ్చి నట్లయింది. అయిదారేళ్లక్రితం శీను తండ్రికి మరో వూరు బదిలీ అయి వెళ్లిపోయారు, వాళ్లు. అప్పటినుంచి తా మిద్దరూ కలుసుకోలేదు. ఇప్పుడు శీను అంతర కళాశాలల ఫుట్‌బాల్ పోటీలలో పాల్గొనడానికి, విశ్వం కాలేజీ వూరు వచ్చాడు. శీను మంచి ఫుట్‌బాల్ ఆటగాడు.

ఇద్దరూ చాలాసేపు మాట్లాడుకున్నాక, విశ్వం శీనును తన గదికి తీసుకువెళ్లి రెండురోజులు తనతో గడపమని కోరాడు. శీను అందుకు అంగీక రించాడు. శీను చాలా చురుకైనవాడు. మంచి చొరవ, తెలివి కూడా వున్నవాడు.

విశ్వం, శీనూ రాత్రి కబుర్లు చెప్పుకుంటూ, ప్రేమ విషయాల్లోకి దిగారు. విశ్వం శీనుతో తన ప్రేమవిషయమంతా చెప్పాడు. పద్మను ఎలా తను ప్రేమించినదీ, ఎలా తను పెండ్లి చేసుకుంటానని వాగ్దానమిచ్చిందీ చెప్పాడు. పద్మని వదిలి తను జీవించలేనన్నాడు.

శీను విశ్వంయొక్క మొహం తదేక దృష్టితో చూస్తూ, "ఒరేయ్ విశ్వం, నువ్వు పద్మని ప్రేమించి పెళ్లిచేసుకుంటే సంతోషమే. కాని పద్మలో ఏం చూసి నువ్వు ప్రేమిస్తున్నావు?" అని అడిగాడు.

విశ్వం "పద్మ చాలా అందమైనదిరా. దానితో మాట్లాడుతుంటే ఏదో లోకానికి తేలిపోతున్నట్లుం టుందిరా" అన్నాడు.

శీను "పద్మ ఇంటికి చిన్నప్పుడు వెళ్లేవాడిని. చాలా శుభ్రంగా, అందంగా అలంకరించి వుం టుంది. వాళ్లక్కకు మంచి 'ఆర్టిస్టిక్ టేస్టు' వుంది. కానీ పద్మ మనస్సు పూర్తిగా వికసించి, నిన్ను పెళ్లిచేసుకోవడంవల్ల, రాబోయే పరిణామా లన్నిటినీ గ్రహించ గలిగిందా? అని నా అను మానం" అన్నాడు.

విశ్వం మనస్సులో కూడా, వివాహానంతరం— తనూ, పద్మా కలిసి తమ బంధువుల అభిప్రాయా నికి వ్యతిరేకంగా ప్రవర్తించి—జీవితాన్ని సుఖంగా గడపగలమా! అనే సందేహం మెదులుతూంది. శీను మాటలు విని, శీను తన నర్థం చేసుకున్నాడని భావించి, "అందుకనే నిన్ను సలహా అడుగుతున్నా నురా. ఇటు తలిదండ్రులూ—సంఘం—వీరి నెలికి లెక్కచెయ్యకుండా సంస్కరణభావంతో పద్మని పెళ్లి చేసుకోవడమా, లేక నా జీవితాంతం వీళ్లకులొంగి, నేనాశించిన సుఖాన్ని కోల్పోవడమా? ఏదో ఒకటి తేల్చారిరా" అన్నాడు.

శీను "ఒరేయ్, నేను కొన్ని విషయాలు చెబుతా విను. మనవి పరమ ఛాందస కుటుం బాలు. మనిళ్లల్లో ముసలివాళ్లదే రాజ్యం. వాళ్ల చేతిలోవున్న అస్త్రాలు—మడీ, దేవుడూ, ఆచారం. మనం వాటి ప్రభావానికి లొంగివుండాల్సిందే,

ఒకవేళ వాటికి లొంగక తిరగబడ్డామా, మనల్ని దైవభక్తిలేనివాళ్ళుగానూ, తల్లి తండ్రులయందు గౌరవంలేనివాళ్ళుగానూ చూచి, మనల్ని అణచి వెయ్యాలని చూస్తారు. అటువంటి వాతావరణంలోంచి మనకు ఎప్పుడు విముక్తి కలుగుతుందా అని ఎదురుచూస్తూంటాం. పద్మ పెరుగుతున్న వాతావరణంలో శుభ్రం, సౌందర్యం, కళ, విజ్ఞానం వీటికి ప్రాధాన్యం వుంది. మనలాంటి యువకులకి అవి ఎంతో వాంఛనీయంగా గోచరిస్తాయి. మనం నివసిస్తున్నది ప్రాచీన నూతన భావాలకు, సంఘర్షణ జరుగుతున్న కాలం. నేటి వైజ్ఞానిక పరిణామాల్ని దృష్టిలో వుంచుకొని మనం మన ఛాందసత్వానికి స్వస్తి చెప్పాలి" అన్నాడు.

విశ్వానికి శీను చెప్పింది నచ్చింది. "నిజమేరా. సెలవలికి మా వూరు వెళ్తే, ఒక నిమిషం కూడా మాయింట్లో వుండ బుద్ధికాదు. పద్మ ఇంటికి వెళ్ళితే హాయిగా వున్నట్లనిపిస్తుంది" అన్నాడు.

శీను "నువ్వెప్పుడైనా పెళ్లి చేసుకుంటే చదువుకున్న అమ్మాయిని చేసుకో" అన్నాడు.

విశ్వం "ఎందుకు?" అని అడిగాడు.

శీను "నీకు కావలసిన వాతావరణాన్ని కొంతైనా సృష్టించగలదు. స్త్రీయొక్క విద్యకు ప్రయోజనం సంసారంలో చక్కని వాతావరణాన్ని సృష్టించడమె. గృహాన్ని పోషించే బాధ్యత పురుషుడిది. గృహాన్ని సృష్టించి, దాన్ని సరిగా వుంచి, అందులో తన "పర్సనాలిటీ"ని ప్రతిబింబింపజేసే బాధ్యత స్త్రీది. చదువుకున్న ఆడదైతే కొంతైనా ఈ వైజ్ఞానిక ప్రపంచంతో సంబంధం కలిగివుంటుంది. తన విజ్ఞానాన్ని కొంతైనా గృహ నిర్వహణలో వినియోగిస్తుంది" అన్నాడు.

విశ్వం, "నిజమేలే. అందుకే పద్మవల్ల నేనా కర్షింపబడ్డాను. ఆమె అవన్నీ నాకు సమకూరుస్తుందనీ, ఆమెవల్ల నా జీవితం ఆనందమయమవుతుందనీ నేననుకుంటున్నాను" అన్నాడు.

శీను "ఒరేయ్, నే నొక ప్రశ్న అడుగుతా చెప్పరా?" అన్నాడు.

విశ్వం, "అడుగు" అన్నాడు.

శీను, "పద్మ నిన్ను ప్రబలంగా ఆకర్షించిన కారణాలేవో తెలుస్తున్నాయి. అందుకని పద్మ బదులు మరొక చక్కని అమ్మాయి—మన కులంలోనే, చదువుకున్నదీ, అందమైనదీ, మంచి వాతావరణంలో పెరిగినదీ లభిస్తే నువ్వు పెళ్లి చేసుకుంటావా? ఎందుకంటే అప్పుడు నీ కోరికా నెరవేరుతుంది. మీ వాళ్ల గోలా వుండదు" అన్నాడు.

విశ్వం కొంచెంసేపు ఆలోచించాడు. శీను చిన్నప్పటినుంచీ విశ్వంకన్నా తెలివైన ఆలోచనలు చేసేవాడు. విశ్వంకి శీను చెప్పిన మాటలు బాగా నచ్చాయి. తను పుద్రేకంలో ఎంత పొరపాటు చేద్దామనుకొన్నదీ స్పష్టమైంది. కాలేజీలో శాంత అనే అమ్మాయి వుంది. తమ శాఖే. ఆమె కూడా తన హృదయాన్ని ఆకర్షించింది. తను శాంతను చేసుకుంటే ఎవ్వరూ ఏమీ అనరు. కానీ పద్మని చేసుకుంటే వచ్చే వెలి కష్టాలూ అన్నిటినీ తట్టుకోవడం కష్టం. అందుకని విశ్వం "నిజమేరా.



చిత్రకారుడు—కె. భగవాన్ (తాడేపల్లి)

అటువంటి అమ్మాయి కనిపిస్తే తప్పక చేసుకుంటాను" అన్నాడు.

శీను "కన్పిస్తుందిరా. మన కులంలో కావలసినంత మంది అందమైన అమ్మాయిలూ, చదువుకున్న వాళ్లూ, పెళ్లికాకుండా వుంటున్నారు. నువ్వు వాటికోసం ఇంకో కులందాకా పరుగెత్తడమెందుకో నా కర్థం కాలేదు" అన్నాడు.

విశ్వం మనస్సు చాలా వరకూ తేలికైంది. తను అంతర్యంలో దేనిని కోరుతున్నాడో ఆ సలహానే శీను చెప్పాడు. విశ్వం, శీను అంతర్యాన్ని గ్రహించలేకపోయినా, తనలోతాను చాలా సంతోషించాడు. తను ఇన్నాళ్లబట్టీ పడ్తున్న అవస్థ స్వయంకృతం అనుకున్నాడు. శీను చెప్పినట్లు ఎవరో ఇతర కులాల అమ్మాయిని ఉద్ధరిద్దామని భావించే బదులు తమ కులంలోనే తనకు కావలసిన, నచ్చిన, గుణాలుకల అమ్మాయిని పెళ్లిచేసుకుంటే ఈ రోజుల్లో ఆడపిల్లల తలిదండ్రులు పడుతున్న బాధను చూస్తే, అదే ఒక ఘన కార్యంలా కన్పిస్తోంది.

విశ్వం, శీనూ చిన్నప్పటి కబుర్లనేకం చెప్పుకొని చాలా రాత్రి పోయాక నిద్ర పోయారు.

మూడేళ్ళ తరువాత ఒకనాడు విశ్వం మెడికల్ కాలేజీ హాస్టల్లో, తన రూములో ప్రొద్దున్నే కాఫీ త్రాగి, ఎదురుగుండావున్న ఒక సినిమా తార ఫోటోను తదేకదీక్షతో చూస్తూ, బాగా దువ్విన తలకే బ్రష్‌తో మెరుగులు దిద్దుతున్నాడు. ఇంతలో హాస్టల్ నౌకరువచ్చి రెండుత్తరాల నిచ్చి వెళ్లాడు. ఒకటి తండ్రిదగ్గర్నుంచి, ఆత్రుతగా విప్పి చూశాడు. అందులో ఇలా వుంది:

నరసన్నపేట,

చిరంజీవి విశ్వానికి, 13—9—59.

ఆశీర్వదించి వ్రాయునది. నీవు తాసిల్దారుగారి పిల్లను చూచివచ్చి, నచ్చినదని చెప్పిన తరువాత మేము వ్రాసిన ఉత్తరము చూచుకొని ఆయన వచ్చినారు.

తనకు ఈ కూతురొక్కతే సంతాన మగుట వలన, ఆయన 'రేడియో మోడలు'లో కట్టించిన స్వగృహము కూతురికే చెందుననియూ, (తన అనంతరం), నీ డాక్టరు చదువు కయ్యే ఖర్చంతా తానే భరించెదననియూ చెప్పినారు. ప్రస్తుతం రెండు వేల రూపాయలు కట్నం ఇచ్చి లాంఛనాలన్నీ జరిపిస్తానన్నారు. ముహూర్తం నిశ్చయించి రాస్తాను.

నీ ఆరోగ్యం జాగ్రత్తగా చూచుకొనవలెను.

ఇట్లు,

జగన్నాథం.

విశ్వానికి చాలా ఆనందం కలిగింది. తాసిల్దారు గారమ్మాయి శాంత చాల అందంగా వుంటుంది. చదువు కొన్నది కూడాను. వాళ్ల యిల్లు ఆధునిక పద్ధతిలో వుంటుంది. పైగా తన డాక్టరు చదువు ఏ ఇబ్బందీ లేకుండా జరిగిపోతుంది.

విశ్వం శాంతను తల్చుకుంటూ సినిమాతార ఫోటోవేపు చూశాడు. ఫోటో "మీ మొగాళ్లంతా ఇంతే. ఆ డబ్బు ని సొమ్ము మీద బ్రతకాలని చూస్తారు" అని అంటున్నట్లుగా వుంది. విశ్వం చిరునవ్వు నవ్వుకున్నాడు. "డబ్బు చేతిలో లేనప్పుడు ఎలాగో ఒకలాగ దొరికితే చాలుననిపిస్తుంది. డబ్బు దొరికాక ఈ ఎంపుళ్లు అన్నీ వస్తాయి" అనుకున్నాడు.

ఇంతలో రెండో ఉత్తరం అతని దృష్టి నాకర్షించింది. అడ్రసు దస్తూరీనిబట్టి తన స్నేహితుడు శీను దగ్గర్నుంచి అని గ్రహించాడు. ఆత్రుతగా కవరు చింపాడు. ఒక ఉత్తరం, చిన్న శుభలేఖా అందులో వున్నాయి. శుభలేఖ వెనక్కివుంచి ఉత్తరం చదవటం మొదలెట్టాడు.

(61-వ పేజీ చూడండి)



జూల్స్ వెర్న్ నవల

80 రోజుల్లో భూప్రదక్షిణం

(గత సంచిక తరువాయి)

రైలు కలకత్తా చేరింది. ఆగీ ఆగగానే, ముందర పాస్పార్తు దిగాడు. ఆపైన ఫిలియాస్ ఫాగ్, అయూదాను దింపి తనూ దిగాడు. స్టేషన్‌నుంచి సరాసరి ఓడకు వెళ్ళిపోవాలని ఫాగ్ సంకల్పించాడు. త్వరగావెళ్తే అయూదా సుఖంగా ప్రయాణం చేయడానికి తగిన సదుపాయాలు చూడవచ్చు. మొత్తం మీద, ఆమె ఆదేశంసరిహద్దులు దాటి అవతల పడేవరకు ఒక్క క్షణంకూడా ఆమెను వదిలి తను ఎటూ పోకూడదు. ఏమారితే ప్రమాదం ముంచుకురావచ్చు.

స్టేషనుదాటి ఇవతలకు రాబోతూవుండగా, ఒక పోలీసువచ్చి "మిస్టర్ ఫిలియాస్ ఫాగ్ మీరేనా?" అన్నాడు.

"అవును. నేనే."

"ఇతను మీ నౌకరా?" అన్నాడు పోలీసు పాస్పార్తు కేసి చూసి.

"అవును."

"దయచేసి మీ రిద్దరూ నా వెంట రండి."

ఫాగ్ మొహంలోగాని, వాలకంలోగాని ఆశ్చర్య పడ్డట్టు దాఖలాలు, సూచనలూ ఏమీ కనబడలేదు. వచ్చినవాడు న్యాయపరిపాలన వ్యవస్థకు ప్రతినిధి. ఇంగ్లీషు వాడికి న్యాయం అతి పవిత్రమైనది. దాన్ని మన్నించడం ఒకవిధి. ఫాగ్ ఆ విధిని శిరసావహించాడు. పాస్పార్తూ అలాకాదు. వూరుకోలేదు. అతను ఫ్రెంచివాడు. కథా కమామిషూ అడిగి తర్కించబోయాడు. పోలీసు నెమ్మదిగా తన చేతి కర్రతో పాస్పార్తును స్పృశించి చర్చలు వద్దని సూచించాడు. యజమాని కూడా ఆమేరకే సైగచేయడంతో పాస్పార్తూ తమాయించుకున్నాడు.

"ఈవిడ మా వెంట రావచ్చునా?" అన్నాడు ఫిలియాస్ ఫాగ్ బయల్దేరేముందు.

"రావచ్చు."

పోలీసు ఆ ముగ్గురినీ స్టేషన్ బయటకు తీసుకువచ్చి అక్కడ సిద్ధంగాఉన్న పాల్కీ గాడీ ఎక్కించాడు. నలుగురు కూర్చుందుకు వసతిగల ఈ బగ్గీకి నాలుగు చక్రాలుంటాయి. జోడు గుర్రాలు పూన్చి నడిపిస్తారు.

బండి కదిలింది. అది నడిచిన ఇరవై నిమిషాలూ ఎవరూ మాట్లాడలేదు.

బండి మురికివాడలమీదుగా ఇరుకుసందుల గుండా కొంతదూరం పోయింది. అక్కడ గుడిసెలన్నీ చిందర వందరగా జల్లినట్టు లేచాయి. అలగాజనం వాటిలోనే తక్కిసలాడుతూ కాలక్షేపం చేస్తూఉంటారు. రద్దీగా, కంగాళీగాఉండే ఈ భాగాన్ని 'బ్లాక్‌టవున్' అంటారు. అది దాటాక, బండి యూరోపియన్‌లవాడలో ప్రవేశించింది. ఇక్కడ ఇళ్లన్నీ తీరుగా, అందంగా, వీధికి అలంకారాలతో ఉన్నాయి. వీధులూ, ఇటూ అటూ ఉన్న కొబ్బరిచెట్లనీడలో చల్లగా చక్కగా వున్నాయి. ఇంకా బాగా పొద్దెక్కకపోయినా, స్త్రీపురుషులు చక్కగా ముస్తాబై బళ్లలో అటూ ఇటూ వెళ్తున్నారు.

పాల్కీగాడీ వెళ్లివెళ్లి ఒక బంగళాముందు ఆగింది. బంగళా సాదాగా, నివాసగృహంలాగే ఉంది. కాని, అది నివాసంగా ఉపయోగించబడటంలేదు. పోలీసు తన "ఖైదీ"లను బండి దింపి లోపలికి తీసుకువెళ్లాడు. కటకటాలూ, కట్టుదిట్టాలూ ఉన్న ఒక గదిలోకి పదమన్నాడు.

"ఎనిమిదిన్నరకి జడ్జి ఓబదయ్యగారిముందు హాజరు కావాలి మీరు" అంటూ ఇవతలికివచ్చి తలుపులు మూసివేశాడు. అందువల్ల ఫాగ్ బృందాన్ని బందీలని, ఖైదీలని అనడానికి సందేహించనవసరంలేదు.

"చూశారా! చూశారా! మనం ఖైదీలం అన్న మాట. చిక్కడ్డాం" అన్నాడు పాస్పార్తూ కుర్చీలో కూలబడిపోయి.

"అయ్యో నన్ను నా దారిన వదిలేసి వెళ్లండి. దీనికి నేనే కారణం. మీరు నన్ను కాపాడారుకాబట్టే వీళ్లు మిమ్మల్నిలా తరుముతున్నారు" అంది అయూదా. ఉద్వేగాన్ని అణచుకొని ఈ మాటలు నిర్వికారంగా చెప్పాలనుకొంది గాని అది ఆమెవల్ల కాలేదు.

"అలా వీల్లేదు" అని క్లుప్తంగా జవాబిచ్చి వూరుకున్నాడు ఫాగ్. సతీసహగమనంలో జోక్యం వల్ల ఇలా జరుగుతుందా! అసంభవం. జరిగిందని అవతలివాడు ప్రభుత్వానికి ఫిర్యాదుచెయ్యడానికి ఎన్ని గుండెలుండాలి! ఎక్కడో పొరబాటు జరిగి ఉంటుంది. ఏది ఏమైనాసరే, అయూదాని అలా వదిలిపోవడంకల్ల. 'హాంకాంగ్ చేర్చి తీరుతాను' అని స్పష్టపరిచాడు ఫాగ్.

"ఓడ పన్నెండింటికల్లా బయల్దేరిపోతుందే మరి!" అన్నాడు పాస్పార్తు.

"ఆ వేళకి మనం ఓడమీద ఉంటాం" అన్నాడు దెబ్బుతరగని, చెక్కుచెదరని గట్టివాడు ఫాగ్ టూకీగా, ధీమాగా.

ఈ ధీమా చూసేసరికి పాస్పార్తూకి ఏమనాలో పాలుపోలేదు. "మరే మరే మధ్యాహ్నానికల్లా ఓడ మీద ఉంటాంగా. మరే" అని గొణుక్కున్నాడు. ఎంత నచ్చచెప్పుకున్నా అతనికి నమ్మకం కలగ లేద అది సాధ్యమని.

ఎనిమిదిన్నరకి పోలీసువచ్చి, వారిని కోర్టు గదిలోకి తీసుకు వెళ్లాడు. గదినిండా జనం ఉన్నారు. యూరోపియన్‌లూ, ఇండియన్‌లూ చాలామంది ఉన్నారు. ఫాగ్, అయూదా, పాస్పార్తూలు మేజిస్ట్రేటు స్థానానికి ఎదురుగాఉన్న బల్లమీద కూర్చున్నారు. వాళ్లు అలా కూర్చోగానే మేజిస్ట్రేటు ప్రవేశించి స్థానం అలంకరించారు. ఆయన వెంటనే గుమస్తా వచ్చి కూర్చుని ఫైళ్లు తెరిచాడు.

మేజిస్ట్రేటు పేరు ఒబాదయ్య. మనిషి బాగా భారీగా, లావుగా ఉంటాడు. హడావుడిగా వస్తూనే మేకుకి తగిలించిఉన్న విగ్గు (న్యాయపీఠంపై ఉన్నపుడు న్యాయాధిపతులు ధరించేది) తీసి తలమీదపెట్టుకుని "మొదటి కేసు" అన్నాడు.

అంటూనే యథాలాపంగా తల తడుముకొని "అరె, ఇది నా విగ్గు కాదు!" అన్నాడు.

"నిజమేనండి. అది నాది" అన్నాడు గుమాస్తా.

"ఏవయ్యా భగవాన్లూ! గుమాస్తా విగ్గు నెత్తినపెట్టుకుంటే జడ్జిగారు వివేకంఉన్న తీర్పెలా చెప్పగలడయ్యా" అంటూ ఒబాదయ్యగారు తలమీది విగ్గు గుమస్తాకిచ్చి అతని తలమీదిది అందుకుని తగిలించుకున్నాడు.

పాస్పార్తూకి ఓపిక చచ్చిపోతూంది. ఈ ఇష్టాగోష్ఠి వరస చూడగా మరీ వెర్రెత్తిపోతోంది. ఎదురుగుండా గోడ గడియారంపై ముళ్లు గిర్రున తిరిగి పోతున్నట్టు కనిపిస్తున్నాయి అతని ప్రాణానికి.

"మొదటి కేసు" అన్నాడు ఒబాదయ్యగారు మళ్లీ గంభీరంగానే.

"ఫిలియాస్ ఫాగ్" అన్నాడు గుమస్తా ఆయస్టర్ పఫ్.

ఫాగ్ హాజరు పలికాడు.

"పాస్పార్తూ?" అన్నాడు గుమాస్తా.

"హాజరు" అన్నాడు పాస్పార్తు.

"రెండు రోజులుగా బొంబాయినుంచి వచ్చే ప్రతి రైలుకీ వెళ్లి మీకోసం వెతికి ఎదురు తెన్నులు చూస్తున్నారు అధికారులు" అన్నాడు న్యాయమూర్తి.

"ఇంతకీ మా అపరాధం ఏమిటని?" అన్నాడు పాస్పార్తూ. చిరాకూ, తొందర అణచుకుందుకు ప్రయత్నించకుండా.

"విందురుగాని" అన్నాడు న్యాయమూర్తి.

"అయ్యా! నేను ఇంగ్లీషు పౌరుడిని. పౌరుడిగా నాకుగల హక్కులలో—" అంటూ లేచాడు ఫాగ్

"మీపట్ల అగౌరవంగా ప్రవర్తించారా ఎవరైనా?"

"అలాటిదేంలేదు."

"అయితే సరే. ఫిర్యాదీలను పిలవండి" అన్నాడు న్యాయమూర్తి.

కోర్టు అమీనా పిలుపుమీద ముగ్గురు హైందవ మతాచార్యులు లోపలికి వచ్చారు.

"అయూదాని నిలువునా కాల్చివేయబోయిన ధూర్తులు వీళ్లేగా!" అని గొణిగాడు పాస్పార్తూ.

గుమస్తా లేచి ఫిర్యాదును చదివాడు. నిందితులు ఫిలియాస్ ఫాగ్, అతని నౌకరూ, హిందూ మతస్థులకు పవిత్రమైనస్థలంలో ప్రవేశించి దాన్ని భ్రంశంచేశారని సారాంశం.

"ఆరోపణ విన్నారా?" అన్నాడు న్యాయమూర్తి.

ఫిలియాస్‌ఫాగ్ వాచితీసి టైము చూచుకొని, "విన్నానండి. తప్పు ఒప్పుకొంటున్నాను" అన్నాడు.

"ఆ! ఒప్పుకుంటున్నారా?"

"అవునండి. నా తప్పు నేను ఒప్పుకుంటున్నాను. కాని, వాళ్లనికూడా వాళ్ల తప్పు చెప్పి ఒప్పుకోమనండి. పిలాజీ కోవెలదగ్గర వాళ్లు చేయబోయిన పని ఏమిటో చెప్పమనండి" అన్నాడు ఫాగ్.

పురోహితులు ముఖముఖాలు చూసుకున్నారు. వాళ్లకి ఫాగ్ మాటలు బోధపడినట్టు లేదు.

"అవునండి. పిలాజీగుడిదగ్గర వాళ్లు ఒక ఆడ మనిషిని పట్టుకుని తగలబెట్టబోయారు" అన్నాడు పాస్పార్తూ ఉద్రేకంగా.

పురోహితులు తెల్లబోయి కొయ్యబారిపోయారు. న్యాయమూర్తికూడా విస్తుపోయాడు.

"ఆడమనిషెవరు? తగలెయ్యడం ఎవర్ని? బొంబాయి మహానగరం నడి బొడ్డులోనా?" అన్నాడాయన.

"బొంబాయా?" అన్నాడు పాస్పార్తూ.

"కాకపోతే పిలాజీకోవెల గురించికాదు మేము చెప్పేది. బొంబాయి మలబార్ హిల్ మీద గుడి సంగతి."

"అందులోకి వీళ్లు జొరబడ్డారనడానికి దాఖలాగా—ఇవిగో కాళ్లజోళ్లు" అంటూ గుమస్తా పాదరక్షలను తీసి బల్లమీద ఉంచాడు.

ఈ ఫిర్యాదుకు ఆశ్చర్యం కలిగినా, పోయిన జోళ్లు దొరికాయన్న సంబరం ముంచెత్తి వేసింది పాస్పార్తూను. "నా జోళ్లు! నా జోళ్లు" అన్నాడు ఎగిరి గంతువేసినంతపని చేసి. తరవాత ఫిర్యాదు గురించి తలుచుకుని ఆశ్చర్యపోయాడు. యజమానికూడా ఆపనే ఆరంభించాడు. నిజానికి వారిద్దరు కూడా బొంబాయిలో జరిగిన అఘాయిత్యం సంగతి, ఆరభస పూర్తిగా మరచిపోయారు. అక్కడి గొడవ ఇంతదూరంవచ్చి ఈచివర కలకత్తాలో కోర్టుకు లాగిందని వాళ్లు కనుక్కోలేకపోయారు.

నిజానికి వాళ్లని కోర్టుకులాగింది డిటెక్టివ్ ఫిక్స్ పన్నాగం. అందుకనే అతను బొంబాయిలో వాళ్లతోపాటు రైలు ఎక్కకుండా వెనకదిగబడ్డాడు. పాస్పార్తూ అఘాయిత్యం వినేసరికి అతనికి ఈ ఉపాయం తోచింది. మత సంబంధమైన విషయాలలో కూడనిపనులు చేసేవారిని బ్రిటిష్ ప్రభుత్వం చాలా కఠినంగా దండిస్తుందని తెలుసు. అందుకని అతను వెంటనే మలబార్ హిల్ కోవెల పూజారులను కలుసుకొని కేసుపెట్టవలసిందని సలహాచెప్పాడు. నష్టపరిహారం బాగా గిట్టుబాటవుతుందని ఆశపెట్టాడు. పెట్టి వాళ్లని బయల్దేరదీశాడు కలకత్తాకు. కాని మార్గమధ్యంలో ఆయూదా పరిరక్షణోద్యమంవల్ల ఫాగ్ బృందం కలకత్తాకు చేరడం ఆలస్యం అయింది. ఈలోపల ఫిక్స్‌బృందం చేరుకుని, ఫాగ్ రైలు దిగగానే నిర్బంధించడానికి వారంటు జారీ చేయించి ఎదురుచూస్తూ కూర్చున్నారు. తాను రాజధానికి చేరేసరికి ఫాగ్ రానేలేదని తెలియగానే ఫిక్స్ పడిన కంగారు, క్షోభ అంతా యింతా కాదు. దారిలో ఏ స్టేషనులోనో దిగిపోయి తనను దగాచేశాడనీ, బహుశా ఉత్తరభారతంలో ఏమారుమూలో తలదాచుకుని ఉంటాడనీ ఫిక్స్ అనుమానించాడు. అయినా గత్యంతరంలేక 24 గంటలపాటు స్టేషను దగ్గర పడిగాపులుపడి కూర్చున్నాడు. ఫాగ్‌ను చూడగానే పట్టరానంత ఆనందం కలిగింది. ఫాగ్ వెంట రైలుదిగిన అమ్మాయి ఎవరన్న సందేహం ఒక వంక చికాకుపరుస్తున్నా, ముందర పోలీసులకు కబురంపి ఫాగ్‌ను బందీచేయించాడు.

జరిగిన కథ

80 రోజులలో భూప్రదక్షిణం సాధ్యమని 20 వేల పౌన్లు పందెంవేసి సేవకుడు పాస్పార్తుతో బయలుదేరుతాడు ఫిలియాస్ ఫాగ్. బాంకు దొంగ ఫాగ్ దొరికాడని, అరెస్టుకు బొంబాయికి వారంటు పంపమని లండన్‌కు టెలిగ్రామ్ పంపి, ఫాగ్ వెంట సూయజునుంచి బొంబాయి చేరతాడు, డిటెక్టివ్ ఫిక్స్. కాని వారంటు చేరలేదు. బొంబాయినుంచి కలకత్తాకు రైలు బండిలో ప్రయాణం అవుతాడు ఫాగ్. రోథాల్‌వద్ద బండి ఆగిపోగా గత్యంతరం లేక ఏనుగుకొని అలహాబాదు వెళ్ళుతాడు. దారిలో బలవంతంగా సహగమనానికి పోతూ ఉన్న అయూదాను రక్షించి ఆమెతో కలకత్తా చేరుకొంటాడు ఫాగ్.

వేళ అయిపోతోందన్న కంగారుతో ఉన్నాడు గాని, పాస్పార్తు గనక కాస్త పరకాయించి చూసేవుంటే, కోర్టులో ఒక మూల కూర్చుని ఈ తతంగాన్ని ఆసక్తితో చూస్తూ, ఆలకిస్తూవున్న డిటెక్టివ్ ఫిక్స్ కనబడేవాడే. అతని మొహంలో ఆందోళనకూడా కనబడేది. ఎందుకంటే, ఇంత చేసినా, ఫాగ్‌ను తను స్వయంగా అరెస్టు చేయడానికి అధికారమిస్తూ, లండన్‌నించి వారంటు ఇంతవరకూ జారీ కానేలేదు.

"అయితే అంతా ఒప్పుకున్నట్టేనా?" అన్నాడు న్యాయమూర్తి మళ్లీ.

"ఒప్పుకున్నట్టే" అన్నాడు ఫాగ్ ముక్తసరిగా.

"భారతదేశంలో అన్నిమతాలను, వాటి ఆచారాలను, పవిత్రతనూ ఆంగ్ల ప్రభుత్వ ధర్మశాసనం పరిరక్షిస్తున్నదికావున, ఆమేరకు — అక్టోబరు 20 వ తేదీన మలబార్ హిల్‌వద్ద కోవెల చిడీలపై అపవిత్రపాదాలతో ఎక్కి తిరిగినందుకుగాను — పాస్పార్తూకు పదిహేనురోజుల కారాగారం,

80 రోజులలో భూ ప్రదక్షిణం

మూడు వందల పౌండ్లు జరిమానా విధించడ మైనది'' అంటూ తీర్పు చదివాడు న్యాయమూర్తి.

''మూడు వందల పౌండ్లే!'' అన్నాడు పాస్పార్టూ అదిరిపడి. అతన్ని హడలగొట్టింది డబ్బుపేరు ఒకటే

''నిశ్శబ్దం!'' అన్నాడు కోర్టు అమీనా కీచు గొంతుకతో.

''—కాగా ఈ అపరాధం, యజమానీ నౌకరూ కూడబల్కుకుని చేసినది కాకపోయినా నౌకరు చర్యలకు యజమాని బాధ్యత ఉంటుందికాబట్టి ఫిలియాస్ ఫాగ్‌కు ఎనిమిది రోజులు కారాగారం, నూటయాభై పౌండ్లు జరిమానా విధించడ మైనది'' అంటూ తీర్పు ముగించి, తరువాత విచారణ ఆరంభించబోయాడు న్యాయమూర్తి.

డిటెక్టివ్ ఫిక్స్ ఈ తీర్పు వినగానే ఆనందంతో ఉప్పొంగిపోయాడు ఎనిమిది రోజులు! ఏకంగా ఎనిమిది రోజులు గడువు దొరికింది. ఈ లోపల అరెస్టువారంటు తప్పకుండా వచ్చేస్తుంది.

పాస్పార్టు కుప్పకూలిపోయాడు. ఎనిమిది రోజుల ఖైదు. ఇంకేముంది యజమాని సర్వనాశనం అయిపోయినట్టే ఇరవై వేల పౌండ్లూ పోయినట్టే దీనికంతటికీ కారణం తను కళ్లు మూసుకుని ఒళ్లూపై తెలీకుండా మూర్ఖంగా ఆ దిక్కుమాలిన గుడిలో జొరబడడం!

తీర్పు విన్నాక ఏమీ కానివాడు ఫిలియాస్ ఫాగ్ ఒక్కడే. ఇది ఇంకెవరి గొడవో అన్నంత నిశ్చింతగా ఉన్నా డతను. భ్రుకుటి కూడా ముడిపడ లేదు. కాని, గుమాస్తా తరువాత కేసులో వాది ప్రతివాదులను పిలువబోతూ వుండగా లేచి ''జామీను ఇస్తాను'' అన్నాడు

''మీ యిష్టం. అందుకు హక్కు వుంది'' అన్నాడు న్యాయమూర్తి.

డిటెక్టివ్ ఫిక్స్‌కి గుండె జల్లుమంది కాని, ''ముద్దాయి లిద్దరున్నూ పరాయిదేశం వారు'' అన్న కారణంపై న్యాయమూర్తి జామీనుకు చాలా పెద్ద మొత్తం నిర్ణయించడంతో అతను కుదటబడ్డాడు ఖైదు తప్పించుకోవాలంటే ఫాగ్ ఏకంగా రెండు వేల పౌండ్లు అచ్చుకోవాలి

''ఇస్తాను'' అన్నాడు ఫాగ్.

పాస్పార్టూ చేతిలో సంచి అందుకుని అందులోంచి రెండు వేలూ తీసి గుమాస్తా బల్లమీద ఉంచాడు

''ఖైదుకువెళ్లి తిరిగి రాగానే ఈ మొత్తం తిరిగి ఇచ్చేస్తారు. ఈ లోపల ఈ జామీనుమీద మీరు విడుదల అవుతున్నారు'' అన్నాడు న్యాయమూర్తి

''రా'' అని నౌకరును ఆజ్ఞాపించి బయలుదేరాడు ఫాగ్ మారు మాట లేకుండా

''అయ్యో. నా జోళ్ళైనా నాకివ్వరా!'' అన్నాడు పాస్పార్టూ డబ్బు పోయిన అక్కసు వెళ్లగక్కుతూ.

అతని జోళ్ళు అతని కిచ్చేశారు

ఆప్యాయంగా అందుకున్నాడు. ''హుం, ఒక్కొక్కటి వెయ్యేసి పౌండ్లన్నమాట. ఎంత ప్రియమైనవి! ఇంతపోసి కొన్నామన్న ఇదేనా లేకుండా కరుస్తాయి మళ్లీ'' అని సణుగుతూ ఫాగ్ వెంట బయల్దేరాడు పాస్పార్టూ.

ఫాగ్ ఇంత పెద్దమొత్తాన్ని అంత ఖాతరు లేకుండా వదేస్తాడని ఫిక్స్ అనుకోలేదు. ఇప్పుడు దీన్నిక్కడ వది లేసి పరారీ అయిపోవడం జరగదనే అతనికి ఆశ. అతను లేచి ఫాగ్‌ను అనుసరించాడు.

కాని ఫాగ్ షికారుగా నడవబోవటంలేదు. పురవిహారానికి వ్యవధీలేదు. ఇవతలికి వస్తూనే ఒక బగ్గీని పిలిచాడు. ముగ్గురూ ఎక్కారు. ఇంకో సాధనం ఏదీ తోచక డిటెక్టివ్ ఫిక్స్ దానివెంటే పరుగెత్తాడు ఓడరేవువేపు.

రేవులో తీరానికి అరమైలు దూరాన ''రంగూను'' స్టీమరు ఆగిఉంది. బయల్దేరేవేళ అయిందని సూచించే జెండా ఎగురుతోంది. పదకొండు గంట అయింది. ఫాగ్ ఒక గంట ముందుగానే వచ్చాడన్న మాట.

పరుగెత్తుకు వస్తున్న ఫిక్స్ ఇంకా అల్లంత దూరంలో ఉండగానే ఫాగ్ బండి దిగి, నౌకరునూ, కూడా వున్న అమ్మాయినీ వెంట బెట్టుకుని పడవలోకి ఎక్కి ఓడ వేపు పోవడం కనబడింది.

నిస్పృహ, కోపం ఆవరించాయి.


''రాస్కెల్! పారిపోతున్నాడు. రెండువేల పౌండ్లు ఒదిలేసి పోతున్నాడు'' అనుకున్నాడు ఒగురుస్తూ.

''వాడి సొమ్మేంపోయె దొంగ దొంగే. వాడికి డబ్బు ఖాతరు ఏవిటి. కానీ. కానీ వీడిని వదల కూడదు. అవసరమైతే ఎక్కడికేనాసరే భూమి మీద ఏ మూరు మూలకైనాసరే తరిమి తీరుతాను'' అని గొణుక్కున్నాడు కసిగా.

అంతలోనే ఇంకో వూహ కలిగి ప్రాణం ఉసూరుమంది ఈఫాగ్ వాలకం, అతని ఖర్చు ధోరణి చూడగా చివరికి వీడు పట్టుబడేసరికి దొంగ సొమ్ములు పట్టుమని పది పౌండ్లేనా మిగులుతాయా అనిపించింది.

నిజమే. లండన్‌లో బయల్దేరిననాటినుండి ప్రయాణ భత్యాలకైతేనేం మధ్యలో బహుమతులకూ, ఏనుగులు కొనడానికీ అయితేనేం వేలకి వేలు జామీనులుగా జరిమానాలుగా గుమ్మరించడానికైతేనేం విచ్చలవిడిగా ఖర్చు పెట్టేస్తున్నాడు. ఇప్పటికే ఐదు వేల పౌండ్లు హరించిపోయింది. ఈ లెక్కని, ఫిక్స్ అతన్ని అరెస్టు చేసేనాటికి అతనిదగ్గర ఎంత దొరికేటట్టు? ఆ లెక్కని తిరిగి దొరికిన మొత్తంలో నూటికింత అని చెప్పి దొంగని పట్టిన వాడికి దొరతనంవారు ఇస్తామన్న బహుమతి మొత్తం తనకి ఏపాటి గిట్టుబాటయేటట్టు?

(ఇంకా వుంది)


కాల్గేట్ వాడి నోటినించి దుర్వాసన
రాకుండా చేసుకోండి
రోజంతా దంతక్షయం
రాకుండాకూడా కాపాడుకోండి!
ఎందుకంటె : ఒక్క పారి తోముకొంటేనే
కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85 % వరకు తొలగించును
కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే అపుతుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిందని దంత శాస్త్ర చరిత్రలో పూర్వము ఎన్నడూ తెలియచేయనంతలా శాస్త్ర పరిశోధనల ఫలితముగా నిరూపించబడినది !
ఊరికే నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమంతప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి. దాని చేనతనమైన నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్లి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లి పోతున్న ఆహారపు తునకలను తీసువేస్తుంది !
పిల్లలు కాల్గేట్‌తో పళ్ల తోముకొనుటకు యిష్టపడతారు ఎందుకంటె చాలా సేపు ఉండే దాని పిప్పర్‌మెంట్ వంటి రుచి అంటే వారికి ప్రీతి !
మీకు పౌడరు కావాలంటే,
ఈ లాభములన్నిటిని మీరు
కాల్గేట్ టూత్ పౌడరు ద్వారా
పొందగలరు .. ఒక డబ్బా
నెలలు వస్తుంది
కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్లు తోముకొంటే
✔ నోటి దుర్వాసనను పోగొట్టును
✔ దంతక్షయమును నిరోధించును
✔ పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును
COLGATE
TOOTH POWDER
COLGATE
DENTAL CREAM
నోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు
ప్రపంచములో ఏ యితర పళ్ల తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు.

మనము మన దేహస్థితి

చిగుళ్లు : మరికొన్ని వ్యాధులు

డా॥ గాలి బాలసుందరరావు

గత వారం జింజివైటిస్‌నుగురించి, దంతముల పయోరియానుగురించీ సమగ్రంగా తెలుసుకున్నాము చిగుళ్లు దంతములను కాపాడే నిర్మితులే కాక, సౌందర్యానికి కారణభూతములైన ఉపాంగములు కూడా. చిగుళ్లలో యేర్పడిన కొన్ని లక్షణములు, పోనుపోను అత్యంత ప్రమాదకరము అయిన వ్యాధుల అంకురావస్థకు సూచక లక్షణములు కావచ్చును.

ఇన్‌ఫ్లమేషన్ లేకుండానే చిగుళ్లు విపరీతంగా ఉబ్బి, అందులో పళ్లు వూడిపోయి ఉండ వచ్చును ఒక్కొక్కప్పుడు ఈవిధంగా ఉబ్బిన చిగుళ్లు సాగి, మామిడిపిందె లాగా వేళ్ళాడ వచ్చును. సాధారణంగా యీ స్థితి, చిన్న పిల్లలలో పళ్ళు మొలిచే కాలంలో ఏర్పడుతుంది. పళ్లు చాలా తొందరగా మొలిచి కేరీస్‌కు గురి అయినప్పుడు ఈ స్థితి ఏర్పడుతుంది. ఇటువంటి చిగుళ్లు ముట్టుకుంటే రక్తం కారుతూ ఉంటవి. త్వరగా క్రిమిగ్రస్తములై దుర్గంధము ఏర్పడుతుంది ఇంతేకాదు. ఈ స్థితి ఏర్పడడంవల్ల పిల్లల మెదడు వృద్ధికాకపోవడానికీ, వారి తెలివితేటలు వయస్సుకు తగినట్లుగా ఏర్పడక పోవడానికీ సూచన కావచ్చును ఈ స్థితి రాకుండా చేయగలిగింది లేదు వచ్చిన తరువాత నోటి పరిశుభ్రతనుగురించి ప్రత్యేకశ్రద్ధ వహించాలి. అందుకు ఏమి చేయాలో గత వారం సూచించాను. వెంటనే దంత వైద్యుడి వద్దకు వెళ్లి చికిత్స తీసుకోవాలి. తగిన శస్త్ర చికిత్సతో ఈ వ్యాధిని శీఘ్రంగా నివారించవచ్చును.

ఒక్కొక్కప్పుడు చిగుళ్ళు విపరీతంగా ఉబ్బి అతిమాంసలములైతే, మరికొన్ని సందర్భాలలో చిగుళ్లు శుష్కించి, ఎండి, కాంతి తప్పి కొరుక్కుపోయి, దంతమూలం బయట పడడం జరుగుతుంది. వృద్ధాప్యంలోనూ, పళ్లలో పయోరియా ఏర్పడ్డప్పుడూ ఈ స్థితి సాధారణంగా ఏర్పడుతుంది వెంటనే దంతవైద్యుణ్ణి చూడడం అవసరం.

ఒక్కొక్కప్పుడు చిగుళ్లమీద గోడమీద కందిరీగలు గూళ్ళు లాగా కొన్ని నూతన నిర్మితులు ఏర్పడతవి. ఇవి చాలా సకృతుగా ఏర్పడుతవి. ఇవి అసహ్యంగా ఉండడం అల్లా ఉంచి, రాపిడికి పుళ్ళు పడి, బాధ కలిగిస్తవి. ఇందులో కొన్ని క్రమేణ కేన్సరు వంటి ప్రమాద పరిణామాన్ని పొందవచ్చును. ఇవి ఎందుకు వస్తాయో నిర్ధారణగా చెప్పలేము ఆరంభదశలోనే దంత వైద్యులకు చూపిస్తే శస్త్ర చికిత్స లేకుండా నివారించవచ్చును. ముదిరాక శస్త్ర వైద్యమే శరణ్యం ఈ స్థితిని "ఎపులిస్" (Epulis) అంటారు.

చిగుళ్లలో కేన్సరు :—ఆరంభ వ్యాసములలో వ్యాధి నాలుగు రకములనీ అందులో "నియోప్లాజం" (Neoplasm) అంటే "నూతన వృద్ధి" ఒక రకమనీ చెప్పేను. ఈ నూతన వృద్ధులు అన్ని రకములయిన టిష్యూలలోనూ ఏర్పడవచ్చును. మెత్తని ధాతువులలో ఏర్పడ్డప్పుడు వీటిని "దుర్మాంసము" అంటారు. ఈ దుర్‌వృద్ధి ప్రమాద రహితమై కేవలం స్థానికంగా ఉండవచ్చును, లేదా ప్రాణాపాయకరమై, ఇతర అంగములలోకి పాకేదిగా ఉండవచ్చును. ఏ ధాతువు నుంచి ఈ దుర్‌వృద్ధి ఏర్పడుతున్నదో ఆ ధాతువు పేరు ననుసరించి ఆ నూతన వృద్ధికి అనేక నామములు ఏర్పడుతవి. శరీరాంతరాళములను క్రమ్మిఉండే మ్యూకస్ మెంబ్రేనులోనుంచి ఏర్పడే దుష్టవృద్ధిని 'కేన్సరు' అంటారు కాని, సామాన్యంగా అన్నిరకములయిన దుష్ట వృద్ధులను కేన్సరనే అంటున్నాము. "ధనియాల కాఫీ" అన్నట్లు. ఇది తప్పు. ఏ టిష్యూ అయినా అనేక జీవకణముల సముదాయమని యిదివరకే తెలుసుకున్నాము. అన్ని జీవకణములలోను ప్రధాన లక్షణములు, భాగములు, ఒక మాదిరిగానే ఉన్నా, ఆయా ప్రదేశములలో జరిగే కార్యకలాపమును బట్టి వాటి ఆకారం మారి ఉంటుంది. గోడలో ఇటుకరాళ్ల ఆకారం వేరు. క్వారీ రాళ్ళ ఆకారం వేరు. నేలమీద పరచే నాపరాళ్ళు, చలవరాళ్ళు ఇటువంటి వాటి ఆకారం వేరు. ఈవిధంగానే, జీవకణముల ఆకారం కూడా వేరువేరుగా ఉంటుంది. మ్యూకస్ మెంబ్రేనులో అనేక పొరలున్నవి. అందులో బయట ఉన్న పొరను "ఎపితీలియం" (Epithelium) అంటారు. ఈ పొరలో జీవకణములు నాపరాళ్లలాగా పలకలలాగా ఉంటవి. చిగుళ్లమీద పైపొర 'ఎపితీలియం'. ఈ ఎపితీలియంలో జీవకణములు దుర్‌వృద్ధి చెంది "ఎపితీలియోమా" అనే కేన్సరు ప్రభేదం ఏర్పడుతుంది. బొమికలమీద ఉండే సాగనార పట్టువంటి పొరను పెరి ఆస్టియా అంటారు. ఆస్టియం అంటే బొమిక. "పెరి" అంటే చుట్టిన అని అర్థము. దవడను చుట్టిఉండే పొర కేవలం మ్యూకస్ మెంబ్రేను. కాని చిగురు మ్యూకస్ మెంబ్రేను కాదు పెరి ఆస్టియం కాదు. అది రెండు లక్షణములు కలిగిన విచిత్ర నిర్మితి దానిని మ్యూకోపెరి ఆస్టియం (Mucoperiostium) అంటారు. ఈ ఎపితీలియోమా అన్న దుర్మాంస వృద్ధి ప్రాణహాని కలిగించేది. ఇది చేతికి కఠినంగా తగులుతూ ఉండే నిర్మితి. ఒకప్పుడు దీనికి నివారణే లేదు. కాని విజ్ఞానప్రవృద్ధికి ఫలితంగా, రేడియం, డీప్ ఎక్సురే వంటి చికిత్సా విధానములవల్ల ప్రారంభ దశలో దీనిని పూర్తిగా నివారించవచ్చును. ఈ ఎపితీలియోమా ఒక చిగుళ్లలో మాత్రమే ఏర్పడేది కాదు. మ్యూకస్ మెంబ్రేనుతో క్రమ్మిఉన్న శరీరాంతరాళములు— వూపిరితిత్తులు, ప్రేగులు, గర్భాశయము, మూత్రాశయము మొదలయిన ఏ అవయవములోనైనా ఇది రావచ్చును. నోటిని క్రమ్మిఉండే పొరలు అతి మృదువైనవి. కాని అందులో కఠినమైన భాగం ఏర్పడగానే వెంటనే సర్జన్ దగ్గిరకు పరిగెత్తవలసిందే. అతను ఆ వృద్ధిలో పై పొరలను గీకి, మైక్రోస్కోప్‌లో పరిశీలించి దాని రోగ స్వభావాన్ని, ప్రమాద గుణాన్నీ అందుకు చేయవలసిన చికిత్సనూ నిర్ణయిస్తాడు. ఈ దుర్మాంస వృద్ధులు ఎందుకు వస్తాయో నిర్ధారణగా చెప్పడం కష్టం. చాలామంది చాలా అభిప్రాయములు వెలిబుచ్చేరు. ఈ విషయమై విపరీతమైన పరిశోధన జరుగుతున్నది. అందుకోసమై కోటానుకోట్లు వ్యయమవుతున్నది. అత్యంత ప్రాథమిక దశలో కనుక్కున్నప్పుడు తప్ప ఈ వ్యాధికి పూర్తి నివారణ సాధ్యం కావడం లేదు. ఈ వ్యాధి అనివార్యమూ, ప్రమాదకరమూ అయినది. దీని ఆరంభ లక్షణములు తెలియక, అసంఖ్యాకులు ముదర బెట్టుకుని దుర్నివార్య స్థితిలో గాని చికిత్సకు రారు. వచ్చి అనేక వ్యయప్రయాసలకు లోనై, ప్రాణాలు బలియిచ్చి ఆప్తులను దుఃఖ సముద్రంలో ముంచడం తరుచు జరుగుతున్నది. చిగుళ్లలో ఎపితీలియోమా, దవడలలోనూ, నాలుకలోనూ ఏర్పడ్డ ఎపితీలియోమా నుంచి కొన్ని జీవకణములు, కేపిలరీలద్వారాను, లింఫాటిక్సు ద్వారాను, చిగుళ్లలోకి జేరినందున సాధారణంగా ఏర్పడుతుంది. కాని అప్పుడప్పుడు చిగుళ్లలోనే

మనమూ-మనదేహస్థితి

ఇది ఆరంభించి, ఇతర ప్రదేశములకు పాక వచ్చును కేన్సరు వంటి దుర్మాంస వృద్ధులు రక్కెన పొదలలాంటివి. ఒక రక్కెన మట్ట మరోచోట పడితే అక్కడ రక్కెన పొద ఎల్లా ఏర్పడుతుందో, ఆవిధం గానే ఒకచోట కేన్సరు ఉండి అందులో ఒక జీవ కణము మరోచోటికి రక్త ప్రవాహంలో కొట్టుకు పోయి, చేరితే అక్కడ కూడా కొత్త గ్రంధి ఏర్పడు తుంది. కొన్ని కణుతులు ఒకేచోట అంకురించి అక్కడే పెరిగేవి. వీటిని ఇంగ్లీషులో 'బినైన్ ట్యూమర్లు' (Benigntumours) అంటారు. అల్లా కాక ఉన్న చోటినుండి ఇతర ప్రదేశ ములకు ప్రాకే దుర్మాంస వృద్ధులను మేలిగ్నంటు ట్యూమర్లు అంటారు. ట్యూమరు అంటే రూపాం దిన జీవకణముల సముదాయము.

"ఎపి" అన్న ఉపసర్గకు "పైన" అని అర్థము.

"తీలియం" అంటే ఉల్లిపొరవంటి సన్నని పొర. ఏ అంగానికయినా పైన ఉన్న పొరను ఎ పి తీలియం అంటారు. మ్యూకస్ మెంబ్రేనులో పైకి కనుపించే పొరను, చర్మంపైన ఉండే పొరను ఎపితీలియం అనే అంటారు. రక్తనాళముల వంటి చోట్ల అవయవములలో లోపల ఉండే సన్నని పొరను 'ఎండో తీలియము' (Endo thelium) అంటారు. వీటి ఆకారం ఒకటే అయినా రక్త పుష్కలత్వంలో భేదం ఉంటుంది. ఈ 'ఎపి', 'ఎండో' అన్న ఉపసర్గలు శరీర భాగములవర్ణనలో తరుచు వస్తూ ఉంటవి. హృదయం లోపలిపొరను "ఎండో కార్డియం" అంటారు. గర్భాశయం లోపలి పొరను 'ఎండో మెట్రియం" అంటారు. పేర్లను బట్టే వాటికి సంబంధించిన పేర్లు వస్తవి. ఆ మాటలు ఎల్లా ఏర్పడినవో తెలిస్తే, ఆ మాట వినగానే ఆ వ్యాధి స్థూలస్వరూపము వెంటనే అర్థమవుతుంది. లేకపోతే గందరగోళంగా ఉంటుంది. వైజ్ఞానిక వైద్య విషయాలు సరిగా తెలుసుకోవాలంటే ఈ మాటలు, వీటి అర్థమూ తెలుసుకోక తప్పదు

ఒక ప్రదేశమునకు నిరంతరమయిన రాపిడి గాని, ఇరిటేషను గాని ఉన్నప్పుడు అక్కడ ఎపితీలియోమా ఏర్పడుతుంది. సిగరెట్లు విపరీతంగా కాల్చేవారిలోను పొగాకూ, సున్నమూ తాంబూలంలో విరివిగా ఉపయోగించేవారిలోనూ, యీ యిరిటేషను రసాయనికద్రవ్యములవల్ల ఏర్పడుతుంది. అలాగే, నోటిలో దంతములకు సంబంధించిన కేరీస్‌లో ఒక దంతభాగమో, కృత్రిమ దంతముల సెట్టులో ఒక కొన వంటిదో, పళ్లు సరిచేయ్యడానికి ఉపయోగించే లోహ సాధనములలో భాగమో, పళ్ల రక్షణకు, అందానికి వేసే బంగారం, వెండి పొన్నుల వల్లనో, చిగురు గాని, దవడమీది మ్యూకస్ మెంబ్రేను గాని యిరిటేట్ అయి, ఎపితీలియోమా ఏర్పడవచ్చును. పై పొరనుంచి యీ వృద్ధి ఏర్పడితే, ఎపితీలియోమా అంటారు. అన్ని పొరలు, దుర్‌వృద్ధి చెందితే 'కేన్సరు' అంటారు. కొన్ని పరిస్థితులలో చిగుళ్ల నుండి ప్రమాదకరములయిన దుర్మాంసవృద్ధులు ఏర్పడతవనీ, అవి ప్రమాదకరములనీ, వెంటనే వైద్య సహాయం పొందడం అత్యవసరమనీ, సామాన్య ప్రజలు తెలుసుకోవాలి. ఇవి వచ్చిన తరువాత వైద్య సహాయం పొందక చేసేది లేదు. కాని రాకముందు అందుకు అతి ముఖ్య కారణమైన 'ఇరిటేషను' లేకుండా చేసుకోవడం మీ చేతుల్లో పని

చిగుళ్లనుంచి ఏర్పడే ఎపులిస్ కూడా ప్రమాదకరమైన దుర్మాంస వృద్ధియే కావచ్చును. శరీరావయవముల సాధారణ స్వరూప ధర్మములు తెలుసుకుంటేనే గాని కొత్తగా వచ్చేదేదో, వ్యాధిగా అది ఎంత ప్రమాదకరమో తెలుసుకోడం సాధ్యంకాదు. ★



సంధ్యారాగం

కమ్మిశెట్టి వెంకటేశ్వరరావు

ఆ చరమగిరి శిఖరాన అస్తమించు
సవితరూపాన బుద్ధతేజమ్ము తోచు
శాంత గంభీర మీ దివసాంత వేళ
అఖిల జగతి మహాచైత్యమై స్ఫురించు.


అరుణకాంతి దుకూలాల అందగించి
మింట నిశ్చలగతి నిల్చె మేఘపంక్తి
సంగముక్తులై ధ్యాన నిష్ఠాంకితులయి
కావులను దాల్చు భిక్షుక గణముపోలె.

పగలు రేయి రాపిడిలోన ప్రభవమంది
అరుణకాంతి ప్రసాదించు ఆత్మశాంతి
ఆశలను ఎండమావులకై తపించి
నవయు బ్రదుకులపై కరుణా స్రవంతి.

గంధబంధురమై మంద సుందరముగ
మత్తనూవల్లి సోకు యామ్యపవనాళి,
ప్రణయ పరిపూర్ణమా కరస్పర్శపోలె,
దివ్యసందేశ మేదో నా హృదిని సోకె.

చేతనారహితముగ నిల్చెద నిదేమి
ఈ నదీ స్వర్ణసికతాతలాన, ఇటులె
ఏ మహర్షిత్వమో ఆవహించినట్లు
ఏ హిమాద్రి శృంగమునో చుంబించినట్లు!

కవితా కింకిణి
బహుమతి పొందిన కవిత



మల్లె పందిరి

విడుస్తూ విడుస్తూన్న మల్లె మొగ్గలో ఒక్క కన్నీటి చుక్క పడింది.

మొగ్గవంగి బరువుదించుకుంది. నవ్వుతూ తిరిగి మామూలు స్థితికి వచ్చింది.

సుశీల కొనగోటితో ఎడమ కనుకొలికిలోని బాష్ప బిందువును ఊడ్చి విసిరేసింది.

ఆ మల్లె పందిరి విడిచి పెట్టాలంటే సుబ్బారావుకు ఎందుకో అంత విచారం? సుశీలకు మాత్రం ఎందుకంత మమకారం?

ఇంకా గాలి చల్లబడలేదు.

అయినా ఇప్పటికి కాస్తంత గాలి తిరిగింది.

నూతిపళ్ళెం దగ్గర తులసికోట వారగా మడత మంచంమీద పడుకొన్న సుబ్బారావు ఒక్కసారిగా లేచి కూర్చున్నాడు.

గాలి మరొక్క విసురు విసిరింది.

మంచానికి రెండు బారల ఎత్తులో ఉన్న మల్లె పందిరి మీద నుండి వచ్చిన గాలి అంతా సుబ్బారావుకు చుట్టుముట్టింది.

నెమ్మది నెమ్మదిగా గాలికి ప్రాణం వచ్చి కదలడం మొదలుపెట్టింది. పొరలు పొరలుగా సుబ్బారావు చుట్టూ మల్లెల వాసనలు గుమ్ముమంటూ తిరుగుతున్నాయి.

"అప్పుడే మల్లె పూసేసిందే."

లోపల అనుకోవలసినమాట పైకే అనేశాడు.

వంటింట్లో పని పూర్తి చేసుకుని, చీర మార్చుకుని, బొట్టు దిద్దుకుని, సాయంత్రం గుచ్చి తులసికోటమీద ఉంచిన మల్లెమొగ్గలదండ జడలో పెట్టుకుంటూ వచ్చే సుశీల, భర్త మాటలు విని—

"వారం రోజుల్లో సంవత్సరాది వస్తుంటే మల్లి మొగ్గ తొడక్కుండా ఉంటుందా?" అంటూ వచ్చి మంచంవార పేము కుర్చీలో కూర్చుంది.

"అవును" గంభీరంగా ఒత్తి పలికాడు.

"ఏమిటో .... ఆ అవును .... రసాస్వాదనలో ఉన్నట్టున్నారు" అంది వినిపించని నవ్వుతో.

"అవును" అన్నాడు యథాపూర్వం.

"అవును" ఈసారి వినిపించే నవ్వు నవ్వింది.

"నువ్వు నవ్వుతున్నావు కదూ. చూశావా చమత్కారం! నే నెంతో గంభీరంగా మాట్లాడుతూంటే నీకు నవ్వు వస్తోంది. నువ్వు నవ్వాలనుకుని నేను మాట్లాడినప్పుడు నీకు కోపం వస్తుంది. వింటున్నావు కదూ ...." అని ఆగి ఆమెవైపు తిరిగాడు.

కుర్చీలో కాలుమీద కాలుండుకొని తమలపాకుల ఈనెలు తీస్తూ నవ్వుతూన్న సుశీల పేరమూర్తి చూసి చిత్రంగా నవ్వి నాలుకతో పెదవులు తుడుచుకుని వెనక్కు వాలింది.

"ఏం, అంత కులాసాగా ఉన్నావ్?" అని ప్రశ్నించి నవ్వుతూ లేచాడు.

"కులాసా కాకపోతే నాకొచ్చిన లోటేమిటి?" తలతోపాటు చూపులున్నూ వయ్యారంగా తిరిగాయి.

అటువంటి భంగిమలు సుశీల చాలా ఆనందంలో ఉన్నప్పుడు కాని ప్రదర్శించదు. ఆ సమయంలో సుబ్బారావు ఆమెను దగ్గర[illegible] హత్తుకుని తన్ను లొక్కటే ను[illegible] రాగరంజితారుణాధరాలమీద కా[illegible] పడేవి. సుశీల కిలకిల నవ్వు[illegible] ఎదురుగా ఉంచేది. సుబ్బారావు ఎరుపు నలుపు పెదవులతో బొమ్మలు వేసేవాడు.

సుశీలకు కోపం వచ్చేది. సుబ్బారావుకూ వచ్చేది

సుశీల వాకిట్లోకి వచ్చే[illegible] కునేది. సుబ్బారావు తోడు గుమ్మందాకా వెళ్ళి నిలబడే[illegible]

"కోపమే కాబోలు బా[illegible]

"తాపం కాబోలు పిన్ని[illegible]

"ఏమిటా వరసా?"

"బాబుగారి భార్య పిన్ని[illegible] అని బుగ్గమీద చిటికవేసేవా[illegible]

ఈ సన్నివేశం మరొకప్పు[illegible] యంగా సాగేది. కల్పభేదత[illegible] రోజాభేదత్వాత్తూ సంభా[illegible] రించేది.


ఈ నాడు సుబ్బారా[illegible] అటువంటి కలహనాటికా [illegible] హణకు సిద్ధంగా లేదు.


ఒక్క క్షణం తటప[illegible] యించాడు.

సుశీల మామూలు [illegible] ఆశిస్తున్నది, అనిసుబ్బారా[illegible] తెలుసు.

కాని ఈక్షణంలో ఆ [illegible] రక్తికట్టించలేదు.

రంగస్థలం, వాతావ[illegible] ం, నాయిక అన్నీ సాత్వకమైన[illegible]







• తీసుకొని గాఢంగా
ద్దిపాడు. తాంబూల
ుకరేఖలు స్ఫుటంగా
గా వెళ్ళి అద్దం తెచ్చి
క్షేపంవచ్చేది. ఆ
ఆమె బుగ్గమీద

పం.

పడక కుర్చీలో పడు
కొని పిధ
దు
గారికి"
కి"

రు ... అదే వరస."
ు
ఏ మరికొంత దమతో
తూ కథాక్షేపంలాగ
క్షేపం పెట్టుక్కు

కుమారి కళ్యాణి

ఉన్నాయి. అంతేకాదు సుఖంగా ఉన్నాయి. అయినా నాయకుని మనస్థితి దర్బిన్నంగా ఉంది.

రెండడుగులు వేసి మల్లెపందిరిదగ్గరకు పోయి నిలబడి ఆకాశంలో నక్షత్రాల్లా పందిరి మీద మెరిసే మొగ్గలు చూస్తూ వెనుదిరిగి—

"సుశీలా" గంభీరంగా పిలిచాడు.

గొంతులో గాంభీర్యం ఉన్నా దానిలో పౌరుషమూ, కాఠిన్యమూ లేవు. సౌమ్యతతో గాద్గద్యము పొర్లుతున్నది.

క్షణకాలం తటపటాయించింది

కొద్దిగా బెదిరింది ఆమె హృదయం.

లేచి నిలబడింది కాని, అడుగు ముందుకు వెయ్యలేకపోయింది

ఆ పిలుపు విచిత్రంగా వినపడింది.

ఎనిమిదేళ్ళ కాపురంలో అటువంటి పిలుపు ఆమె వినలేదు.

నెమ్మదిగా పలుకరించడం ఎరుగును లాలించడం అనుభవించింది; చిరాకు పడడమూ సహించింది. కోపగించి పరుషంగా పలకడమూ ఓర్చుకుంది. కాని ....

కాని ...

ఈవిధమైన స్వరం ఆమె వినలేదు.

తొణకాడిపోయింది.

కుర్చీనుంచి చిన్న పెట్టెమంచంమీద నిద్రపోయే పిల్లకు వంటినిండా బట్ట కప్పి, తలగడ సరిచేసి, పైట నిండుగా కప్పుకొంటూ వచ్చి భర్త వార నిలబడింది

"బహుశా ...." అని ఆగి మల్లెపందిరి వైపు తిరిగాడు.

ఆతురతతో భర్తనే చూస్తున్నది సుశీల.

రెండు క్షణాలు ఉచ్ఛ్వాసనిశ్వాసాలే నడిచాయి.

సుశీలకు కుతూహలం, దాన్ని తరుముతూ భయం ఎక్కువవుతున్నాయి, అతను దానివైపు తిరిగి రెండుభుజాలూ పట్టుకు దగ్గరగా తీసుకున్నాడు. ఆమె బెదురుచూపులు చూస్తున్నది.

వెన్నెలే అయినా అతని కళ్ళలో తడి ఆమెకు కనిపించలేదు.

"బహుశా ...." మళ్ళీ అని వెనుదిరిగి అడుగు వేశాడు

ఈసారి సుశీల కొంత ధైర్యంతో అతని భుజం పట్టి తనవైపుకు త్రిప్పుకుని నిలబెట్టింది

"బహుశా మన కీ మల్లెపందిరి దూరం, కావచ్చు."





"ఏవిటి మీ రనేది ?" ఎంత గంభీరంగా అన్నదో అంత బెదురు ఆమెలో ఉన్నది.

"అవును నీతో చెప్పలేదు ఇన్నాళ్ళూ ...."

"ఏవిటి ?"

"చెపుతున్నా .... "

"ఇలా నూతి పళ్ళెం మీద కూర్చుందాం రండి."

"కూర్చుందాం .... ఉండు .... నే చెప్పేది ధైర్యంగా విను. నేను పైకి ఎంత నిబ్బరంగా ఉంటానో లోపల అంతకంతా భయపడుతూ ఉంటాను . . . "

"ఎందుకు ?"

"అదే చెపుతున్నాను .... మనం ఈ వూరు వదల వలసి వస్తుంది. అందుకు భయం లేదు"

"అసలు విషయం చెప్పడంలేదు మీరు."

"ఈ మల్లిని విడిచిపెట్టలేను నేను నిన్నూ, నన్నూ కలిపిన మల్లి ఇది .... "

"మీ కేమన్నా మతి పోయిందా అసలు విషయం చెప్పండీ"

"విషయాని కేముంది నా ఉద్యోగం పోవచ్చు"

"ఆఁ .... "

"అవును. సుశీలా .... పోవచ్చు"

"ఎందుకని."

"అధికారుల ఆగ్రహకారణాలు అనుచరులకు తెలియనవసరం లేదంటారు."

"అన్యాయంగా తీసేస్తారా ? మూడేళ్లనుంచి కాలేజీలో మీరంటే ఎడనివాళ్ళు లేరే"

"అందుకనే .... "

"ఉత్తిదీ .... మీ రేదో నన్నాడిస్తున్నారు"

"కాదు సుశీలా నువ్వింకా అమాయకత్వం లోనే ఉన్నావు, నల్లటి పాలూ, తెల్లటి నీళ్ళూ ఉంటాయి చిన్నా."

"ఉండనివ్వండి అసలు మీ కా అనుమానం ఎందుకు కలిగింది. సెక్రటరీగారి అమ్మాయి ఎంత నిన్న వచ్చి నాతో గంటన్నర మాట్లాడింది. ...మానం మీ ఘనతను పొగడడమే. వాళ్ల నాన్న ...కి మీరంటే ఎంతో గౌరవముంది"

"అదే కారణం"

"నా కర్థం కావటంలేదు మీ మాటలు ఉండండి. ...టిపిల్లాడు లేచినట్టున్నాడు. పాలిచ్చి వస్తాను. ... వచ్చి మంచంమీద కూర్చుని మాట్లాడ ...టా ..."

"వస్తున్నా నడు."

"మల్లి మల్లెపందిరి దగ్గర కెందుకు. ఆదెక్కడికి పోదు. నే నున్నన్నినాళ్ళూ అదీ ఉంటుంది."

"సుశీ" అని దగ్గరగా లాక్కున్నాడు.

నవ్వుతూ సుశీల పట్టు విదిలించుకు వెళ్లింది. సుబ్బారావు నెమ్మదిగా అడుగుల్లో అడుగులు కుంటూ వెళ్ళి ఆమె మంచంమీదనే కూర్చు న.

"ఇప్పుడు చెప్పండి అసలు సంగతి."

"చెప్పేదేముంది. ఆకులు దొరికినా లాభంలేదు. లు [illegible]పోయాయి."

'ఊరికే భయపెట్టేస్తున్నారు నన్ను. పోనీండి ఉద్యోగం పోతే మరోటి .... "

'అంత తేలిక కాదు సుశీ .... "

'కాకపోతే ఏముంది .... ఇద్దరం కలిసి ప్రయ

వేట్లు చెప్పుకుందాం. నా చదువంతా ఎందుకూ పనికిరాకుండా పోతోందికదా."

"నువ్వుకూడా సంపాదిస్తావన్నమాట"

"అవసరమైతే."

"ఆ స్థితి ఏర్పడకుండా చూసుకోలేమూ."

"అన్నిటికీ ఆ పరమేశ్వరుడే ఉన్నాడు."

"అనుకుంటున్నావు. ఏడుకొండలమీద వెంకటేశ్వరుడూ, అన్నవరంలో సత్యనారాయణమూర్తీ, కైలాసంలో పరమశివుడూ మీ రందరికీ మన కష్టాలు తొలగించడం వృత్తికాదు సుశీలా. పైగా

ఒక వేటగాడు— ఏమయ్యా! నీవిల్లు బాణాలు చాలా పురాతనమైన సరకులా ఉందే!

రెండవ వేటగాడు — అవునయ్యా! ఇవి శ్రీరాములవారు ఉపయోగించినవి.

మొ. వే. —అదేమిటయ్యా అలా అంటావు—రాములవారి విల్లు నా దగ్గర ఉంటేను?

రెం. వే. — అయితే ఇది అర్జునుని గాండీవం.

-ఇ. ఆర్. విఠల్ ప్రసాద్ (కర్నూలు)

ఈ రోజుల్లో దేవుళ్లందరూ మైనర్లు వారికి ప్రభుత్వం గార్డియన్‌షిప్ వహించింది."

"సరేలెండి. ఇప్పుడంత బెదిరవలసిన స్థితేమీ లేదు. ఈ రోజున మనం ఎవరింటికో పోయి ఉండవలసిన స్థితిలో లేము. పోనీండి. తీసేస్తే రేపు ఒకటో తారీఖున కదా తీసేస్తారు. అప్పుడు చూసుకుందాం. ఇంకా ఇంట్లో బంగారం ఉంది"

"సుశీ . . . "

"అంత భయపడతా రెందుకు ఆడదానికి— నాకు లేని మమకారం మీ కెందుకు నగలమీద. అయినా ఆ స్థితి వస్తుందనుకోను. పిల్ల పుట్టిన రెండోనాడు ఉద్యోగం వచ్చింది వీడు పుట్టిన మూడోనాడు మీకు సన్మానం జరిగింది కాలేజీలో. నా పిల్లలు అదృష్టవంతులనే నమ్మకం నాకుంది. మనం అదృష్టవంతులం కాకపోతే వాళ్ల కెక్కడి అదృష్టం. ఉద్యోగం గురించి మీరేమీ బాధపడకండి. అవసరమైతే నేనూ చేస్తాను."

"ఉద్యోగమా."

"అవును."

"అనుకున్నంత సులువు కాదు."

"రావడమా."

"కాదు చెయ్యడమే. ఈ రోజుల్లో ఆడదానికి ఉద్యోగం రావడం కష్టంకాదు. చెయ్యడమే."

"సరేలెండి. ఇప్పుడెందుకు ... "

బియ్యంలో బెడ్డ లేరుకుంటూన్నది సుశీల. ఒడిలో కుర్రాడు కొంగుముసుగు తప్పిస్తున్నాడు. ఓ క్షణం వూరుకుని మళ్ళీ కప్పుతున్నది. గోడ గడియారం నాలుగు గంటలు కొట్టింది. గంటలు కొడుతున్నప్పుడు కూడా గడియారం తిరగడం మానలేదు. గంటలు కొట్టడం పూర్తి కాగానే ఆగి పోనూ లేదు. తను కాపురానికి వచ్చిన మూడో నెలలో కాబోలు ఆ గడియారం గోడమీద నిలబడింది. అది మొదలుగా అవిచ్ఛిన్నంగా పని చేస్తూనే ఉంది. అప్పుడప్పుడు ఒకటి రెండు నిమిషాలు ముందువెనుకలు నడిచిందేమో కాని సరిగ్గా మంగళవారంనాడు కీ యిస్తే మళ్ళీ మంగళ వారం వరకూ కీ యివ్వనవసరం లేకుండా నమ్మిన బంటులా పని చేసుకుపోతున్నది.

"గడియారంవంటిదే జీవితం కూడా" అనుకుంది బెడ్డ లేరుతూన్న సుశీల.

అన్నట్టు ఈవేళ మంగళవారం కాదూ ప్రొద్దుటే కీ యివ్వకపోయినా గడియారం పనిచేస్తూనే ఉందే —ఆమె కీ వూహతో ఆశ్చర్యం కలిగింది

మనిషి చేసిన యంత్రమే కీ లేకపోయినా పని చేస్తున్నదే, మనిషి తిండిలేకపోతే చచ్చిపోతాడా — అనుకుంది.

ఏమిటి మంగళవారప్పూటా ఈ పాడు ఊహలు.

అసలు తిండిలేని స్థితి ఎందుకు వస్తుందీ ....

అయినా ఆయనను ఉద్యోగంలోంచి తీసేస్తే ఏమిటీ తరువాయి గతి—

ఈ ఆలోచన వచ్చేసరికి ఆమెగుండె చెదిరి పోయింది.

మనస్సు గిలగిలలాడింది.

పిల్లాడు నిద్రపోయినట్టున్నాడు, కప్పిన ముసుగు తియ్యడంలేదు. రెండు మూడు నిమిషాలవరకు ఆమెకు తెలీనే లేదు.

నెమ్మదిగా లేచి పిల్లవాణ్ణి ఉయ్యాలలో పడుకోబెట్టి, చిన్న గుడ్డ కప్పి, బియ్యంచేట వంటింటి గుమ్మందగ్గర ఉంచి, వచ్చి గడియారానికి కీ యిచ్చి వీధి గుమ్మంవైపు అడుగులు వేసింది.

రోడ్డుమీద కాలేజీకుర్రాళ్ళు కాబోలు ఏవో నినాదాలు చేసుకుంటూ పోతున్నారు.

కొంచెం శ్రద్ధగా వింది.

ఆమెకు అర్థమైంది.

అలానే నిలబడిపోయింది-గడప కవతల వో కాలూ ఇవతల వోకాలూ ఉంచి ద్వారబంధానికి జేరబడి.

ఆమె కన్నులు చెమరించాయి.

గాలి తిరిగి దొడ్డివైపు నుంచి గుమ్ముమంటూ మల్లెలవాసన వచ్చేవరకూ ఆమెకు మనసు మనసులో లేదు.

ఒక్కసారి తల త్రిప్పింది.

మల్లెపందిరి ఆకులూ, మొగ్గలూ వూగుతూ పిలుస్తూన్నట్టనిపించింది. అడుగు లోపల పెట్టి ఆలోచనాశూన్యమైన మనస్సుతో అలవాటుగా తలుపులు మూసి నెమ్మదిగా మల్లెపందిరి దగ్గరకు నడిచింది.

విడుస్తూ విడుస్తూన్న మొగ్గలో ఒక్క కన్నీటి చుక్క పడింది

మొగ్గ వంగి బరువు దించుకుని నవ్వుతూ మామూలుస్థితికి వచ్చింది

సుశీల కొనగోటితో ఎడమ కను కొలికిలోని బాష్పబిందువును వూడ్చి విసిరింది.

*   *   *

"ఎంచక్కా ఎన్ని పువ్వులు పూసేసిందో. ఏమే లక్ష్మీ ఈవేళ పువ్వులన్నీ నేనే కోస్తాను. నా జడకు సరిపడినన్ని పువ్వులు పెట్టుకుని మిగిలితే నీ కిస్తాను" అంది లక్ష్మితో సుశీల.

"వో తాయిలంగారేమో వాళ్ల నాన్నగారు వెయ్యి మల్లిమొగ్గలు తెచ్చినా పెట్టుకోకుండా మా యింటో మల్లిమొగ్గలన్నీ పట్టుకుపోతారట. ఈవేళ పందిరి మీద మల్లిమొగ్గలు పట్టుకుపోతారట. రేపే మల్లి మొగ్గలాంటి మా అన్నయ్యనే పట్టుకుపోతారట" అని పకపక నవ్వింది లక్ష్మి.

"ఫోవే .... అస్తమానం అదే వేళాకోళమా."

"కాకపోతే ఏమిటే .... ఇప్పటికి నాలుగు రోజులనుంచీ వచ్చి మల్లిమొగ్గలు కోసుకెళ్లవే అంటే గడపదాటి రానిదానివి—ఈవేళ అన్నయ్య వస్తున్నాడని తెలిసి వాడు వచ్చేదాకా ఎలాగో కాలక్షేపం చెయ్యాలని ...." అంటూండగా ఆటే వచ్చిన తల్లివంక తిరిగి—

"అమ్మా చూశావే నీ కోడలు. అప్పుడే ఈ మల్లిపందిరి తన దంటూన్నదీ" అని కోపాన్ని అభినయించింది లక్ష్మి.

"పోనీలేవమ్మా. అన్నయ్యకు మల్లిమొగ్గ లిష్టం కదా" అని నవ్వుతూ వెళ్లిపోయిం దావిడ.

"అత్తగారినికూడా బుట్టలో పెట్టేశావే అప్పుడే .... సరే కోసుకో" అని కనకాంబరం వైపు నడిచింది లక్ష్మి.

సుశీల ఏదో పాడుకుంటూ మల్లిమొగ్గలు కోస్తూన్నది.

ఆకు అలికిడయితే అతను వస్తున్నాడేమో అని తిరిగి చూడడం—నిరాశ పడడం.

విగెనుత్తి చూడడం మానేసి కోస్తూనే ఉన్నది.

*   *   *

"ఏమే మీ అన్నయ్య నా గురించి ఏం చెబుతూం టాడే" అని కొంచెం లక్ష్మి దగ్గరగా నడిచి అడిగేవేళకు సుబ్బారావు ఆమె వెనకాల ఉన్న విషయం ఆమెకు తెలీదు.

లక్ష్మి అన్నగారిని చూసి నవ్వబోయి వెను దిరిగి—

"నీలాంటి పిల్లను పెళ్లి చేసుకోడట" అంది.

"ఫోవే .... అస్తమానం పెళ్లి పెళ్లి .... " అని చిరాగ్గా వెనుదిరగడంలో సుబ్బారావు గుండెలకు ఆమె తల అతుక్కుపోయింది.

సుబ్బారావు ఉలిక్కిపడ్డవాడిలా ఆమెను దగ్గరగా తీసుకుని వదిలేశాడు.

సిగ్గుతో ములిగిపోయి తల యెత్తలేక కదలలేక క్షణం నిలబడి వెనుదిరిగి లక్ష్మి చూడనందుకు సంతోషించి మల్లిపందిరివారకు నడిచేసింది.

లక్ష్మి వెనుదిరగకుండానే—

"కోసుకోవడం అయితే ఇంక వెళ్లవచ్చు వదిన గారు" అని పొంగి వచ్చే నవ్వు నాపుకొందుకు పైట కండువా ఉండచుట్టి నోట్లో కుక్కుకుంది.

"చెప్పక్కర్లేదు" సుబ్బారావువైపు దోరగా చూసి కోపంగా జవాబిచ్చింది లక్ష్మి.

"సరే" అని వెనుదిరిగి—

"అరెరే, అన్నయ్య వచ్చేశాడే .... వదినగారూ ... కాస్తంత కాళ్ళు కడుక్కునేందుకు నీళ్ళు, మంచి నీళ్ళూ, పడక కుర్చీ, విసనకర్ర .... " అని నవ్వేసింది.

అన్నీ చెయ్యాలనే అనిపించింది సుశీలకు—

కానీ —

"కావలిస్తే నువ్వు చేసుకో నే వెడుతున్నా" అంటూ తుర్రుమంది సుశీల.

*   *   *

నాన్నగారు ఆవూరు ఉద్యోగానికి వచ్చినప్పుడే ఆ ఇంట్లో దిగారు. అప్పటికి తనకు అయిదో ఏడు. అక్షరాభ్యాసం అయింది లగాయతు ఎదురింట్లో ఉన్న రాఘవయ్యగారిదగ్గరే చదువు. లక్ష్మి తన ఈడుది. రాఘవయ్యగారు సుమతీ శతకం, వేమన శతకం, దాశరథీ శతకం చదివిస్తూ

విషజ్వరంతో తండ్రి మంచం మీదనుండి లేవలేని స్థితిలో ఉన్నాడు. అతడు బార్లీ, పాలు తాగిన వస్తువులను సలసల మరుగుతున్న వేణ్ణీళ్లలోముంచితీస్తూంది తల్లి.

అబ్బాయి: (అయిదేళ్ళవాడు) అవెందుకమ్మా, అలా వేణ్ణీళ్ళలో ముంచి తీస్తున్నావ్?

తల్లి: మీ నాన్నకు విషజ్వరంగా. ఆయనలో వుండే విషక్రిములు ఆయన అంటుచేసిన వస్తువుల మీదకు ప్రాకుతాయి. అవి సరిగ్గా శుభ్రం చేయకపోతే మనలో కూడా ప్రవేశిస్తాయి. అందుచేత ఆ వస్తువులు సలసల మరుగుతున్న నీళ్ళలో ముంచితీస్తే ఆ క్రిములు చచ్చి వూరుకుంటాయి.

అబ్బాయి: అయితే మరి నాన్ననే ఏకంగా మరుగుతున్న నీళ్ళలో ముంచివేస్తే అన్ని క్రిములూ ఒకేసారి చస్తాయిగా?

—డి. వి. రమణమూర్తి (కలకత్తా-43)

మల్లెపందిరి

పెద్దబాలశిక్ష పూర్తిచేశారు. సంస్కృతం చెప్పమని నాన్న పట్టుపట్టారు. కానీ, రాఘవయ్యగారు అది ఈ రోజుల్లో అనవసరమని తనకూ, లక్ష్మికీ ఇంగ్లీషు చెప్పమని పెద్దకొడుకును నియమించారు. అప్పటికి సుబ్బారావు స్కూల్ ఫైనల్ లోకి వస్తున్నాడు. చదువుతో ప్రారంభమైంది చనువు. అప్పట్నుంచీ నాన్నగారు అన్నీ సుబ్బారావు నడిగి చేసేవారు తన విషయంలో.

అలా పెరుగుతూండగా—

మల్లెపందిరి దగ్గర మొదటిసారి ఆ సంఘటన జరిగింది. అందుకే ఆయనకు మల్లి మీద అంత మమకారం.

* * *

ఆ స్పర్శ ఈనాడు—ఇద్దరు పిల్లల తల్లి అయాక తలుచుకున్నా పులకింపజేస్తున్నది.

ఒకే ఒక్క మొగ్గ కోసి తలలో తురుముకున్నది.

కన్నులు ఒత్తుకున్నది.

ఈ వూరు ఉద్యోగానికి వచ్చేటప్పుడు ఆ మల్లి అంటు తొక్కించి తీసుకొచ్చారు. ఇక్కడి కొచ్చినప్పట్నుంచీ అది ప్రతి వసంతాన్నీ ఆ వసంతంగానే అందించి పులకరింపజేస్తున్నది.

ఈనాడు ....

ఉద్యోగం లేకపోతే ఈ ఇంట్లో ఉండనివ్వరు.

ఉద్యోగం లేనప్పుడు ఈ వూళ్లో మాత్రం దేనికి

నిజమే! ఎప్పట్నుంచో ఆమెకు కోరికగా ఉన్నది —రామారావుగారి వూరు పోయి వారి పాపనూ, దాని తమ్ముణ్ణీ చూడాలని ఆయన, ఆవిడ కూడా వచ్చి రెండురోజు లుండి వెడుతూ స్వాగతపత్రం ఇచ్చి వెళ్లారు—వచ్చి నెలరోజు లుండమని.

రేప తెల్లవారి బయలుదేరి అక్కడికి పోవడమే మంచిది. ఆయన వంటి స్నేహితు డెవడో దగ్గర లేకపోతే ఇప్పు డీయన మరీ జారిపోతారు—అనుకుంటూ వాకిట్లోకి వచ్చేసరికి రామారావుగారే గుమ్మంలో ప్రత్యక్షమయ్యారు. ఆ వెనకాలే సుబ్బారావూ ఉన్నాడు.

సుశీల చకచకా లోపలకు వెళ్లి పూజామందిరంలోని దేవివిగ్రహానికి నమస్కరించి, నవ్వుతూ మంచినీళ్ల గ్లాసులతో వాకిట్లోకి వచ్చి అందిస్తూ—

"అంతా కులాసాయేనాండీ" అంది పైట చెంగు నిండా కప్పుకు నిలబడి.

"కులాసాయేనమ్మా. వీడు చేసిన పని చూశావా. ఏదో ఇబ్బంది పడుతున్నాడని ఇక్కడ ఉద్యోగమిప్పిస్తే దానికి కాస్తా రాజీనామా ఇచ్చాడు" అని నవ్వి మంచినీళ్లు తాగి—

"సరేలే. నువ్వీపూట నాకు కూడా వంట చెయ్యి. రేపు ఉదయం బండిలో వీడూ, నేనూ వెడతాం. మా కాలేజీలోనే వీడికి .... " అన్నాడు, గడప దాటుతూ.

సుశీల మరోమాటు మనసులోనే నమస్కరించింది కులదేవతకు. ★

హరి వంశము

సాందీపని పర్వము—4

రేపు ఉపనయన మనగా నందుడు బృందావనమునుండి వచ్చెను. అతనితో నీలను గూడ తెచ్చెను. ఆ రోజున యశోద శ్రీ కృష్ణదేవుని తన యింటిలో పెండ్లికొడుకును చేసెను. శ్రీ కృష్ణునితోపాటు బలరామ ఉద్ధవ సాత్యకులను గూడ పెండ్లికొడుకులను చేసెను. నగరమునందలి ముత్తయిదువల నందరిని పేరంటమునకు పిలిచెను. రామకృష్ణులు తప్ప మరి యెవ్వరును నీలను ఎరిగినవారు లేరు. శ్రీ కృష్ణదేవుడు నీలను చూసి ఆశ్చర్యపడలేదు. ఆమె వచ్చును. నందుడు ఆమెను తీసుకొనివచ్చును. ఈ విషయము శ్రీ కృష్ణునకు తెలియును. అందువలన ఆయన ఆశ్చర్యపడలేదు. కాని నీలను చూడగా శ్రీ కృష్ణదేవునకు ఆశ్చర్యము వేసెను. ఆమె పూర్వమువలె లేదు. తాను బృందలో చూచిన నీలకు, ఈ నీలకు ఎక్కడను సంబంధము లేదు. ఆమె సౌందర్యము అప్పటి తీరు వేరు. ఇప్పటి తీరు వేరు. ఆమె ముఖములో మార్పు లేదు. శరీరములో వచ్చిన మార్పు లేదు ఆమె పూర్వమువలె లేదు. ఆ లేకపోవుట ఆమె ముఖమునందు, కన్నులయందు, శరీర విన్యాసమునయందు, నడచు పద్ధతియందు గోచరమవుచుండెను. ఆమె శ్రీ కృష్ణదేవుని చూచిన పూర్వము సిగ్గుపడెడిది ఇప్పుడు లేదు ఆమె పూర్వము శ్రీ కృష్ణదేవుని చూచి కన్నులలో శృంగారములుగా తళతళలు పోయెడిది ఇప్పుడు లేదు. పూర్వము ఆమె భీతహరిణేక్షణ ఇప్పుడు కాదు ఇప్పుడు ఆమె శాంత, స్తిమితలోచన పూర్వము ఆమె సెలయేరువలె నడిచెడిది. ఇప్పుడు అట్లా కాదు. ఇప్పుడు ఆమె గంగవలె గభీరమై కదలుచున్నది ఆమె పూర్వము మన్మథుని పూవు బాణములను పోలి ఉండెడిది. ఇప్పుడు శివుని నేత్రాగ్నివలె ప్రకాశిస్తున్నది. శ్రీ కృష్ణుడు బలరామునితో, ఉద్ధవ సాత్యకులతో రథము దిగగా ఆమె ఎదురు వచ్చెను. శ్రీ కృష్ణదేవుని "స్వామీ !" అని పల్కరించెను ఆయన మాటలాడలేదు మందహాసము చేసెను "నీలే ! నీవు రాముని ఎరుగుదువు వీరిని ఎరుగవు ఈయన ఉద్ధవులు మాకు అన్నగారు. ఈయన సాత్యకి 'నీకు మరిది" అనెను నీల నవ్వెను. "స్వామీ ! నేను వావి వరుసలు గల దాననా !" అనెను. వారి సంభాషణ తీరు ఉద్ధవునకు ఆశ్చర్యమును కలిగించెను సాత్యకికి ఏమియు అర్థము కాలేదు. అతడు ఆమెకు నమస్కరించెను ఉద్ధవుడు నీలను ఆశ్చర్య దృక్కుల, ఆనంద దృక్కుల చూచెను "తల్లీ ! నిన్ను గురించి అక్రూరులు చెప్పగా విన్నాను మీరు నాకు యిప్పుడు దర్శనము యిప్పించివారు. ఇది నా అదృష్టము" అనెను. నీల ప్రతి చెప్పలేదు అంతలో రోహిణియు, దేవకియు రథముపై నచ్చటకు వచ్చిరి రోహిణి నీల ఉన్న యెడకు పరుగున వచ్చెను దేవకి ఉన్నచోట నిలబడి ఆమెను చూచినది చూచినట్లే యుండెను "నీలే ! నీవు బృంద వదలి రావనుకొంటిని నందయ్య జయించినాడు" అన్నది రోహిణి. "తల్లీ ! మీరు అట్లు ఏల అనుకొనవలెను. నాకు బృందవమును, మధురము ఒక్కటియ స్వామి పాదములు ఎక్కడ మెట్టెను, అది యెల్ల నాకు బృందమే" అన్నది నీల

యశోదయు, నందుడును చూచుచు నిలబడిరి. వారికి ఏమి మాట్లాడవలయునో తోచుటలేదు వారికి ఈ సన్నివేశమే అట్లు లున్నది. నీల దేవకి ఉన్న యెడకు పోయినది. "తల్లీ ! మీరు నన్ను ఎరుగరు. నేను నీలను. స్వామి నన్ను మిథిలలో స్వయంవరములో గెల్చుకొనెను. అప్పుడు ఆయన ద్విజులు కారు. ఇప్పుడును కారు. రేపు ద్విజులయి పోయెదరు. నేను ఏమి యగుదును. ఏమియును కాను" దేవకికి ఆశ్చర్యమైనది. ఆమె ఎప్పుడు అట్టి మాటలు వినలేదు. అట్టి సౌందర్యవతిని చూడలేదు. ఆ సౌందర్యము ఏమి సౌందర్యము. ? ఇదమిత్థమని చెప్పరానిదిగా ఉన్నది. కైలాసశిఖరమువలె స్వచ్ఛమై ఉన్నది. దేవకి అనుకొన్నది. "ఈమె ముఖము విష్ణుచక్రమువలె ఉన్నది. ఈమె కనుబొమలు విష్ణు ధనుస్సును పోలి ఉన్నవి. ఈమె కన్నులు విష్ణుదేవుని మందహాసము గూడులు పట్టినట్లు లున్నవి. ఈమె సౌందర్యము విష్ణువు మహత్త్వమును పోలి యున్నది." నీల అన్నది : "తల్లీ ! నేను వైష్ణవ ద్రవ్యమును" అనినంతలో ఇద్దరి శరీరములు బిగ కౌగిలిలో పెనవేసుకుని పోయినవి. వారి ఒడళ్ళు వారికి తెలియలేదు. యశోదయు, రోహిణియు వారిని ఇంటిలోనికి తీసుకొని పోయిరి.

పేరటాండ్రు వచ్చు వేళకు వారికి ఒడళ్ళు తెలిసినవి ఆ వచ్చిన పేరటాండ్రలో కుబ్జ కూడ ఉన్నది శ్రీ కృష్ణుని చూచి ఆమె ముందు సిగ్గు పడినది. పిదప సిగ్గు వదిలినది శ్రీ కృష్ణునకు తలయంటి అనగా ఆమె ఎవ్వరిని మెసలనీయలేదు. రోహిణిని దరిసి "తల్లీ ! నేను సైరంధ్రిని. నేను స్వామికి తల యంటెదను. అలంకరించెదను" అన్నది. "కుబ్జ ! నాకు యిప్పుడు ఆ విషయములు తెలియవు. ఇది యశోద ఇల్లు. ఆమె ఉన్నది. నీవు ఉన్నావు నీవు నీలను ఎరుగుదువా ! నీలే ! ఇది కుబ్జ ! ఒకప్పుడు త్రివక్ర తండ్రి దాని వక్రతను మార్చినాడు." అన్నది నీల నవ్వింది. కుబ్జను దరిసి, నిదానించి చూసినది. చేతులతో దాని శరీరమును అంటి చూచినది. "కుబ్జ ! స్వామి భుజంగుడు" అన్నది కుబ్జ నవ్వింది "నీలే ! నేను పింగళను" అన్నది. నీల ముందర ఆశ్చర్యపడినది. తరువాత నవ్వినది. "అవును ! అవును ! నీవు పింగళవు. నేనును పింగళనే మా మిథిలలో పూర్వము ఒక పింగళ ఉండెడిదట. దాని వంటి వారము నీవును, నేనును" అన్నది. పేరంటాండ్రకు, వారి మాటలు అర్థము కాలేదు. అందువలన వారికి వారిని చూడగా ఆశ్చర్యమును, వారి మాటలు అర్థమైనవారికి, ఆ అర్థమునందలి గాంభీర్యమువలన ఆశ్చర్యమును కలిగినవి.

కుబ్జ శ్రీ కృష్ణదేవునకు తల అంటినది. నలుగు పెట్టినది. నీల నీళ్ళు తోడినది ఇరువురునూ ఆయనకు అభ్యంగన స్నానము చేయించినారు యశోద వచ్చి ఒడలు తుడిచినది. నీలకు అలంకారము చేయుటకు తెలియదు కుబ్జను చూచి "కుబ్జ ! చెల్లెల ! స్వామిని నీవు అలంకరించు. నీవు సైరంధ్రివి నేను కాను. నేను ఏమియు కాను" అన్నది. కుబ్జకు సంతోషమైనది. కుబ్జ శ్రీ కృష్ణ దేవుని అంగరాగములతో పూజించినది. ముఖమున కస్తూరి తిలకమును దిద్దినది సర్వాంగములయందును హరిచందన కలపమును అలదినది. కంఠమునందు ముక్తావళిని వేసినది. నాసాగ్రమున నవమువుక్తికము నుంచినది. కరములకు కంకణములను తొడిగినది. ఆమె చేయు ఆ అలంకారములను చూచి నీల ఆనందపడినది. దేవకియు, రోహిణియు, యశోదయు, తక్కిన పేరటాండ్రును ఆనందమును పొందినారు

హారీత శివశర్మ

హరి వంశము

బలరామునకు, ఉద్ధవునకు, సాత్యకికి గూడ తలయంటు లైనవి. అలంకారములు అయినవి. నందుడు వారిచేత, శ్రీ కృష్ణునిచేత నూతన పరిధానములు ధరింపజేసినాడు. దేవకియు, యశోదయు, రోహిణియు వడక పెండ్లికొడుకులను పీటలమీద కూర్చుండబెట్టి, పసుపు కొట్టినారు. ముత్తయిదువలు పాటలు పాడినారు. కుబ్జ అన్నది. అక్కా ! నీల ! నీవు ఒక్క పాట పాడరాదా ?

నీల : నాకు పాటలు రావు


రోహిణి : నీకు పాటలు రాకపోవడ మేమిటే ! నీవు ఆ మాట అంటే తండ్రికి కోపం వస్తుంది.

కృష్ణుడు గల్లున నవ్వినాడు. "రోహిణి అమ్మగారు ! దాని పాటకు, వా కోపమునకు సంబంధ మేమిటి ? మీకు తెలియదు గాని నీల సన్యాసిని యగుచున్నది "

నీల అప్పుడు శ్రీ కృష్ణదేవుని చూచినది. ఆ కన్నులలో, ఏమి ఉన్నది ? ఆ చూపులలో ఏమి ఉన్నది ? శ్రీ కృష్ణదేవుడు మరల గల్లున నవ్వినాడు. నీలే ! నీవు ధర్మములు లేనిదానవు. సర్వ ధర్మములను పరిత్యజించుచున్న దానవు. నాయందు శరణమును పొందుచున్న దానవు మరి నీవు ఎవ్వరుతకవు ?"

నీల అంతలో విచిత్రమైన స్థితిలో పడిపోయినది. అది తాదాత్మ్యము కాదు. కాకపోనూ లేదు. ఆ స్థితిలో శ్రీ కృష్ణుని వేణువువలె దాని కంఠముమండి మధురమైన నాదము పుట్టినది. శ్రీ కృష్ణదేవుని వేణునాదమునుపోలి ఆ నాదము దివ్యముగా నున్నది. అంతలో నీల పాడినది.

"నీవు యశోద బిడ్డడవె
నీరజనేత్ర ! సమస్త జంతు చే
తో విదితాత్మ వీశుడవు
తొల్లి విరించి దలంచి లోక ర
క్షావిధ మాచరింపుమని
సన్నుతి సేయగ సత్కులంబునన్
భూ వలయంబు గావ నిట
పుట్టితి గాదె మనోహరాకృతిన్.
నీవు జనించిన కతమున
నో వల్లభ లక్ష్మి మంద నొప్పె నధికమై
నీ వెంటనె ప్రాణము లిడి
నీ వా రరసెదరు చూపు నీ రూపంబున్.
ఘనలక్ష్మీ యుతమై వినన్ శుభదమై
కామాది విధ్వంసియై
సనకాదిస్తుతమై నిరంతర తపస్సంతప్త
పున్నాగ జీవనమై యుప్పెడు నీ కథామృతము
ద్రావం కల్గునే భూరిదాన నిరూఢత్వము లేనివారలకు
మానారీమనోనాయకా.
హృదయేశ్వర మా హృదయము
మృదుతరముగ జేసి తొల్లి మిక్కిలి కడ నీ
హృదయము కఠినము జేసెను
మదీయ భాగ్య మిట్టి మందము గలదే.



నీలి కన్నులవెంట బాష్పములు కురిసినవి. వచ్చిన పేరటాండ్రకు దాని ఆ భక్తి అద్భుత మనిపించినది. వారు గూడ అప్పుడు దానికి వలెనే తదాత్మ్య భావమును పొందిరి. కుబ్జ సంగతి సరే. దానికి ఒడలే తెలియవు. నీల తిరిగి పాడుట మొదలుపెట్టినది.

నీ పాదకమలమ్ము నెమ్మి డగ్గరి గాని
తరలిపోవంగ పాదములు రావు
నీ కరాబ్జంబులు నెరినంటితివ గాని
తక్కిన పనికి హస్తములు సారవు
నీవాగమృతధార నిండ గ్రోలగ గాని
చెవు లన్యభాషల సేరి వినవు
నీ సుందరాకృతి నియతి చూడగ గాని
చూడ వన్యంబుల చూడ్కి కవలు
నిన్నుగాని పలుక నేరవు మా జిహ్వ
లొల్ల వనుచు పలుక నోడవీవు
మా మనంబు లెల్ల మరిపించి దొంగిలి
లేమి సేయువార మింక కృష్ణ!

అక్కడ అప్పుడు ప్రతి స్త్రీయు నీల యెట్లుల భావించినదో, అట్లు లనే భావించినది. ప్రతి స్త్రీయు ఎవ్వరికి వారికి అది తన మనస్సులో ఇట్లు లను కొన్నది ఓయి శ్రీకృష్ణ! నీ చరణారవిందములు సిరికి ఉదార చిహ్నములు చేస్తున్నవి. ఆ పాదములనో సరసిజనేత్ర! ఎట్టకేలకు చేరినాము. మా తపము సంపదవలన చేరినాము. ఇప్పుడు మా మనస్సులు నిన్నునుండి మరలిపొమ్మంటే పోవు మేమును నిన్ను వదలి మరలిపొమ్మంటే పోలేము మా మగల మాటలకు ఒల్లలేము. పద్మగంధములను మరగిన తేటులవంటి వాళ్లమైనాము ఇక ఇప్పుడు అన్యకుసుముల చేరలేము."

నీల మరల పాడినది.

అమరుల గాచిన హరిక్రియ
కమలేక్షణ నీవు నేడు కరుణ నభయహ
స్త్రము మాయురముల శిరముల
బ్రమదంబున నిడుము మూర్ఛ పాల్పడకుండన్.

నీలకు మైమరపు కల్గినది. ఆమె పారవశ్యమును పొందుతున్నది తక్కినవారి స్థితియు నట్లే యున్నది. ఆ పారవశ్యములో నీల తిరిగి ఇట్లు పాడినది.

జగదీశ! యోగేశ! సర్వ భూతాధార!
సకల సంపూర్ణ! ఈశ్వర! మహాత్మ!
కాష్ఠగత జ్యోతి కైవడి నిఖిల భూ
తములందు నొకడవై తనరు దేవు
సద్గుణుడవు, గుహాశయుడవు, సాక్షివి
నీయంత వాడవై నీవు మాయ



చిత్రకారుడు: కె. త్రివిక్రమరావు (బందరు)

గూడి కల్పింతువు గుణముల, వానిచే
బుట్టించి రక్షించి పొలియజేయు
దీ ప్రపంచ మెల్ల నిట్టి నీ విప్పుడు
రాజమూర్తు లయిన రాక్షసులను
సంహరించి భూమి చక్రంబు రక్షింప
నవతరించి నాడవయ్య కృష్ణ.

నీల మూర్ఛకూరినది. రోహిణి ఆమెను ఒడిలో పండుకోబెట్టుకొన్నది. శ్రీకృష్ణదేవుడు పీటలమీదనుండి లేచి నీల యున్న ఎడకు పోయి "నీలే!" అనినాడు. నీల కన్నులు తెరచినది. "స్వామి!" అని లేవబోయినది.

రోహిణి అన్నది: తండ్రి! నీవు నీలను ఏమి చేసెదవు. ఇది ఏమగు చున్నది.

శ్రీకృష్ణదేవుడు మందహాసము చేసినాడు.

నీల అన్నది: "తల్లీ!" నన్ను నేను చూచుకోగలను.

ఎవ్వరును మాటలాడలేదు. కుబ్జ మాత్రము తను కూర్చున్న చోటనే యుండి నీలను, శ్రీ కృష్ణ దేవుని మనస్సులో నిల్పుకొని నమస్కారము చేసినది. అది అనుకొన్నది: "ఇది అక్కగారి ధైర్యము. నేను అట్లు అనగలనా!"



మాటల్లో మంచితనం

మాటకు మాట తెగులు అంటారు. ప్రాణం అయినా విడిచి పెట్టడం తేలికే. మాట పడడం మట్టుకు కాదు! ఆ మాట కోసమే సమస్తమూ ధారపోయడానికి ఆలోచించరు; వెనుదీయరు. అన్నిటిని మరిపింపజేసేది, మురిపింపజేసేదీ మంచిమాట. మనిషికి అంతకుమించిన ప్రతిఫల మేమీలేదు. మాటకు ఉన్న విలువ అంతటిది. కనుకనే మాటకు ముందు ఆలోచన ముఖ్యం. ఏమంటే మాట వెనుకకు తీసుకొనడం మాత్రం సాధ్యం కాదు.

ఈమధ్య బెజవాడ ఒక ఇంటర్వ్యూకు వెళ్లే ...ందర్భంలో ట్రయినులో ఒకామె కలిసింది. మాట ...ందర్భంలో తెలిసింది ఆమె ఒక హైస్కూల్ ...హెడ్‌మిస్ట్రెస్ అట. ఆమె మాట్లాడుతూఉంటే ... కంపార్టుమెంటులో ఉన్నవా రందరూ నాగస్వరానికి ...ములు తలూపినట్లు నిశ్శబ్దంగా వింటూన్నారు. ఆమె జీవితానుభవాలు ఒక్కటిగా ...బుతూవుంటే అచ్చట ఉన్న మే మందరం ఆశ్చర్య...యాం. ముఖ్యంగా ఆమె మాటల్లోని మాధుర్యం, ...తుర్యం ఇవన్నీ చూస్తూఉంటే భగవంతుడు ...మెకు అంతటి శక్తిని ఎలా యిచ్చాడా అని ...పించింది.

గంటలకొద్దీ ఆమె మాట్లాడినా ఎవరికీ విసుగ్గది పుట్టలేదు సరిగదా ఇంకా మాట్లాడితే ...వుండు ననిపించింది. ఆమె మాట్లాడుతూ...ంటే విజయనగరంనుండి బయలుదేరిన నాకు ...వాడ ఎప్పుడు వచ్చిందో కూడా తెలీలేదు.

కొందరు మాట్లాడుతూవుంటే వినాలని ...స్తుంది. మరికొందరు మాట్లాడుతూఉంటే ...త వేగిరం వెళ్లిపోతారురా బాబూ అనిపిస్తుంది. ఇలాగే మా ఇంటిప్రక్క ఒకాయన ఉన్నాడు. ...వారేటప్పటికి మా యింటికి వచ్చి మా నాన్న...తో మాట్లాడుతూ కూర్చుంటాడు. వంటింట్లో ...వాళ్ల సంగతి మొదలు ప్రపంచంలోని రాజ...యాల వరకు అన్నీ అతనికే కావాలి. ఇంక అతను ...ట్లాడే మాటల్లో ఒక సబబు, సందర్భం ...నా ఉంటుందేమో అంటే అలాంటిదేమీ ఉండదు. అతని సోది వినలేక, వెళ్లిపొమ్మని చెప్పడానికి మొగమాటంచేత మా నాన్నగారు పడే బాధ చూస్తూంటే మాకు నవ్వు వస్తూ ఉంటుంది.

మాట్లాడడం కూడా ఒక కళే. కొందరు ఎదుటివాళ్ల మనస్సుకు నొప్పి కలిగించకుండా

ఏ. సత్యవతీదేవి

సున్నితంగా మాట్లాడుతారు. మరికొంద రున్నారంటే వాళ్ళు మంచి చెబుతున్నా సరే, చెప్పే పద్ధతి చూస్తే మనకు వినాలనిపించదు. మాటల చాతుర్యం ఉంటే ఎలాంటివారినైనా లొంగదీసుకోవచ్చు.

ఒకమాటు నేను రాజమండ్రి వెళుతూవుంటే వాల్తేరు స్టేషనులో ఒక చిన్న కుర్రాడు ఎక్కేడు. ఆ అబ్బాయి చేతిలో రకరకాల ప్లాస్టిక్ బొమ్మలున్నాయి. అమ్మకానికి పట్టుకువచ్చాడు. అందరినీ కొనమని అడుగుతున్నాడు. అప్పటికి ఆ కంపార్టుమెంటులో బొమ్మలకోసం ఏడ్చే పిల్ల లెవరూ లేకపోవటంచేత ఎవరి మట్టుకు వాళ్లే మా కక్కర్లేదంటే మా కక్కర్లే దన్నారు. దాంతో ఆ అబ్బాయి ఆ బొమ్మల తయారీకి తా మెంత కష్టపడ్డారో, ఆ బొమ్మల విశిష్టత ఇవన్నీ చెబుతూఉంటే ఆ మాటల ఆకర్షణకు లొంగిపోయి అందరూ ఒక్కొక్క బొమ్మ కొనివేస్తే ఆ అబ్బాయి తెచ్చిన సరకంతా మా కంపార్టుమెంటులోనే చెల్లిపోయింది. అచ్చటనే ఉన్న నాకు ఆ సమయంలో నిజంగా ఎంత ఆశ్చర్యం వేసిందో చెప్పలేను. కుర్రవాడు చూస్తే నిండా పధ్నాలుగేండ్లయినా లేవు. మాటల తీరు చూస్తే ఏ అరవై ఏండ్లవారూ పనికిరారు. అంత చక్కగా మాట్లాడుతున్నాడు.

మాటల సౌమ్యం తెలీకపోతే చాలా కష్టం. మా అక్కయ్య అత్తగారు ఉందంటే తెల్లవారి లేచినది మొదలు మళ్లీ రాత్రి పడుకోబోయే వరకూ ఆ పని చెయ్యలేదని, ఈ పని చెయ్యలేదని సాధిస్తూనే ఉంటుంది. మాటల్లో కొంచెంకూడా మృదుత్వం లేదు. పైగా ఏపనైనా ఎవరినైనా చెయ్యమని చెప్పేటందుకు ముందు తిట్లతోనే ప్రారంభిస్తుంది. ఆ ఇంట్లో ఒక్క పనిమనిషి

సరళ సలహా


బొద్దుగా ఉండే స్త్రీ పురుషులను చూచి చాలామంది అసహ్యించుకొంటారని మేడూరునుంచి ఒక సోదరి వ్రాశారు. అలాంటివారు సన్నపడాలని కోరుకొంటారని సన్నపడడానికి ఏమేమి చేయాలో తెలియపరచమని ఆ సోదరి కోరినారు.

కోరుకొన్నంతమాత్రాన ఎవరూ బొద్దుగా ఉండలేరు. అస్తిపంజరాలవంటి మానవులూ అంతే. బొద్దుగా ఉండడమే అయినా కల్యంలా ఉండడమే అయినా వారివారి శరీర తత్వంమీద ఆధారపడి ఉంటుంది

స్వభావతః సన్నపాటివారు కోపిష్టులు. వారికి అసహనమూ అధికమే. అలాంటి వారితో జీవితాంతమూ కలిసి ఉండడం బాధాకరం ఈ సత్యం పలువురి అనుభవంలోనికి వచ్చే ఉంటుంది.

బొద్దుగావుండేవారు సహజంగా చాలా సౌమ్యులు నిదానం సహనం అధికం. జీవితంలోని కష్టసుఖాలు సమానంగా అనుభవించగల వారు తమ జీవితం ఆనందదాయకంగా చేసుకొని ఆ ఆనందం ఇతరులకూ పంచగలవారు.

అయినప్పుడు ఇతరుల మేళ్ళ్యానికి చింతించడంకాని సన్నపడాలని కోరుకొనడం కాని అనవసరం కాదా?



కూడా ఒక నెళ్ళాళ్లపాటు కుదురుగా ఉండదు. ప్రతిదానికి సాధిస్తూ ఉంటే ఎవరు మాత్రం చేస్తారు ? అక్కడికీ మా బావగారు చెబుతూనే ఉంటారు "అమ్మా నువ్వు కొంచెం మంచిగా మాట్లాడడం నేర్చుకొంటేనే గాని లాభంలే"దని. అయినా ఆమె ధోరణి ఆమెదే.

ఇదే మా పొరుగింటి జానకి అత్తగారు ఉందంటే చక్కగా ఒక దగ్గర కూర్చొని "అమ్మా జానకీ చూడమ్మా ఈ వంకాయకూర నీ చేత్తో వండితేనే బాగుంటుంది. అదేమిటో ఖర్మ, ఈ అన్నం నా చేత్తో సరిగ్గా ఉడకనే ఉడకదు. ఏమిటో భగవంతుడు అమృతాన్నంతటినీ నీ చేతుల్లోనే పెట్టాడు. ఇంతకీ నువ్వు మా ఇంటికి కోడలుగా రావటం మా అదృష్టం" అంటూ ప్రారంభించే టప్పటికి ఆ కోడలు మారు మాట్లాడకుండా వంటంతా చేసిపెడుతుంది. అలా అని పొగడ్తలకు పొంగిపోయే రకం కాదు. మా జానకి. ఆ మాటలు చెప్పే తీరు ఎదుటివాళ్లను మారు పలక్కుండా చేస్తుంది.

"మంచిచేత ఏపనైనా ఇట్టే చేయించుకోవచ్చు. అందుకే మంచి చేత విషాన్ని తాగించవచ్చు కాని, చెడ్డచేత అమృతాన్ని కూడా తాగించలేం" అంటారు పెద్దలు. చెప్పేవిధంగా చెబితే ఏపనైనా, ఎవరైనా చేస్తారు. కాని ప్రతిదానికి సాధిస్తూ ఉంటే చేసే వాళ్లకు కూడా చెయ్యాలనిపించదు.

చిన్నపిల్లలకు సహితం ఏదైనా ఒక పని వద్దని చెప్పేటందుకు ముందు మంచిమాట లాడాలి. లేకపోతే మనమా పని వాళ్లను చెయ్యవద్దని ఎంత కొట్టి, తిట్టినా వాళ్లా పని మానరు. పైగా బాగా మొండికెత్తిపోతారు. మా అక్కయ్య కొడుకు రఘును చూస్తే నా కాశ్చర్యం వేస్తుంది. ఏదైనా అల్లరిపనులు చేస్తున్నప్పుడు "ఎందుకురా రఘూ అలా చేస్తావు ? మీ అమ్మ చూసిందంటే తిడుతుంది" అని నేనంటే "మా అమ్మ కలవాటేలే పిన్నీ. ప్రతి దానికీ మమ్మల్ని తిడుతూనే ఉంటుంది. నోరు, చెయ్యి నొప్పి పుడితే తనే వూరుకుంటుందిలే" అంటాడా ఎనిమిదేళ్లవాడు. పిల్లలు మొండికెత్తి పోవడానికి ఎనభైపాళ్ళు తల్లిదండ్రులే కారణం అని రూఢిగా చెప్పవచ్చు.

ఇంకోరకం వాళ్లు తామేదో పెద్ద హాస్య గాళ్లం అనుకొని చాలా మోటుగా మాట్లాడుతూ ఉంటారు. కాని వినేవాళ్లకు చాలా అసహ్యంగా ఉంటుంది. హాస్యానికేనా మితి ఉంటుంది. సున్నితంగా, ఎదుటివాళ్ల మనస్సు నొవ్వకుండా ఆహ్లాదాన్ని కలిగించేదే హాస్య మనిపించుకొంటుంది.

మాటల చాతుర్యం ఉంటే ఎప్పటకు వెళ్లినా గౌరవం లభిస్తుంది. ఏ పనినైనా అవలీలగా సాధించుకోవచ్చు. ఈ చాతుర్యం మొదటినుంచీ అబ్బకపోయినా, నాలుగు ఊళ్ళు తిరుగుతూ ఉంటే అయినా అలవడుతుంది. సమయోచితంగా మాట్లాడడం, యుక్తియుక్తంగా మాట్లాడటం ఇవన్నీ అందరికీ పుట్టుకతోనే రావు.

కొందరికి కోపం వచ్చిందంటే ఒళ్ళు తెలీకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడి తమ కోపాన్నంతా ప్రదర్శిస్తారు. కాని ఆ మాటలు ఎదుటివాళ్ల నెంత బాధ పెడతాయో ఆలోచించరు. ఏదైనా ఒక మంచిమాట గాని, చెడ్డమాట గాని మాట్లాడే ముందు ఎంతో ఆలోచించి మాట్లాడడం అవసరం. మనం చెప్పేమాట ఎదుటివాళ్లపై ఎలా పనిచేస్తుందో ముందు ఆలోచించుకోవాలి. ఎదుటివాళ్ల హృదయాలకు హత్తుకొనేలాగ మాట్లాడ్డంలోనే ఉంది నేర్పంతా. ఈ నేర్పే ఉన్ననాడుమనం సాధించలేని పని లేదీ ప్రపంచంలో. ★

ప్లాస్టిక్ వైర్ తో పువ్వులు


ఆర్. ప్రభావతీమూర్తి

ఈ మధ్య ఎక్కడ చూచినా ఇవే కనపడుతున్నాయి. ఏపిల్ల జడలో చూచినా ఎవరింటి వాజ్ లో చూచినా ఈ పువ్వులే కనిపిస్తున్నవి. నిజానికి ప్రకృతి మనకు ప్రసాదించే సుగంధభరితములైన పుష్పాల ముందు ఈ ప్లాస్టిక్‌వి గాని, పేపరువి గాని, గుడ్డవి గాని మరే ఇతర కృత్రిమపుష్పాలైనా దిగదుడుపే. తలలో పెట్టుకోటాని కయితే ఓ బేడ పెట్టి ఏ కదంబమాలో కొని పెట్టుకోవచ్చు కాని వాజ్ లోకి కాడలతోబాటు పూలు అందరికీ అందుబాటులో వుండవు. కాబట్టి ఇటువంటి వాటితో 'మన ఇంట్లోనూ ఓ ఫ్లవర్ వాజ్ ' పెట్టుకున్నామనే తృప్తి ఉంటుంది. ఏమంటారు ? ఇప్పుడు ఇవి ఫ్యాషను కూడా.

ఇక్కడ ప్లాస్టిక్ వైర్‌తో చేసే పువ్వులు రెండు రకాలు యిస్తున్నాను. ఇవి రెండూ రోజా పువ్వులే. కాని ఆకారంలో కొంచెం తేడా. వీటికి ఆరు గజాల వైరయితే రూపాయిబిళ్ల వ్యాసంతో పూలు వస్తాయి. ఇంకా పెద్దసైజు పువ్వులు కావాలనుకునేవారు ఇంకో మూడు, నాలుగు గజాలు ఎక్కువగా తెచ్చుకొంటే సరి. వైరు మొత్తం ఏకాండంగా ఉండాలి. అంటే తుంపులు తుంపులుగా ఉండి మధ్య మధ్య ముడులు పెట్టకూడదు.

దీనికి కావలసిన సామానులు ·—వైరూ, ప్లాస్టిక్ రింగ్స్ (అది దొరకని పక్షంలో ఎంబ్రాయిడరీ ఫ్రేము లోపలి చట్రం అయినా ఫరవాలేదు) ఒక పిన్నూ చాలు

చేసే విధానం —పూలకు మనకు నచ్చిన రంగులు ఎన్నుకోవచ్చు కాని పూలకాడలకు ఆకులకూ మాత్రం ఆకుపచ్చ వైరు ఉపయోగిస్తే చూడటానికి బాగా ఉంటుంది. ఇప్పుడు ఫ్రేము లోపలి చట్రం తీసుకుని దానికి ఒకే సైజులో మూడు లేక నాలుగు వైర్లు (అంటే ఫ్రేము వ్యాసానికి రెండు అంగుళాలు ఎక్కువగా) ఆకుపచ్చవి తీసుకుని ఫ్రేముకు ఆరు వైపులా ముడులు వేయాలి. అంటే పద్మం ముగ్గుకు వేసే గీతలు లాగా వస్తుందన్నమాట మధ్య వైర్లు బిగువుగా ఉండాలి. వేళ్లాడుతూ వదులుగా ఉంటే పూలు బాగా రావు ఇక ఇప్పుడు అన్ని దారాలనూ కలుపుతూ మధ్యలో, మనం పువ్వు అల్లబోయే వైరుతో ముడులు వేయాలి. ముడివేసే ముందు ఓ రెండంగుళాల వైరు వదిలి గనక ముడివేశామంటే ముడి వీడిపోకుండా ఉంటుంది. ఇప్పుడు ఆ ముడి వేసిన వైరు తెంపకుండా ఆ ఆరు వైర్లకూ ఈ ఉండ చేత్తో పట్టుకుని విడివిడిగా ఒక్కో ఆకుపచ్చ వైరుకూ చుట్టుకుంటూ రావాలి ఇట్లా ఆరు వైర్లకూ ఒకసారి చుట్టుకుంటూ వచ్చామంటే ఒక రౌండు అయిందన్నమాట. ఇట్లా అల్లుతున్నప్పుడు ఎడంచేత్తో వాటిని మధ్యకు కుదిస్తూ అల్లాలి. ఇట్లా పూర్తిగా అల్లేశాక సాలెగూడులాగా కనిపిస్తుంది. చివర వైరంతా అయిపోయాక ఓ రెండంగుళాలు ఉందనగా ఒక ఆకుపచ్చ వైరుతో దీన్ని ముడిపెట్టేయాలి ఇప్పుడు అల్లటం పూర్తయిందన్నమాట. తరువాత ఫ్రేముకు బిగిస్తూ వేసిన ఆరు మూలల ముడ్లను మెల్లిగా తెగకుండా పిన్నుతో విప్పుకోవాలి.




ముడులు పెట్టినప్పుడు.

ఇంతవరకూ రెండు రకాల రోజా పూలకూ ఒకేపద్ధతి. ఇకఇప్పుడు ఆరు మూలల ఆకుపచ్చవైర్లూ వెనుకవైపుకు వంచిమొదలుపెట్టేటప్పుడు ఉంచిన వైరుతో కలిపి పట్టుకోవాలి. చివర మిగలగా ముడిపెట్టి వదిలిన రెండు అంగుళాల వైరుతో ఈ అన్ని వైర్లనూ కలిపి ముడిపెట్టాలి అంటే పూవు కాడలాగా క్రిందివైపు వస్తుంది. అర్థమయిందికదూ ! ఇదొక రకం రోజా (నాలుగవ బొమ్మలో లాగా)


ఇక రెండోరకం రోజాపువ్వుకు ఆరుమూలలూవిప్పిన ఆకుపచ్చని వైర్లనూ వెనుకవైపు మధ్య

(2.)



అల్లటం అయినాక.


(3)




ఫ్రేము నుంచి విప్పినాక

నుంచి పైపైవు మధ్యలోకి వచ్చేటట్లుగా విడి విడిగా ఒక్కో వైరూ గుచ్చుకొని అన్నీ గుచ్చి అయాక ఈ వైపు నుంచి అన్నిటినీ సమానంగా లాగుకోవాలి. పువ్వు గుండ్రంగా వచ్చిందీ లేనిదీ చూచుకుంటూ కొంచెం గట్టిగానే లాగుకోవాలి వైర్లను. (మరీ గట్టిగా లాగితే పునుక్కున తెగి


(4)




(5.)



పూరుకుంటుంది) పువ్వు గుండ్రంగా వచ్చిం దను కున్నాక ఒక వైరుతో మిగతా అన్నీ కలిపి పెట్టి ముడివేయండి. ఇప్పుడు పువ్వులు వేయటం అయిందన్నమాట.



2.



ఆకులు :—వీటికి సన్నటి ఇనప వైరూ, ఆకు పచ్చటి ప్లాస్టిక్ వైరూ కావాలి.

ఇనప వైరుతో ఆకులాగా వంచుకొని ఆకుమధ్య ఈ నెలాగామరో వైరును కలుపుతూ దాన్నేకాడకింద లాక్కోవాలి. ఇప్పుడుఆకుపచ్చ వైరుతో ఆ మూడు తంతులకూ అటూ యిటూమళ్లించు కుంటూ చాప అల్లికగాలా అల్లుకుంటూ వచ్చిచివర సన్నగా ముడివేయాలి. ఇది చాలాతేలిక. చేసి చూడండి.

ఇట్లా ఓ పాతిక పూలూ ఓ పాతిక ముప్ఫ యిఆకులూ చేసివాజ్‌లోఅమర్చుకుంటే చూడటా నికి చాలా బావుంటుంది. కావాలనుకుంటే పూలకు కాడ మధ్యగామరో ఇనప తీగను జాయింట్ చేసుకోవచ్చు.

మరోమాట :—మరీ చిన్న పువ్వులు ఇష్టపడే వారు చేతులకు తొడుక్కునే గాజుకు వేసి చేసుకో వచ్చు. ఈ పూలు రెండున్నర అంగుళాల గాజులో చేస్తే చిల్లికాని వ్యాసంలో వస్తాయి. ఇవి కూడా చూడ ముచ్చటగా ఉంటాయి. వైరు ఎంత సైన్‌గా ఉంటే పువ్వు అంత బాగా వస్తుంది.

పా క శా ల

"మూంతా"

ఇది గుజరాతీ పిండివంట.

కావలసిన సరకులు :—

1. సెనగపిండి ఒక కప్పు
2. చక్కెర 2 కప్పులు
3. నెయ్యి $1\frac{1}{2}$ కప్పు
4. ఒక జాజికాయ.
5. ఏలక్కాయలు 10

చేసే విధానము :—కళాయిలో $\frac{1}{2}$ కప్పు నెయ్యి పోసి సెనగ పిండిని కమ్మని వాసన వచ్చేవరకు వేయించాలి. ఒక పళ్లెంలోకి తీసి ఒక పక్కన పెట్టు కోవాలి. రెండు కప్పుల చక్కెర కళాయిలో వేసి ఒక కప్పు నీళ్లు పోసి తీగపాకం రానిచ్చి వేసి ఉంచుకున్న సెనగపిండి పాకంలో పోసి బాగా కలియ బెట్టి మిగిలిన కప్పు నెయ్యి పోసి అంతా కలియ బెట్టి దించి ఒక స్టీలు పళ్లెంలో, పళ్లెమునకు కొంచెం నెయ్యి రాసి కళాయిలో నుండి పళ్లెంలో పోసెయ్యాలి. జాజికాయను అడకత్తెరతో సన్నగా పచ్చి వక్క తరిగినట్లు తరిగి పైన జల్లాలి ఏల క్కాయలు పొడిచేసి కళాయిలో ఉండగానే వేసి కలియబెట్టాలి. కావాలనుకొన్నవారు, జీడిపప్పు, బాదంపప్పు కూడా సన్నగా ముక్కలు తరిగి పైన చల్లుకోవచ్చు. చాలా బాగుంటుంది. చేయుట కూడ సులభమే.

కె. నిర్మల

(హిందూపురం)

* * *


కొత్త రకం టీ

ఈ కొత్త రకం టీ తయారుచేయడానికి కావలి సిన సరకులు :— లవంగాలు, ఏలకులు, దాల్చిన చెక్క, మిరియాలు. ఇవి ఒక్కొక్కటి పావలా చొప్పున, సొంఠి ఒక అణాది.

ఇవి ఐదూ రోట్లో దంచి, జల్లించాలి, పిండి జల్లెడతో. ఈ గుండను, ఒక సీసాలో పోసికొని ఉంచుకోవాలి. ఒక కప్పు నీళ్లలో, ఒక కప్పు పాలు, టీ పొడుం, పంచదార లేక బెల్లం, ఈ గుండ ఉన్నది కదా ! అందులోంచి ఒక చిటికెడు వేసి మరిగిన తర్వాత వడిగట్టి, త్రాగాలి. ప్రతిరోజూ త్రాగేవారు 'టీ' ఈవిధంగా కాచుకుని త్రాగితే చాలా ఆరోగ్యం. రొంపగా ఉన్నప్పుడు, కప్పు పాలు, కప్పు నీళ్లకు రెండు, మూడు చిటికెలు వేసికొని త్రాగితే నయం అవుతుంది. ఒకసారి కాచి చూడండి.

జి. సూర్యకాంతం

(కిర్లంపూడి)




సాటిలేని శ్రేష్ఠతకు అద్భుతమైన పనితనమునకు

రెండు దివ్యమైన


నేషనల్ ఎక్కో మోడలులు!

ఇవిగో, మీరు రేడియో ప్రసారములను విని ఆనందించుటకు చక్కగా పనిచేసే, అత్యంత శ్రేష్ఠమైన రెండు నేషనల్-ఎక్కో మోడలులు! అవి 'మాన్‌సూనైజ్' చేయబడినవి మరియు వాటితో ఒక సంవత్సరము గ్యారంటీ యివ్వబడుతుంది. మీ దగ్గరలోనున్న నేషనల్ ఎక్కో వ్యాపారిని వాటిని పెట్టమని నేడే వినండి!



మోడలు 717:
యు-717: 8 విధములుగా పనిచేసే 5 వాల్వులు, 3 బ్యాండులు. బి-717: 6 విధములుగా పనిచేసే 4 వాల్వులు, 3 బ్యాండులు డ్రై బ్యాటరీ సెట్. అందమైన క్యాబినెట్.
రు. 250.00
పన్నులు అదనము

మా అధికారము పొందిన నేషనల్-ఎక్కో డీలరుల వద్దనే కొనండి.



మోడలు ఎ-744:-
9 విధములుగా పనిచేసే 6 వాల్వులు, 4 బ్యాండులు. పియానో-కీ బ్యాండ్ సెలెక్షన్. అందమైన క్యాబినెట్.
రు. 415 00
పన్నులు అదనము

నేషనల్-ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి
— అవి మాన్‌సూనైజ్ చేయబడినవి

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి • కలకత్తా • పాట్నా • మద్రాసు • బెంగుళూరు • ఢిల్లీ • సికిందరాబాదు



వనితా వాణి

సైలెన్స్!

15—2—61 వ తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రిక వనితాలోకంలోని 'సైలెన్స్' అను వ్యాసమున మందరపు లలితగారు వ్రాసినది బాగున్నది

మౌనవ్రతం అవలంబించుట ఆధ్యాత్మిక దృష్ట్యా ప్రధానమైనదేకాని సమయాసమయముల ననుసరించి సైలెన్స్‌ను అవలంబించుట ముఖ్యము. అన్ని వేళలందు సైలెన్సు అవలంబించుటచే చాల కష్టనష్టములకు లోనుకావలసియుండును. అద్దానిని గమనించి మెలగుట సర్వ ఉత్తమము.

కుమారి యర్రమనేని నాగేంద్రమ్మ (తాడికొండ)

*   *   *

ఈవారం ఆంధ్ర పత్రిక (15—2—61) చాల బాగున్నది. ముఖ్యంగా వనితాలోకంలో మందరపు లలితగారు వ్రాసిన 'సైలెన్స్' అను వ్యాసం చాల బాగున్నది. అతివాగుడుకాయలనుగురించి, అసలే మాట్లాడని వారినిగురించి బాగా వ్రాశారు.

వావిలాల సుందరి (తిరుపతి)

*   *   *

'వజ్రాయుధం'

15—2—61 వ తేదీ పత్రికలో శ్రీమతి మందరపు లలితగారు వ్రాసిన 'సైలెన్సు' అను వ్యాసం చాల బాగుంది. "సంజ్ఞలతో నలుగురినీ సతాయించడం", "అతిగా మాట్లాడటం అతివ లక్షణం"లాంటి అవలక్షణాలు తప్పిస్తే మౌనంలోని అర్థాలు, మౌనంవల్ల అనర్థాలు వారు బాగా విపులీకరించారు. వారు చెప్పినట్లు మౌనం వజ్రాయుధం లాంటిది గనుక "మౌనాయుధపు" శక్తిని ప్రతి మగువ గుర్తించాలి.

ఎస్ వనజ (విజయవాడ—2)

*   *   *

15—2—61 వ తేదీ పత్రికలో మందరపు లలితగారు వ్రాసిన 'సైలెన్స్' వ్యాసము చాలా బాగున్నది. వారికి నా అభివందనములు

కె సుశీల (విశాఖపట్నము)

*   *   *

చందమామ

నీలి ఆకాశమువంటి మీ పత్రికకు 'వనితాలోకం శీర్షిక' చందమామ వంటిదంటే అతిశయోక్తికాదేమో. చంద్రుడు తననునులేత కాంతి కిరణములు ప్రసారము చేసినప్పుడు మనస్సు కెంత ఆనందమో వనితాలోకం శీర్షిక మా వనితల్ని అలాగ ఆకర్షించి ఆనంద డోలికల్లో వూగిస్తుందంటే ఆనందించతగ్గ విషయం. ముదితల కుపయోగపడే అనేక రకాల వ్యాసాలు మా వనితలు వ్రాస్తున్నందుకు చాలా సంతోషం. కొన్ని వ్యాసాలు వూకదంపుడులావున్నా, మరి కొన్ని మనస్సును ఆకర్షిస్తున్నాయి ఏదైనా తెలియని విషయం అడిగిన వెంటనే జవాబులిచ్చే సోదరీమణు లున్నందుకు చాలా సంతసించతగ్గ మాట. వనితాలోకంలో ప్రచురించే, డిజైనులు ముచ్చటగా వుంటున్నాయి. వంటలు కూడా బాగుంటున్నాయి. వనితా లోకానికి ఒక ప్రత్యేక ఆకర్షణ శంకర్‌గారి "ఎప్పుడూ ఇంతే". ఈమధ్య మా వనితల పోరు పడలేక శంకర్‌గారు మగవాళ్ళమీద వేస్తున్నా ...ఆడవాళ్ళమీద వేయటం మరువలేదనుకుంటానే ?...నిజంగా నవ్వు రావాలంటే మగవారిమీదకంటే ఆడవాళ్ళమీద వేస్తేనే అందం, ఆనందం. నిజంగా చెప్పాలంటే అందుకు సిద్ధహస్తులు స్త్రీలే సుమా. 15—2—61 వ తేదీ పత్రికలోని ఎప్పుడూ ఇంతే చాలా బాగుంది.

కుమారి హేమలతా మన్నెం (దరిశి)

*   *   *

న్యూనత పరిచే అంశాలు లేవు!

15—2—61 వ తేదీ వార పత్రిక చదివాను. వనితావాణి శీర్షికలోని నాల్గవలేఖ చదువుతూంటే నిజంగా నాకు జాలి వేసింది. పత్రికకు మణిపూసవంటి, కుమారి సరోజనిగారి వ్యాసాన్ని హాస్యాస్పదం అనడం చాలా హాస్యాస్పదంగా వుంది. ఎక్కడో పల్లె ప్రాంతాలలో ఉన్నవారికి బంధు రాకడ లేకపోవచ్చు అయినంతమాత్రాన వ్యాసాన్ని నిందించడం ఏమంత సబబుగాలేదు. ఈ వ్యాసంలో బంధువులను న్యూనతపరిచే విషయాలుగాని, వాక్యాలుగాని లేవుగా! లేఖకులు తమ ప్రార్థన సుపసంహరించుకొని ఇటువంటి వ్యాసాలనాదరిస్తారని ఆశిస్తున్నాను........సెలవ్

ఎస్. ఎ. ఎస్. రాధ (రాజమండ్రి

*   *   *

8—2—61వ తేదీ ఆంధ్రసచిత్ర వారపత్రికలో ఒ. వి. లక్ష్మిగారు వ్రాసిన "మనం ఒకరి ఇంటికి వెళ్ళినా, ఒకరు మన ఇంటికి వచ్చినా" అనే వ్యాసం చాలా బాగున్నది. ఇటువంటివి సహజంగా జరిగే విషయాలే. అటువంటి వ్యక్తులు మా స్నేహితులలోను, చుట్టాలలోను ఉన్నారు. ఈ మాదిరి వ్యాసము వ్రాసినందుకు ఒ. వి. లక్ష్మి గారికి నా అభివందనములు.

వున్నం లక్ష్మిదేవి (విజయవాడ

*   *   *

పులిహోర

నేను చాలాసార్లు 'పులిహోర' తయారు చేశాను. కాని ఈ వంట మా వారికి నచ్చటము లేదు సరిగదా అంటే నాకును కొంచెము ఇంచుమించు అంతేననిపించుతుంది. అందుచే దయచేసి సోదరీమణు లెవరైనా ఈ పులిహోర తయారు చేసే విధానము తెలిసియున్నఎడల వనితాలోకం ద్వారా తెలుప ప్రార్థన.

ఎమ్. సూర్యావతి (తిమ్మయ్యపాలెం)

* పులిహోర తయారుచేసే పద్ధతులు అనేకం. త్వరలోనే కొన్ని ప్రచురించ గలము.

*   *   *

వెన్నప్పాలు

8—2—61 వ తేదీ పత్రికలో జి. సూర్యకాంతంగారు వ్రాసిన వెన్నప్పాలు వండి చూచినాము. చాలా బాగా కుదిరినవి. చాలా బాగున్నవి. ఆ విడకు మన పత్రిక ద్వారా నా ధన్యవాదాలు.

ఎ. తులసీదేవి (గణపవరం)

*   *   *

రుచి రాలేదు ....

8—2—61 "ఆంధ్ర సచిత్ర వార పత్రిక"లో జి సూర్యకాంతంగారు రాసిన "వెన్నప్పాలు" గురించి చదివాను. ఆమె వివరించినట్లాగే తోపు పెట్టి తయారు చేశాను. కాని వెన్నప్పాల రుచి రాలేదని ఇంట్లో అందరూ అన్నారు. అట్లాగాకుండా (తోపు పెట్టకుండా) వరి పిండి మెత్తగా దంచేసి, అందులో వెన్న, పంచదార, ఏలకులు వేసి చిక్కగా కలిపేసేది. దానిని పూర్తిగా ఒక రాత్రంతా నాననిచ్చేది. మర్నాడు ఆ సుద్దను చిన్న చిన్న ఉండలుగా తయారుచేసి ఒక్కొక్క దానికి గసగసాలు అద్దివేయించితే చాలా బాగా ఉంటాయి ఇట్లా జి. సూర్యకాంతంగారిని గూడా చేసి చూడమని పత్రిక ద్వారా తెలుప ప్రార్థన

ఎమ్. సూర్యకాంతం (రూర్‌కేలా—2· ఒరి



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

1-3-61 బుధవారం మొదలు

7-3-61 మంగళవారం వరకు

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

తలపెట్టినపనులు నిరాటంకంగా సాగుతవి. బంధుమిత్రులవల్ల ప్రోత్సాహం లభిస్తుంది. అకస్మాత్తుగా ఎదురుపడే నిష్ఠుర ప్రసంగాలను గాలికి వదిలిపెట్టి మీ కార్యక్రమాలను సాగించుకొనటం అవసరం. ఆదాయం బాగా పెరుగుతుంది. త్రిప్పట అధికం కావటంవల్ల మీ ఆరోగ్యం దెబ్బతినే అవకాశా లున్నవి. వారం రెండవ భాగంలో శుభవార్తలు వింటారు. చట్టా వ్యాపారం వంటి పనులలో ప్రవేశించవద్దు. మీ క్రింద పని చేసేవారివల్ల వస్తు నష్టము, చికాకు ఏర్పడుతవి. తలవని తలంపుగా ఆంతరంగిక మిత్రులతో ఎడబాటు కలుగుతుంది. విశేషంగా డబ్బు పెట్టుబడి పెట్టవలసిన అవసరం కనుపిస్తుంది వ్యవహారవిషయాలలో ఇంతకుముందున్నటువంటి పోటీ తొలగుతుంది. 4, 5 లలో సుఖ భంగం, కార్యసిద్ధి, గౌరవ ప్రాప్తి.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

తోటి వారికి నచ్చచెబుతూ మీ ప్రయత్నాలను సాగించుకొనవలసిన సమయం మీ హోదా పెరుగుతుంది. కాని, బాధ్యతలు కూడా పెరగగల అవకాశా లున్నవి. ఇతరులకు సహాయం చేయగల అవకాశాలు లభిస్తవి. కలహప్రసంగాలు వచ్చినా మీ మాటకు విలువ కనిపిస్తుంది కుటుంబంలోని వారి ఆరోగ్యం బాగుండకపోవటంవల్ల మనశ్శాంతి లోపిస్తుంది మీవల్ల సహాయం పొందిన వారు ఒకరిద్దరు మీ మాటను వ్యతిరేకిస్తారు. ఆదాయం మామూలుగానే ఉంటుంది. ఖర్చులు మాత్రం అసాధ్యంగా కనుపిస్తవి. వృత్తి ఉద్యోగాలకు సంబంధించిన అనుకూల వార్తలు తెలుస్తవి. ఇతరుల శుభకార్యాలలో పాల్గొంటారు. మీ కీర్తికి భంగం వస్తుందని అనుకొనవలసిన పరిస్థితులు ఏర్పడి తొలగిపోతవి. 2, 3 లలో ఇష్టవస్తు ప్రాప్తి, శుభవార్తలు.

* * *

మిధునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఏ పని చేస్తున్నా ఆలోచనలకు అంతు కనిపించదు. పుణ్యకార్యాలయందు ఆసక్తి కలుగుతుంది. కాని, కాలం కలిసిరాదు. బంధువుల వద్ద నుంచి శుభవార్తలు తెలుస్తవి. స్వంత పనులు వదలిపెట్టి ఇతరుల కార్యభారం పైన వేసుకుంటారు. సాధ్యమైనంతవరకు అప్పులు చేయవలసిన అవసరం కలుగకుండా చూచుకొనండి. వ్యవహారరంగంలో అనుకూల సూచన లున్నవి. మామూలుగా మాట్లాడే ధోరణిలో విపరీతార్థాలు తోచటంవల్ల కలహాలు వస్తవి. వృత్తి వ్యాపారాలలో పనులు స్థిమితంగానూ, సులభంగాను జరుగుతూ ఉంటవి. రాజకీయాలలో ఆటంకాలు, పోటీ అధికంగా ఉంటవి. చివరకు జయం పొందగలుగుతారు. 6, 7 లలో సంఘంలో గౌరవ స్థానం లభిస్తుంది. విలువగల వస్తువులు కొంటారు.

* * *

గ్రహస్థితి

మిధునంలో అంగారకుడు, సింహంలో రాహువు, మకరంలో గురు శనులు, కుంభంలో సూర్య, బుధ, కేతువులు, మీన మేషాలలో శుక్రుడు, సింహ, కన్యా, తులలలో చంద్రుడు.

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

మీ పనులు మీరు చూచుకొంటున్నా ఇతరుల ఆక్షేపణలు వస్తూఉంటవి. కుటుంబంలోని వారితో కలహాలు వచ్చే అవకాశా లున్నవి. శ్రమ అధికంగా ఉన్నా బాహ్య విషయాలలో మీ మాట చెలామణి బాగుంటుంది. ఆదాయము, ఖర్చులు కూడా బాగానే ఉంటవి. అధికారులతో ప్రసంగించటం వంటి పనులు చురుకుగా జరుగవు. మీరు సలహా చెబుతు ఇతరుల ద్వారా పనులు జరుపుకొనగలుగుతారు. ఉత్తరదిక్కునుంచి అనుకూల వార్తలు వింటారు. శుభకార్యప్రయత్నాలలో ఇంతకుముందు కనిపిస్తున్న ఆటంకాలు తొలగిపోతవి. మిమ్ములను మాటలలో దింపి చల్లగా రహస్యవిషయాలను తెలుసుకొనటానికి ప్రయత్నించేవా రుంటారు. జాగ్రత్తగా ఉండండి. 1, 2 లలో దేహశ్రమ, అపవాదులు వచ్చే సూచనలు, దుబారా ఖర్చులు.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ధనసంబంధమైన లావాదేవీలలో మీ ఆలోచనలు ఫలిస్తవి. వృత్తిలో ఆదాయము, అంతస్థు కూడా పెరగగలవు. మీ ఆరోగ్యం బాగుంటుంది. ఇతరుల సహాయంతో మీ పనులు నెరవేరుతవి. ముఖ్యమైన లెఖ్ఖలు, వ్యవహారనిర్ణయాలు మొదలయిన వాటిలో ఇతరుల మాటల నేర్పుతో మోసపోకుండా చూచుకొనండి. కోర్టు కచేరీలలో అనుకూలత లభిస్తుంది. బంధువుల వద్ద నుంచి ఎదురు చూస్తున్న వార్తలు ఆలస్యంగా అందగలవు. పుణ్యకార్యాలు నెరవేరుతవి. కుటుంబంలో సుఖసౌఖ్యాలు పొందగలుగుతారు. బంధువులకు సంబంధించిన కార్యబాధ్యతలను క్రమంగా తొలగించుకో గలుగుతారు. సంఘ కార్యాలలో మీ ఆలోచన బాగా ఉపయోగిస్తుంది. కీర్తి లభిస్తుంది. 6, 7 లలో మనశ్శాంతి, పుణ్యకార్యాలకై ఖర్చులు, ప్రయాణాలు.

* * *

కన్యా :

(ఉత్తర 2,3,4 పా, హస్త,చిత్త 1 2 పా)

ఆరోగ్య విషయంలో అసంతృప్తి తోస్తున్నా ధనము, కీర్తి బాగా పెరుగుతవి. మిమ్ములను గౌరవభావంతో చూస్తూ సహాయం చేయగల పెద్ద మనుష్యుల మైత్రి లభిస్తుంది. వృత్తిలో అసంతృప్తి, కలహాలు తగ్గుతవి. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతవి. ఈ సమయంలో క్రొత్త పనులు ఆరంభించటానికి ప్రయత్నిస్తారు. లోగడ మిమ్ములను విడువకుండా బాధిస్తున్న వ్యవహారాలు ఒక మార్గానికి వచ్చి విముక్తి పొందగలుగుతారు. బంధువుల రాకపోకలు అధికంగా ఉండవచ్చు. వారం రెండవభాగంలో ఇతరుల బలవంతంవల్ల

వృథా ఖర్చులు పైన వేసుకొనవలసి వస్తుంది. బంధువులకు సలహా చెప్పి చిక్కుల నుంచి తప్పించ గలుగుతారు. 5, 6 తేదులలో ధనలాభము, యంత్రములు మొదలయినవి కొంటారు.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ప్రస్తుతం మీ ధన కుటుంబ పరిస్థితులలో సంతృప్తికరమైన మార్పులు వస్తవి. మీతో పోటీపెట్టుకున్నవారు మాట నిలబెట్టుకొనలేక చల్లగా తప్పుకొంటారు. ఆస్తివృద్ధి ప్రయత్నాలు క్రమంగా అనుకూలిస్తవి. స్నేహితుల విషయంలో మీరు చేసిన మేలు విపరీతంగా అవుతుంది. మీ శ్రమ ఫలించి వృత్తి ఉద్యోగాలలో ఉన్నత స్థానాన్ని అందుకో గలుగుతారు. ఒకటి, రెండు సందర్భాలలో మీరు అనుకున్నంత ఉపయోగం కనుపించక పోయినా, ముందు ముందు బాగా లాభించగల అవకాశా లున్నవి. ఇతరుల వద్ద నుంచి రావలసిన ధనం సకాలంలో వస్తుందని పనులు ఆరంభించవద్దు. వారం రెండవ భాగంలో త్రిప్పట అధికం అవుతుంది. 4,5 లలో ఖర్చులు అధికం. కలహాలు.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

సమయానుకూలంగా కఠినత్వం చూపితే గాని పనులు నెరవేరవు. ప్రత్యేకంగా అనారోగ్యం కనుపించదు కాని, పనులలో ఉత్సాహంతో ప్రవేశించలేక పోతారు. వృత్తి ఉద్యోగాలలో కార్యభారం మాత్రం పెరుగుతుంది. శుభవార్తలు. మీరు పట్టుదలతో ప్రయత్నిస్తున్న అనేక పనులు సలక్షణంగా జరిగి మనశ్శాంతి లభిస్తుంది. మీ క్రింద పనిచేసేవారితో కలహాలు రాగల అవకాశాలున్నవి. చిన్న ఇంటివాసాలు లెక్కించేరకం మనుష్యులతో స్నేహసంబంధాలు ఏర్పడగల సమయం. మొదటినుంచి జాగ్రత్తగా ఉండటం మంచిది. కుటుంబంలోని వారి అనారోగ్యాల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి. 1, 2 తేదులలో గౌరవహాని వస్తుందేమోననే భయం, వృత్తిలో చిక్కులు.

* *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

చేయలేని పని అని తెలుస్తున్నా ప్రయత్నం మాత్రం విరమించలేకపోతారు. బంధు విరోధం రాగల సమయం. భాగస్తులతో స్నేహభావం లోపించగల అవకాశా లున్నవి. సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణము, పూజ జరుపుకొనటంవల్ల మీ వృత్తి వ్యాపారాలలో ఇతరులవల్ల మోసం జరుగకుండా తప్పుకో గలుగుతారు. కుటుంబంలో ప్రశాంతత లభిస్తుంది. యంత్రాలు, భూములు, మొదలయిన విలువగల వస్తువులు కొనే ప్రయత్నాలు జరుగుతవి. విలాస వినోదాల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి. వారాంతంలో అకస్మాత్తుగా దేహబాధలు కనుపించగలవు. ఇతరులకు చెప్పిన మాటను జరుపుకొనే నిమిత్తం శ్రమపడవలసి వస్తుంది. 4, 5 తేదులలో ఖర్చులు, పేరు ప్రతిష్టలు పెరుగుతవి. దేహ శ్రమ.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా., శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

ముఖ్యంగా మీ వృత్తిలో అభివృద్ధికరమైన మార్పు కనుపిస్తుంది. మీ అవసరాలకు తగినంత ధన సహాయం లభిస్తుంది. అనేక రకాల మనుష్యుల పరిచయం. అందువల్ల క్రొత్త అనుభవాలు తెలుసుకొనటం జరుగుతుంది. మిమ్మలను గురించి అపవాదులు కల్పించే మనుష్యులుంటారు మిత్రులతో ప్రసంగించే సందర్భాలలో నిగ్రహించుకొనటం అవసరం. ప్రయాణాలు చేయవలసి రావచ్చు. ప్రస్తుతం ఇతరుల తగాదాలలో జోక్యం కలిగించుకొనటంగాని, ఇతరులకు హామీ ఉండటం వంటి బాధ్యతలను పైన పెట్టుకొనటం గాని మంచిదికాదు. పిల్లల ఆరోగ్యం సరిగా ఉండదు. 1, 2 లలో కారణంలేని ఆందోళన, వృథా ఖర్చులు, కార్యభంగం.

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా., శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

మీ పరిస్థితులలో తలవని తలంపుగా మార్పులు రాగల సమయం. కార్యసాధనకోసం మీ అభిప్రాయాన్ని మార్చుకోవలసివస్తుంది. విలువగల వస్తువులు కొంటారు. బంధువుల వద్దనుంచి వచ్చే వార్తలు ఆశ్చర్యకరంగా కనుపిస్తవి. ఇతరుల సలహాలు కొంత అనుకూలంగా కనుపించినా మితిమీరిన ఖర్చులకు దారి తీయగలవు. మీ శక్తి సామర్థ్యాలు చూసుకొనకుండా కార్యరంగంలో దిగవద్దు. అధికారులతో సౌమ్యంగా ప్రవర్తించి పనులు జరుపుకొనటం మంచిది. వారం రెండవ భాగంలో ఆదాయం పెరుగుతుంది. శుభకార్యాలు అనుకూలిస్తవి. వృత్తి ఉద్యోగాలలో పైవారి ఆదరాభిమానాలు లభిస్తవి. 4, 5 లలో ధన ప్రాప్తి, శ్రమవల్ల కార్యసిద్ధి.

* * *

మీనం:

(పూ. భాద్ర 4 పా., ఉ. భాద్ర, రేవతి)

మీ మనోనిగ్రహానికి ఇది పరీక్షా సమయం. స్వల్పవిషయాలలో సందేహాలతో బాధపడతారు. మీ ఆరోగ్యం సరిగా ఉండదు. వ్యవహార కార్యక్రమాలలో ఆటంకాలు తొలగుతవి. ఎదురు చూస్తున్న వార్తలు సకాలంలో అందుతవి. కాని, మీరు అనుకున్నంత ప్రయోజనం పొందలేక పోతారు. కుటుంబంలో శుభ, పుణ్యకార్యాలు జరుగుతవి. స్నేహితులకు సహాయం చేయవలసి వస్తుంది. వృత్తిలో మీ అంతస్థు పెరగగల అవకాశాలున్నవి. ధన సంబంధమైన చిక్కులు తొలగి మనశ్శాంతి లభిస్తుంది. ప్రతిచిన్న పనికి ప్రయత్నం విశేషంగా చేయవలసి వస్తూ ఉంటుంది. వారాంతంలో వస్తువులు దొంగతనంగా పోయే అవకాశా లున్నవి. 4, 5 లలో ఆదాయంలో వృద్ధికరమైన సూచనలు, వ్యవహార విజయం. ★


ఈ వారము ధరలు

బంగారుధర అకస్మాత్తుగా పెరిగి వారాంతంలోతగ్గుతుంది. వెండిధర కొద్దిగా పెరుగుదలవచ్చి నిలుస్తుంది.

పసుపు ధర తగ్గుతుంది. నూలు ధర కొద్దిగా పెరిగే అవకాశా లున్నవి. ప్రత్తి ధరలో పెద్ద మార్పు కనుపించదు.

వేరుశనగపప్పు ధర వారం మొదటి భాగంలో పెరుగుతుంది. నూనె ధర నిలకడగానే ఉంటుంది. నూవులనూనె ధర గత వారం కన్నా పెరగవచ్చు.

గోధుమల ధరలో మార్పు కనుపించదు మినుముల ధర తగ్గే సూచన లున్నవి కందుల ధర పెరుగుదల వచ్చి తగ్గుతుంది. పెసలధరలో మందీ వస్తుంది.



చిత్రకారుడు—చెరుకూరి గురవయ్యనాయుడు (పాకాల)


ప్రజ్ఞాశాలి

మధురాపురాన్ని పరిపాలించే నరేంద్ర మహారాజుకు సురేంద్రుడనే కొడుకున్నాడు. ఆ రాజకుమారుడు అల్లారుముద్దుగా పెరిగాడు. విద్యాభ్యాసకాలం రాగానే మహారాజు నరేంద్రుడు తన కొడుకును రాజగురువు జబ్బుగా ఉన్న కారణం చేత తన నగరంలోనే విద్యచెప్పి జీవిస్తూన్న సుమతి అనే బ్రాహ్మణునికి వప్పజెప్పి చదువు నేర్పిస్తున్నాడు.

సుమతి మంచి బ్రాహ్మణుడు. చదువు బాగా చెప్పగలవాడని పేరు పొందాడు. రాజకుమారుడయినా, మంత్రికుమారుడయినా తన దగ్గరకు వచ్చి చదవవలసిందే! తను మాత్రం ఎవరింటికీ వెళ్ళి చదువు చెప్పడు. చదువు కావలసినవారు చదువు ఎక్కడ వుంటే అక్కడకు వెళ్లాలి. అలా అయితేగాని సరిగా చదువురాదని ఆయన నమ్మకం. అందుకే మహారాజుకూడా తన కుమారుని సుమతిఇంటికే పంపిస్తున్నాడు.

ప్రతినిత్యం సురేంద్రుడు తన కోటనుండి అశ్వరథం మీద బయులుదేరి సుమతి యింటికి వచ్చి అందరితోపాటుగ విద్యాభ్యాసం చేస్తున్నాడు. రాజకుమారునితో పాటు నగరంలో ఉన్న ధనవంతులబిడ్డలు, సామాన్యులబిడ్డలు కూడా సుమతి దగ్గరనే చదువుకుంటున్నారు. ఒకరోజున పాఠశాలలోని పిల్లలందరూ సాయంకాలం పూట ఆటలాడుకుంటున్నారు. రాజకుమారునికోసం అశ్వరథం వచ్చింది. రథం ఎక్కబోతూ సురేంద్రుడు ఆడుకుంటూన్న పిల్లలని చూశాడు. తనుకూడా ఆడుకోవాలని వుంది. కాని, కోటలో తనుతప్ప ఇంకెవ్వరూ పిల్లలు లేరు. ఒక్కడూ ఎప్పుడూ చదువుకోవడమో, గుఱ్ఱపుస్వారీ నేర్చుకోవడమో తప్ప ఇంకేమీ లేదు. ఇక్కడయితే ఎందరో పిల్లలున్నారు. హాయిగా స్వేచ్ఛగా ఆడుకోవచ్చును. కాని ప్రతిరోజూ పాఠాలు పూర్తయిన వెంటనే రథం వస్తుంది. వెళ్లిపోక తప్పడంలేదు. రాజకుమారుడు చాలాసేపు ఆలోచించి రథసారథిని కొంతసేపు ఆగమని చెప్పి పిల్లలున్న ఆటస్థలానికి వచ్చి నేనుకూడా మీతో ఆటలాడుతాను అన్నాడు. పిల్లలందరూ సురేంద్రుడితో ఆటలాడడానికి సంతోషించారు. "నీకు ఏ ఆట వచ్చునో చెప్పు రాజకుమార్" అని పిల్లలందరూ ఒక్కసారే అన్నారు. పాపం సురేంద్రుడికినిజానికి ఏఆటలూరావు.

శ్రీ తొయ్యేటి భానుమూర్తి



ఏం చెయ్యాలో తోచక "మీరు ఏ ఆటఅంటే అదే ఆడతాను నేను కూడా" అన్నాడు. అందుకు అందరూ సమ్మతించారు. ఒక పిల్లవాడికి కళ్లకు గంతలుకట్టి "గప్ చిప్" అంటూ అందరూ వాడిచుట్టూ అందకుండా తిరుగుతున్నారు. గంతలు కట్టుకున్న కుఱ్ఱవాడు సురేంద్రుడినే పట్టుకున్నాడు. "రాజకుమార్ ఇప్పుడు నీవే దొంగవు. నీకళ్లకి గంతలు కడతాం మమ్మల్ని పట్టుకో" అని సురేంద్రుడి కళ్లకి గంతలు కట్టారు. రాజకుమారుడు సంతోషంతో అంగీకరించాడు. ఎంతసేపటికీ ఎవరినీ పట్టుకోలేకపోయాడు రాజకుమారుడు. అలా ఎంతకాలం ప్రయత్నించినా లాభం లేదని గంతలు పైకిత్రోసి గబగబా వెళ్లి నాగరాజనే వడ్రంగి పిల్లవాడిని పట్టుకున్నాడు. పిల్లలందరూ "రాజకుమారా, మీరు సరిగా ఆడలేదు. గంతలు విప్పిచూసి పట్టుకుంటే ఆటలో నెగ్గినట్లు కాదు. గంతలుండగానే పట్టుకోవాలి. కనుక మళ్లీ కడతాం గంతలు. ఈమాటు సరిగా ఆడండి" అన్నారు. విసిగిపోయిన సురేంద్రుడు అందుకు ఒప్పుకోలేదు. "నాగరాజే దొంగ. ఇప్పుడు నేను చెప్పినదే న్యాయం. అలాగే చెయ్యాలి" అని ఆజ్ఞాపించినట్లన్నాడు. నాగరాజు చాలా తెలివైనవాడు. కష్టజీవి. న్యాయబుద్ధిగలవాడు. అందువల్ల రాజకుమారుడి అన్యాయపు ప్రవర్తనకు అతనికి బాగా కోపంవచ్చింది. "బలే ప్రజ్ఞలే నీది. మీకసలు కష్టం-సుఖం, న్యాయం - అన్యాయం తెలుస్తేగా. రాజులు హాయిగా భోంచేసి, పరుపుల మీద పడుకుని నిద్రపోతూంటారు. మీరేంచెప్తే, అదే

న్యాయం. ఆటరాకపోతే మానెయ్యాలిగాని మహాప్రజ్ఞావంతుడిలా నేను చెప్పినట్లే చెయ్యాలంటా వేంటి రాజకుమార్?" అని తీవ్రంగానే అన్నాడు. రాజకుమార్ ఎంత కోపంఉడున్నా ఆపుచేసుకుని "అయితే ఎవరు ప్రజ్ఞాశాలంటావ్? రాజునైన నేనా? కట్టెలు చెక్కేనువ్వా?" అన్నాడు. నాగరాజుకి ఇంకా కోపంవచ్చి "ఏమంటావ్? కట్టెలు చెక్కడంఅంటే అంత తేలికనుకున్నావా యేం? మీ ముత్తాత, మీ తాత, మీ నాన్న, తరువాత నువ్వు ఏ మీ కష్టపడనక్కరలేకుండానే రాజ్యం ఒకరితర్వాత ఒకరికి వస్తూందిగా. కనుక మీకేం బాధ. మాలాగే కష్టం చేస్తే ఎవరు ప్రజ్ఞావంతులో ఏది న్యాయమో అర్ధమయ్యేది. ఇంక చాల్లే ఆట. నీతో ఎప్పుడూ ఆడకూడదు" అని వెళ్లిపోయాడు. తక్కిన పిల్లలందరు చాలా భయపడ్డగు నాగరాజు రాజకుమారుడితో పోట్లాడినందుకు. సుమతి కా విషయం వెళ్లిచెప్పారు. సుమతి బాగా ఆలోచించి "ఈ విషయం మీ రెక్కడా చెప్పకండి. చెపుతే రాజుగారితో చాలా ప్రమాదం. పొండి. రేపు రండి" అని కసిరి పంపించేశాడు.

రాజకుమారుడు ఇంక ఎంత మాత్రం కోపం తెచ్చుకోలేదు. అంతా ఆలోచనలో మునిగి పోయాడు. నెమ్మదిగా అశ్వరథం ఎక్కి కోటకు వెళ్ళిపోయాడు. రాత్రి భోజనం సయించలేదు. నిద్ర కూడా రావటం లేదు. ఒకటే ఆలోచన. నిజమే! నాగరాజు చెప్పినట్లు ఒకడు సంపాదించిన దానితో జీవించేవాడు ఏం ప్రజ్ఞావంతుడు? తనంతట తాను కష్టపడి సంపాదించి జీవిస్తూన్న ప్రజ్ఞాశాలుల్ని తను పరిపాలించడం కూడా ఒక ప్రజ్ఞేనా? ఈ పని ఎవరైనా చేస్తారు. తనే ఎందుకు చెయ్యాలి. తన ప్రజ్ఞ అందరికీ తెలియాలంటే ఇంక రాజ్యంలో వుండకూడదనుకున్నాడు. తల్లి మీద తండ్రిమీద ఎంతమమకారం ఉన్నా ఆత్మాభిమానంగల రాజకుమార్ కు నాగరాజుమాటలే శూలాలుగా గ్రుచ్చుకుంటున్నాయి. సురేంద్రుడు ఇంక సహించలేక తన కోట వదిలి ఆ అర్థరాత్రి రహస్యమార్గం వెంట వెళ్ళిపోయాడు.

తెల్లవారేసరికి మధురాపురమంతా గోలగాఉంది. రాజకుమార్ కోసం, మహారాజు, మంత్రి, భటులు, ప్రజలు అందరు కూడా వెతుకుతున్నారు. కాని ఎన్నిరోజులు వెతికినా రాజకుమార్ కనిపించలేదు. మహారాజుకు, రాణికి దిగులుపట్టుకుంది. ఇద్దరూ మంచం పట్టారు. మంత్రి పరిపాలనాభారం వహించాడు. ఇలా కొంతకాలం గడిచే

తారామైత్రి

శనగన నరసింహస్వామి

1

ఇప్పుడు భవదీయ మైత్రీ కటాక్షవీక్ష
ణోపగూహన సంస్మరణోత్సవమ్ము
దేహమెల్ల కన్నులు గాగ తిరిగి తిరిగి
చూచుకొన్నాడ లోకము చోద్యమొంద.

2

నాటగోతె నగాధ మనస్సరసును
తలపు సుడిగుడములు లేచి కలచసాగె;
నస్మదీయాల్ప నిశ్వాసమందు గూడ
వచ్చి కలిసెను తరుణోష్ణవాయువీచి.
గమనమున నూత్నగంభీర గరిమగూర్చి
భాషణమ్మున చాతుర్య బలము నింపి
వేషమున నాగరకరేఖ వెలువరించి
నిలువు నిలువున నను మార్పగలిగినావు.
తొలివలపు సోగచెక్కులు తునియలేదు
ఆరలేదు సంతోషాశ్రు ధార నేడు
తొలగలేదు వక్షస్థల పులకలైన
నమ్మవేల పవిత్రప్రణయ హృదయము?
తావకాధరహాసకంపా విలాస
వీచికలలో మదీయ జీవిత తమస్సు
కడిగి వేయగ నిద్దరి కాచుకొంటి
స్వీకరింతువె దుఃఖైక శిల్పి సేవ?

ప్రజ్ఞాశాలి

వరికి వీరసేనుడనే పాంచాల రాజు తనసైన్యంతో వచ్చి మధురా పురాన్ని ముట్టడించి మహారాజును, రాణీని ఖైదు చేశాడు.

సుమతి పాఠశాలలోని కుఱ్ఱ వాళ్ళందరూ నాగరాజును చూసి "నీమూలాన్నే మన దేశానికి ఇంత ఆపద వచ్చింది. మంచీ చెడ్డా లేకుండా యువరాజును అన్నిమాట లెందు కన్నావ్ ?" అని తిట్టడం మొదలు పెట్టారు. నాగరాజుకు కూడా ఇలా జరుగుతుందని ఏం తెలుసు. అంతా విచిత్రంగా వుంది. రాజకుమార్ మీద తన కెంతమాత్రం కోపం లేదని, ఎప్పటికైనా మళ్లీ తనే యువ రాజును ఈ రాజ్యానికి రాజుగాచేస్తా ననీ వాళ్ళందరికీ సమాధానం చెప్పాడు.

అయిదు సంవత్సరాల తర్వాత సురేంద్రుడు మధురాపురం వచ్చాడు. దారిలోనే నాగరాజు అతని కెదురుపడి జరిగిన సంగతంతా చెప్పి "రాజకుమార్; ఈపాపాత్ముడి వల్లనే మీ కిన్ని కష్టాలు వచ్చాయి. నీవేం శిక్ష విధించినా సరే! అందుకు నేను సిద్ధం" అని సురేంద్రుడి కాళ్ళ మీద పడ్డాడు. సురేంద్రుడు నాగ రాజును ఓదార్చి "నాగరాజూ, నీకు వేసే శిక్ష ఇప్పుడు చెప్పనులే. నీవు నిజంగా నాకు మంచి ఉపకారం చేశావు. ఇక్కడనుంచి అడవులు, కొండలు దాటి వెడుతూ ఒకచోట మూర్ఛపోయాను. నన్ను ఒక రైతు తీసుకెళ్లి వ్యవసాయం చెయ్యడం నేర్పాడు. తరువాత మఱొకవూళ్లో వడ్రంగం, కమ్మరం మొదలయిన పనులన్నీ నేర్చుకున్నాను. అక్కడే ఒక గురువుగారి దగ్గర శాస్త్రాలన్నీ చదివాను. మఱొక నగరంలో కత్తి విద్య, కఱ్ఱవిద్య, యుద్ధ తంత్రాలు నేర్చుకున్నాను. రాజ్యాన్ని నడిపించ డానికి తగిన మంత్రాంగ మంతా నేర్చుకున్నాను. ఇప్పుడు నేను కూలిపని దగ్గరనుండి రాజ్యం పాలించడం వరకు అన్ని పనులు చేయగలను. ఆరోజున నన్నలా నీవు అనకపోతే ఇన్ని పనులు నేను నేర్చుకునేవాడిని కాదు. నీవుచేసిన మేలు నేను మఱచిపోలేను. తప్పులు చూపించి సరైనమార్గంలో పెట్టేవాడే మంచి స్నేహితుడు. పొగడ్తలు పొగిడేవాడు స్నేహితుడు కాదు. నీవు నాకు స్నేహితుడ వయ్యావు" అన్నాడు.

నాగరాజు రాజకుమారుని తన ఇంటికి తీసికెళ్లి "సురేంద్రా; నీవు మాయింట్లోనే వుండు. నువ్వు వచ్చావని తెలిస్తే ఆ వీరసేనుడు నిన్ను కూడా ఖైదుచేస్తాడు. ఉపాయం ఆలోచించి మెల్లిగా రాజ్యం చేజిక్కించుకుందాం" అన్నాడు. రాజ కుమార్ అందుకు అంగీకరించాడు. నిజంగా తనప్రజ్ఞ చూపెట్టవలసిన సమయం వచ్చినందుకు సంతోషించాడు. తన పాత స్నేహితు లందరినీ పిలిపించాడు. రోజూ వాళ్లందరికీ కత్తిసాము కఱ్ఱసాము నేర్పేవాడు. రహస్యంగా వెళ్ళి రక్షకభటుల్ని కలుసుకునేవాడు. ఈవిధంగా చేయవలసిన పనులన్నీ ఒకసంవత్సరంలో పూర్తి చేసిరహస్యమార్గాన తన కోటలో సైన్యంతో ప్రవేశించాడు సురేంద్రుడు. నేల ఈనినట్లు వచ్చేసైన్యంతో వీరసేనుడు కొంతసేపు యుద్ధంచేసి పట్టుబట్టాడు. తమ యువరాజును చూసి రక్షకభటులు ఎక్కడ వారక్కడే లొంగిపోయారు. సురేంద్రుడు తన తల్లిదండ్రుల్ని విడిపించి పట్టాభిషేకం చేయించుకున్నాడు. నాగరాజును మంత్రిగా ఉండమని ఆజ్ఞాపించాడు. నీకిదే శిక్ష అన్నాడు సురేంద్రుడు. అందరూ సంతోషించారు. ★

'పడింది, పడింది'

ఒకనాడు సాయంత్రం నేను బడినుంచి ఇంటికి తిరిగెళ్ళి ఉత్సాహం అణచుకోలేక "పడింది, పడింది" అని అరిచాను.

నా కేకలు విని మా నాన్న గారు తమగదిలో నుంచి "ఆ ఎలక్కను బోనులోంచి తీయకురా" అన్నారు.

"నా ఫోటో బాగా పడిందా అన్నయ్యా" అంటూ వచ్చింది మా చెల్లెలు.

"ఆపడినపండు నా కియ్యవూ అన్నయ్యా" అన్నాడు మా తమ్ముడు.

"ఎక్కడ పడిపోయిందిరా నా పెన్నూ" అని ఆందోళనతో ప్రశ్నించింది మా అక్కయ్య.

"నేను చెప్పలేదూ ఈ వేళ రిజల్ట్సుపడతాయని" అంటూ వచ్చాడు మా పక్కింటి వారి అబ్బాయి.

అప్పుడు నేను ఇంక ఆలస్యం చేస్తే లాభం లేదని నా చేతులలోఉన్న పుస్తకం అందరికీ చూపాను. అందరూ ఆశ్చర్యపడ్డారు. ఇంతకీ పడింది నా కథ—ఆంధ్ర సచిత్ర వార పత్రికలో.

-పి. సత్యనారాయణరెడ్డి (గద్వాల)

చాటు కథామంజరి

రామలింగకవి

ఆయీ తెనాలి రామకృష్ణ కవిని ఎరుగని వారు లేరు. ఆయన ఎటు చూసినా వికటకవి. పాండురంగ మాహాత్మ్యము, ఘటికాచలమాహాత్మ్యము, ఉద్భటారాధ్య చరిత్రము ఈయన కృతులు. కవనవిజయమైన భువనవిజయమున వెలిగిన అష్ట దిగ్గజములలో ఒకడు.

ఈ నవరసభరితుడు హాస్యచతురుడు. వినయ విభూషణుడు. చండ ప్రచండుడు. ఇందుకు తగిన చాటు కథ లెన్నో వేనకువేలు కలవు. కొన్ని పుక్కిటి పురాణములు కావచ్చు. అవి తీసివేసినా నమ్మదగిన కమ్మనికథ లెన్నో కలవు. ఈతని కావ్యములలో పాండురంగ మాహాత్మ్యము ఆబాలగోపాలము చదువతగినది. అందలి నిగమశర్మ ఉపాఖ్యానము, నిగమశర్మ అక్కగారి సందేశము వర్ధిష్ణువులకు మార్గదర్శి. వినయశీలి అయిన రామలింగకవి మొదటిసారి ముక్కుతిమ్మనను చూసినప్పుడు—

'మాకొలది జానపదులకు
నీ కవనపు తీవియబ్బునే కూపనటు
దేకమ లకు నాకథునీ
శీకరములచెమ్మ నంది సింగయ తిమ్మా.'

అని కొనియాడినాడు.

ఒకప్పుడు ప్రెగడ నరసరాజు అనుకవి భువనవిజయమునకు వచ్చెను. అతడు గొప్ప వ్రాయనగాడు. ఆశువుగాచెప్పే పద్యాలు అమిత వేగమున వ్రాయగలిగిన మొనగాడు. పెద్దనాదికవులు ఎంత వేగముగాచెప్పినను అతడు వ్రాసి 'భళా' అనిపించుకున్నాడు. అతడు మహాగర్వి. విర్రవీగినాడు. ఇది తెనాలిరామలింగడు సహించలేకపోయినాడు. పందెమువేసి తాను ఆశువుగాచెప్పెదనని ప్రెగడ నరసరాజును వ్రాయమనినాడు.

ప్తృవ్వట బాబా! తలపై
బువ్వట జాబిల్లి! వల్యబూదట! చేజే
బువ్వట! చూడగనుహుళు
క్కృవ్వట! తలపంగ నట్టి హరునకు జేజే!

నరసరాజు సరసము విరసమైనది. నీరసము ఆవహించినది. 'ప్తృవ్వట' వ్రాయలేకపోయినాడు. ఓడి చెడినాడు. ఇతరుల కవిత్వమున లేని తప్పులనెన్నుట, వ్రాయసగాడనని విర్రవీగుట నరసరాజు వృత్తి. అందుపై చండప్రచండుడై రామలింగకవి —

ఒకని కవిత్వమందెనయు నొప్పులు
తప్పులు నాకవిత్వమం
దొకనికి దప్పుపట్ట బనియుండదు కాదని
తప్పు పట్టినన్
మొకమటు క్రిందుగా దివిచి ముక్కలువోవ
నినుంప కత్తితో
సీక మొదలంట గోయుదును జెప్పున
గొట్టుదు మోముదన్నుదున్,
తెలియనివన్ని తప్పులని దిట్టతనాన సభాం
తరమ్మునం
బలుకగరాదు రోరి పలుమారు పిశాచపు
పాడెగట్ట నీ
పలికిననోట దుమ్ముపడ! భావ్యమెఱుంగవు
పెద్దలైనవా
రలనిరసింతువా! ప్రెగడరాణ్ణరసా! విరసా!
తుసా! బుసా!

అని తిట్టి తగురీతిని సత్కరించినాడు.

భట్టుమూర్తికవికీ రామలింగనికి వింతజగడములెన్నియో జరిగినవి. ఒకసారి భట్టుమూర్తి 'కుంజర యూధంబు దోమకుత్తుకజొచ్చెన్' అను సమస్యనిచ్చి రామలింగని ఓడింపజూచినాడు. అది పసిగట్టిన రామలింగకవి.

గంజాయి త్రాగి తురకల
సంజాతుల గూడి కల్లు చవి గొన్నావా!
లంజలకొడకా! ఎక్కడ
కుంజరయూధంబుదోమకుత్తుక జొచ్చెన్!

అని కుక్కకాటుకు చెప్పుదెబ్బ వేసినాడు. ఇది రాయలవారికి తెలిసినది. భట్టుమూర్తి యవమానము రాయలవారికి కష్టముతోచినది. అదే సమస్య రాయలవారు రామలింగకవికి సభామంటపమున ఇచ్చి పూరింపుమన్నారు. మన రామలింగని కత్తికి రెండువైపుల పదునే కదా.

రంజన చెడి పాండవు లరి
భంజనులై విరటుగొల్వుపాలయి రకటా
సంజయ! ఏమని చెప్పుదు
కుంజరయూధంబు దోమకుత్తుక జొచ్చెన్.

అని పూరించి రాయలను పరమానందపరచినాడు.

మరొకసారి అలసాని పెద్దన 'అమవసనిసి' అను ప్రయోగము చేసినాడట. వెక్కిరింపుగా రామలింగకవి.

బెజవాడ సదానందం

వసంత

(13 వ పేజీ తరువాయి)

"మరి నేను దేని కొచ్చానంటే . ."

"అవును ! దేని కొచ్చారు ?"

"మీ అమ్మాయికి సంగీతం చెప్పే టీచరు మొహం చూడ్డాని కొచ్చాను!" అని జవాబిచ్చాడు సుందర్రావు. ఈ మాటతో రఘునాధరావుగారు ఫైళ్లనుండి బయటి కొచ్చారు. నీళ్లలోంచి బయటికి వచ్చిన హిప్పొపొటామస్ ఆశ్చర్యంగా ఎలా చూస్తుందో, ఆయన గూడా అలాగే ఆశ్చర్యంగా సుందర్రావు కేసి చూశారు

"కావాలంటే మీ అమ్మాయినే అడగండి ! టీచర్ని పనిలోంచి తీసివేసినప్పుడు చూట్టానికి ఆవిడ మొహం బలే రంజుగా ఉంటుందని చెప్పి మీ అమ్మాయి నన్ను పార్కు నుంచి తీసుకొని వచ్చింది. ఆమెనే అడగండి!" అన్నాడు సుందర్రావు గట్టిగా తాను నిర్దోషి నన్నట్టు.

ఇందిర గది బయటకు తొంగిచూసి "అదుగో నాన్నా ! మా టీచర్ వచ్చేసింది ! ఆవిడకు చెప్పేయండి !" అన్నది. రఘునాధరావుగారు కళ్ల జోడును రుమాలుతో తుడుచుకుంటూ గొంతు సర్దుకోవడం ఆరంభించారు. ముఖ్యమైన నిశ్చయాలు చేయాల్సి వచ్చినప్పుడు ఆయ నిలాగే ప్రవర్తిస్తారు.

"ఏవండీ ! టీచర్ ! మా నాన్న మిమ్మల్ని పిలుస్తున్నారు !" అని ఇందిర కేకేసింది.

"పిలిచారుటండీ ! ఏవిటీ విశేషం ?" అని ఆవిడ గదిలోకి ప్రవేశించింది.

ప్రళయం వస్తుందని ముందుగానే తెలుసుకున్న ఇటాలియన్ జ్యోతిష్కులు జనావళి అమాయకత్వాన్ని చూసి నవ్వుకున్నట్టుగా సుందర్రావు ఆమెను చూసి నవ్వుకున్నాడు. ఇహ రఘునాధరావుగారు ఇరకాటంలో పడ్డారు. ఎలా మొదలెట్టాలో తెలీక గొంతు సవరించుకుని "మా అమ్మాయికీ .... తర్వా తేమిటమ్మాయ్ ?" అని ప్రశ్నించారు.

"మీ సంగీతం చాలు" అని ఇందిర పూర్తి చేసింది.

"కాబట్టి ఈరోజు నుంచీ .... " ఆయన తిరుగా అందుకున్నారు.

"మిమ్మల్ని పనిలోంచి తీసివేస్తున్నాం."

"ఇక మీకూ .... "

"రాం ! రాం !!"

తండ్రీ కూతు ళ్లిద్దరూ యుగళగీతంలా తలో మాటా అందుకుని మాటాడేస్తుంటే విని సంగీతం టీచర్ ఆశ్చర్యపోయింది. వీరి కీ మాటలిలా మాట్టాడ్డాని కెలా ధైర్యం వచ్చిందనే ఆమె ఆశ్చర్యమంతా. ఆమెది కాస్త బలమైన ప్రకృతి. తేలిగ్గా ఎవరూ లెక్క లేనట్టు మాటాడేస్తుంది. ఇప్పుడూ అలాగే అంది. "ఆ ! ఏవిటండీ అలా అంటారూ ? సహం, సహం నేర్చుకుంటే, ఏదో సామెత చెప్పినట్టు, ఏం బావుంటుంది ? ఇంకా వర్ణాలన్నా పూర్తికాలేదు. అవన్నీ అయాకే చూసుకుందాం లెండి !" అనేసింది మామూలు ధోరణిలో.

రఘునాథరావుగారు కూతురు మొహం చూశారు. "ఆవిడ అంటున్నదీ బాగున్నది కదమ్మాయ్!" అంటున్నట్టు మొహం పెట్టారు. కాని ఇందిర పట్టుదలగా అంది : "అవన్నీ మాకు తెలుసు ! మీరిక వెళ్లి వస్తారా !"

"అయ్యో ! అలా అంటే ఎలా ? పోనీ యిప్పుడు నేర్చుకుంటున్న వర్ణమన్నా పూర్తి కానీయండి !" అన్నది రఘునాధరావుగారితో ఆమె.

"మీ కెందు కా శ్రమ ?" అని ఇందిర ప్రశ్నించింది

"శ్రమెందు కమ్మాయ్ ! చూడు అది నీ కింకా సరిగా రాలేదు. దానిలో నీవు శుద్ధ రిషభం వేస్తున్నావు—" ఇందిర మధ్యలో అందుకుని,

"తెలుసులేండి. రెండోది వేయాలి. ఇక మీరు సెలవు పుచ్చుకుంటారా ?" అంది ధీమాగా అడుగు ముందుకు వేస్తూ.

"అంతే నంటారా ?"

"అంతే !" ఆవిడ బయటకు నడిచింది.

కలహకాండ

"మీరు పాట వింటారా ? వాయిద్యం నేర్చుకుంటారా ? ఇందిరా !" అనడిగాడు సుందర్రావు.

"మీ పాటనే వింటాను" అన్నది ఇందిర.

"నెల్లాళ్లయి ఇదే వరసేనా ?"

"నెల్లాళ్లన్నమాటేమిటి ? మీ పాట వింటూ అలా మేఘాలెక్కి ఎన్ని సంవత్సరాలైనా తిరిగి రావచ్చు !"

"మీ మెచ్చికోలుకు నా ధన్యవాదాలు ! కాని మీరు సాధన చేస్తేనే గాని వాయిద్యం రాదు. ఆలోచించండి నేర్చుకోవడం మీ విధి. చెప్పడం నా ధర్మం. వృధా కాలయాపనవల్ల లాభం ?"

"నేను సాధన తర్వాత చేస్తాను. ముందు మీరో పాట పాడండి "

"నేను పాటపాడితే మీకేం లాభం ?"

"మనసుకు సంతోషం కలగడం !"

"అదే ముఖ్యమన్నమాట మీకు ! అలా గయితే రేడియో పెట్టుకోండి."

చాటుకథామంజరి

ఎమి తిని సెపితివి కపితము
బ్రమపడి వెఱిపుచ్చకాయ వడిదిని సెపితో
యుమెతకమ తిని సెపితివో
అమవసనిసియనెడి మాట యిలసనిపెఏనా!

అని పద్యము చెప్పినాడు.

తెనాలి రామలింగకవికి రామకృష్ణుడని కూడ పేరు కలదు. మొదట శైవుడైన ఈతడు వైష్ణవుడగుటచేత రామకృష్ణుడు అని పేరు మారినట్లు తెలియుచున్నది.

తిరుమలరాయడు తనపైపద్యము చెప్పమని రామలింగని కోరగా—

అన్నాతి గూడ హరుడగు
నన్నాతిని గూడకున్న నసురగురు డే
నన్నా! తిరుమల రాయడు
కన్నొకటి లేదుగాని కంతుడుగాడే.

అని గేలిచేసినాడు.

ఈ మహాకవిని వికటకవిగా నేకాక వినయశీలిగా కూడ నిరూపించు రెండు చాటువులు.

తెంగేల రామకృష్ణుని
బంగరు కడియంబు బుండ బాడితుడగునా
జంగులు జల్లులు గలిగిన
సింగారపు టూర గుక్క సింగంబగునా

కవి యల్లసాని పెద్దన
కవి తిక్కన సోమయాజి గణుతింపంగా
కవి నేను రామకృష్ణుడ
కవియను నామంబు నీటికాకికి లేదే.

తెనాలి రామన అసలు పేరు గార్లపాటి (రామయ) రామలింగకవి. తెనాలి ఈతని స్వగ్రామము.

ఆంధ్ర భూమీశ చాగ్రహారాభమైన
శ్రీ తెనాల్యగ్రహారనిర్ణేత వగ్ర
శాఖికాకోకిలమ వీవు సరసకలివి
రమ్యగుణ కృష్ణ రామయ రామకృష్ణ

అని ఆయనేచెప్పుకున్నాడు.

తెనాలిరామలింగని పేరు చెబితే పదు కథలు చెప్పుకోవాలని అంటారు. ఈ మహాకవి చిర కీర్తి పతాకలుగా వెలయు అనేక చాటు పద్యములలో

లింగనిషిద్ధు కల్వలచెలిం గని మేచకకంధరుం ద్రిశూ
లింగని సంగతాళి లవలింగని కర్దమదూషితన్ మృణా
ళింగని కష్టచేలుని హలింగని నీలకచన్ విధాత్రునా
లింగని రామలింగ కవిలింగనికీర్తి హసించు దిక్కులన్

అను పద్యము మరపురానిది. అంతటి శుద్ధమైన యశశ్చంద్రిక రామలింగని కీర్తిపతాక. ★

"మిమ్మల్నెక్కువగా బ్రతిమాలలేను. ముందో పాట పాడండి !"

"అలా వీలుకాదు. ముందు వయొలిన్ తియ్యండి !"

"నే జెప్పిన మాట వినరా ?" అనడిగింది ఇందిర.

"లాభంలేదు" సుందర్రావు ఖండితంగా చెప్పాడు.

ఇందిర ఓపికను చంపేసుకుని "ఏమనుకుంటున్నారో ! పాఠం చెప్పడం కాదు, నేను చెప్పిన పని చెయ్యడం మీ ధర్మం" అన్నది. సుందర్రావు అనవసరమైన ఈ మాటకు కోపం తెచ్చుకున్నాడు. కాని కాస్త నిభాయించుకుని "మీరు నా కివాళ ధర్మపన్నాలు చెబుతున్నారా ?" అన్నాడు.

"మీ విధ్యుక్తధర్మం విస్మరించినపుడు గుర్తుకు తెస్తున్నాను మాత్రం !" అన్నది ఇందిర పెడసరంగా.

"నా విధ్యుక్తధర్మం ఏవిటో సెలవిస్తారా ?"

"ఆలోచించండి ! మీ రెక్కడ కొలువు చేస్తున్నారో, ఎవరి ఆజ్ఞను పాలించాలో ! మీకు తెలియనిది కాదు !!"

మాటలు చిత్రమైనవి. అవి మనసులో అణగారి ఉండినంతసేపూ వాటి కే చలనమూ వుండదు కాని అవి పెద్దవి. దాటి బయటికి వచ్చాక వాటికి అమోఘమైన శక్తి వస్తుంది కొన్ని కత్తులూ, ఈటెలూ, బల్లాలూ అయి చిత్రవధ చేస్తాయి. కొన్ని సుధాస్రవంతిని ప్రవహింపజేస్తాయి. కొన్ని మాటలు ఎదుటి వారికే గాక మాటాడిన వారికి గూడా ఆశ్చర్యాన్ని కలుగజేస్తాయి. ఈ మాటలు విని సుందర్రా వెలా ఆశ్చర్యపోయాడో, ఇందిర కూడా అలానే ఆశ్చర్యపోయింది. విద్యు దాఘాతం తగిలిన వాడిలా అతడు మూగవోయాడు ఇందిర కూడా ఒక్క త్రుటిలో తన పొరపాటును గుర్తించింది.

సుందర్రావు మెల్లగా లేచాడు "క్షమించండి! ఈ పరిస్థితుల్లో మీకు పాఠాన్ని చెప్పలేను" అన్నాడు ముందుకో రెండడుగులు వేసి "నేను మీ కోరికపైనే ఈ పనికి ఒప్పుకున్నా నన్న విషయం మీరు మరువలే దనుకుంటా ! అయినా మీరు నన్నిలా అవమానించడానికి సాహసించారు ఈ పని సబబైనదేమో మీ అంతరాత్మ నడగండి మీరు చూపిన కృతజ్ఞతకు నా ధన్యవాదాలు !" అన్నాడు మెల్లగా ముందుకు నడిచాడు

ఇందిర మనస్సు కలకదేరింది క్రోధాగ్ని కీలలలో వ్రేలి ఎరుపుగా మారి, ఎరుపునుండి స్ఫటికంలాగా స్వచ్ఛంగా పరిశుద్ధమైనదై, పశ్చాత్తాపతుషారంలో తడిసి, భావావేశంలో ఒళ్లు మరచి, ఆమె మనసు సుళ్లు తిరిగి, కట్టలు త్రెంచుకుని త్రెళ్లి భిళ్లున బయటపడింది మెల్లిగా వెళ్ళుతున్న సుందర్ కేసి తిరిగి "ఆగండి ! నన్నిలా బాధించి వెళ్లడానికి మీ కెవ రధికార మిచ్చారు ?" అన్నది వెక్కెక్కి ఏడుస్తూ.

"నేను మిమ్మల్ని బాధించలేదనే విషయం మీ మనసుకు తెలుసునని నాకు తెలుసు ఇందిరా !" అన్నాడు సుందర్రావు

"ఏమి తెలును మీకు నా మనసులో విషయం ? నన్ను వయొలిన్ వాయించమని వూరికే వేధించారు. నేను ముచ్చటగా వో పాట పాడమంటే పాడలేదు. కాని మీ పాటకు శ్రుతిగా నా మనసులో ఎన్ని వాయులీనాలు మ్రోగుతున్నాయో తెలుసుకున్నారా ? మిమ్మల్ని అవమానించేంత మూర్ఖురాల ననుకున్నారా ? మీ రొచ్చాక నా మనసులో వేయి వసంతాలు చిగిర్చాయని తెలుసుకున్నారా ? తెలుసంటారే ! ఇదేనా మీరు తెలుసుకున్నది !" రుద్ధమైన కంఠంతో బాష్పధారలు కాలువగట్టుతుంటే మేడమెట్ల రెయిలింగ్పై తల ఆన్చి ఇందిర ఏడ్చింది. సుందర్రావు ముందు కొక అడుగువేసి ఆగి, కాసేపు నించొని ఇందిరన్న చూసి, మెల్లగా ఆమెవద్దకు వెళ్లి ఆమె తలపై చేయి ఉంచాడు. అతడి కర్థమయింది.

కల్యాణ కాండ

"అమ్మాయ్ ! నీకు వివాహం చేసెయ్య దలుచుకున్నాను" అన్నారు రఘునాథరావుగారు హాల్లోకి వస్తూ. ఆయన వెనకాలే రామ్మూర్తి కూడా వచ్చాడు. ఇద్దరూ సోఫాలో కూర్చున్నారు ఇందిర వచ్చి తండ్రి ప్రక్కనే కూర్చుంది.

"మా అమ్మాయికి వివాహం చేసెయ్య దలుచుకున్నానోయ్ ! ఎలా ఉంది ఆయిడియా ?" అనడిగారు రామ్మూర్తిని

"భేషుగ్గా ఉందండీ !" అన్నాడు రామ్మూర్తి. "ఈ అయిడియా చెప్పడానికేనా ఈయన ఇంత దూరం నన్ను తీసుకొచ్చాడు ?" అనుకున్నాడు మనసులో.

"పో నాన్నా ! నీ వెప్పుడూ అలాగే అంటావు!" అంది ఇందిర సిగ్గుతో.

"లేదమ్మాయ్ ! ఈసారి నిశ్చయంగా నిశ్చయం చేశాను !" అన్నారు రఘునాథరావుగారు ఇందిర సిగ్గుతో కళ్లు మూసుకుంది.

"ఇంతకూ వరు డెవరండీ ?" అనడిగాడు రామం నవ్వుతూ.

నాటకం సాగుతూంది.

రాక్షస వేషధారి ఇలా అన్నాడు: "నరవాసన... నరవాసన..."

రాక్షసి వేషధారణి—మీకేమన్నా మతిపోయిందా ఏమి? మనమూ మనచుట్టూ ఉన్నవారందరూ నరులేగా.

—ఎస్. వి. దేవన్ (రాయచూర్)

"అవును ! వరు డెవరు చెప్మా ? మరచిపోయానూ ? . వో యస్ ! జ్ఞాపక మొచ్చింది. రాజారావని నా స్నేహితు డొక డున్నాడు. వాళ్లబ్బాయి ఈ వూళ్లోనే పని చేస్తున్నాడు ఆ అబ్బాయి పేరు రామ్మూర్తి. అతడే వరుడు"

"బాబోయ్ నేనా !" ఆరంగుళాలు ఎగిరి సోఫా మీద పడ్డాడు రామ్మూర్తి.

"ఓహో ! రామ్మూర్తి అంటే నీవే కదూ. ఇందాక స్టుడియోదగ్గర్నుంచి నిన్ను తీసుకు వస్తున్నప్పుడే కార్లో నీ కీ సంగతి చెబుదా మనుకున్నాను. మర్చిపోయాను. ఉదయం మీ నాన్నతో ఫోన్లో మాట్లాడానోయ్ ! అమ్మాయి నీకు నచ్చితే చాలని చెప్పాడు మీ నాన్న. ఇదిగో చూడు మా అమ్మాయి ! నచ్చిందా ?"

"అబ్బే ! ఈ అమ్మాయి నాకు కాస్తయినా నచ్చలేదండీ ! వోసారి పార్కులో నన్ను "హరమతి!" అని పిల్చి ఇన్సల్ట్ చేసింది ఈమె !" అన్నాడు రామ్మూర్తి.

"నాన్నా ! ఈయనే ! మరే !! నాకు మూర్ఛరోగ ముందని అన్నాడు నాన్నా !" అంది ఇందిర.

"అలాగుటమ్మా ! వెరీబాడ్ !! వెరీ బాడ్ !"

"అంతేకాదు నాన్నా ! ఈయనే ! నాకు పిచ్చెక్కిందని కూడా అన్నాడు నాన్నా !"

"అలాగా !"

రామ్మూర్తి అందుకున్నాడు : "ఏవండోయ్ ! మీ అమ్మాయి నాకు నచ్చక పోవడానికి మరో కారణం ఈమె అప్పుడే సుందర్రావనే అబ్బాయికి మనసిచ్చేసింది !"

"అవునుటమ్మాయ్ !" అనడిగారు రఘునాథరావుగారు కుమార్తెను. ఇందిర తల వంచుకుని సిగ్గుతో గదిలోంచి పారిపోయింది.

"ఎలాగా ? ఇప్పుడేం చేద్దాం ?" అన్నారాయన తికమకగా. రామ్మూర్తి మాటాడలేదు. కాసేపు ఆలోచించి ఆయన "నా కో వూహ తడుతూందోయ్!" అన్నాడు రామంతో.

"ఏవిటండీ అది ?"

"ఇందిరను సుందరరావు కిచ్చి కళ్యాణం చేసేద్దాం ! ఎలా ఉంది ఐడియా !" అన్నారు

"భేషుగ్గా ఉందండీ ! చాలా చాలా బేషుగ్గా ఉంది" అన్నాడు రామ్మూర్తి

కళ్యాణశోభతో కలకల్లాడుతూ, మిత్రుల అభినందనలను గైకొని, "నాకు తెలుసోయ్ మా వాడు ప్రయోజకు డవుతాడని !" అని నాన్న మిత్రులతో అంటూంటే సంతోషించి, "మా నాయనే !" అని నాన్నమ్మతో మెటికలు విరిపించుకొని, తల్లి ఆనంద బాష్పాలను తనివిదీరా చూసి, తమ్ముళ్ళు, అక్కలు, బావలు, మరదళ్లు హాస్యాలాడుతూంటే భరించి, రామానికి స్పెషల్ థాంక్స్ చెప్పుకొని సుందర్రావు మేడమీద శోభాయమానంగా అలంకరించబడిన శోభనం గదిలో "ఇంక నా జీవితంలో వసంతరాగపు సంగతులు తప్ప ముఖారి కళలు రానేరావు !" అన్నాడు ఇందిరను దగ్గరకు లాక్కుంటూ.

సినిమా

శ్రీ. ఎ ఎస్ ప్రొడక్షన్స్‌వారి 'పాపం క్షీరవుడు' (అనువాద) చిత్రంలో అంజలి, దేవిక, సంధ్య, బాలాజీ, వీరప్ప నటిస్తున్నారు. ఇది జానపదం మాటలు పాలగుమ్మి పద్మరాజు, పాటలు పద్మాది, వర ప్రసాద్, సంగీతం పామర్తి

త్వరలో విడుదల కాగలదని తెలుస్తూంది

* * *

పి ఎస్ వి పిక్చర్స్‌వారి 'విష్ణువవీరుడు' మరో (అనువాద) చిత్రం ఫిబ్రవరి చివరి వారంలో విడుదల కానున్నది అంజలీదేవి, ఎం ఎస్ రాజం, కమలాలక్ష్మణ్, జెమినీ గణేశన్, తంగవేలు, వీరప్ప, నంబియార్ నటిస్తున్నారు మాటలు, మహారధి, మాటలు అనిసెట్టి, సంగీతం కోదండపాణి

* * *

శ్రీ గంగాధర్ ఫిలింస్‌వారి 'విరవంధి' త్వరలో విడుదల కానున్నది జి. వరలక్ష్మి, రాజసులోచన, శివాజీ, శ్రీరాం నటిస్తున్నారు మాటలు తాంద్ర సుబ్రహ్మణ్యం పాటలు వేణుగోపాల్, సంగీతం ఎస్ రంగారావు, నిర్మాత గల్లా గంగాధరనాయుడు

* * *

ఎస్ పి. పి. పిక్చర్స్‌వారి 'జాలీనోట్' లో దేవ్ ఆనంద్, మధుబాల, ఓం ప్రకాశ్, హెలెన్, బి. పి. గుప్తా, మదన్‌పూరి నటించారు ఓ పి నయ్యర్ సంగీతం, శక్తిసామంత దర్శకత్వం వహించారు ఆంధ్రప్రదేశ్‌లో ఈ చిత్రం విడుదల అయింది

* * *

రఘురాం ఫిలింస్ వారి 'గురుదక్షిణ' కొత్త షూటింగు జనవరి 31 వ తేది సారథీ స్టూడియో వద్ద జరిగింది కృష్ణకుమారి, చలం అందులో పాల్గొన్నారు ఆ కార్యక్రమం తిలకించడానికి దర్శకుడు తాతినేని ప్రకాశరావు, బి సరోజాదేవి, రాజేంద్రకుమార్ కూడా వచ్చారు జూన్ నెలాఖరుకు ఈ చిత్రం పూర్తి చేస్తామని దర్శకుడు కె హేమాంబరధరరావు తెలిపారు సంగీతం టి చలపతిరావు. ఛాయ వాగేశ్వరరావు, కథ 'మాటలు ప్రత్యగాత్మ పాటలు శ్రీ శ్రీ.

* * *



శాంతికళా ఫిలింస్‌వారి "శాంత"లో కృష్ణకుమారి, గుమ్మడి.



శాంతికళా ఫిలిమ్స్‌వారి 'శాంత'లో అంజలి, కలం.

బి. ఎ. (కళ్యాణి పిళ్ళ, సెంబులింగం) మొదలైనవారు దర్శకత్వంలో 'భీష్మ ప్రతిజ్ఞ' అనబడే కథా చిత్రమవుతున్నది. భీష్ముడుగా ఎన్. టి. రామారావు నటిస్తున్నారు. నాగేశ్వరరావు కూడా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం (ఎ) సాలూరు రాజేశ్వరరావు సమకూరుస్తున్నారు.

* * *

శోభనాచల వారి 'గుళ్ళో పెళ్ళి' చిత్రం ఈ వారంలో విడుదల కాగలదు. బాలయ్య, రమణమూర్తి, కృష్ణకుమారి, పార్వతి, రమణారెడ్డి వగైరా నటిస్తున్నారు. ఆదిపెట్టి రచన, రమేష్‌నాయుడు సంగీతం, బి. ఎస్. ప్రకాశరావు దర్శకత్వం నిర్వహిస్తున్నారు.

* * *

కృష్ణా చిత్ర వారి 'బావ మరదళ్ళు'లో రమణమూర్తి, కృష్ణకుమారి ప్రముఖ నటులు. దర్శకుడు పద్మనాభరావు. ఈ నెలలో విడుదల అయిన చిత్రమిది.

వార్తాభరణం


'అతని బ్రతుకులు' ఎస్. ఎస్. ప్రొడక్షన్స్ వారి చిత్రం. దర్శకుడు వి. మధుసూధనరావు. జగ్గయ్య, రమణమూర్తి, జమున నటిస్తున్నారు. సంగీతం బి. గోపాలం.

* * *

పంచదీప్ చిత్రవారి ఆ హిందీ చిత్రాన్ని శ్రీ వసంత్ జోగ్లేకర్ డైరెక్ట్ చేశారు. ఆయన సతి సుమతి జోగ్లేకర్ కథ రచించారు.

బెంగుళూరులో ఒక మిల్లు సూపర్వైజర్ తల్లి, భార్య జానకి, కుమార్తె చాందా ఉన్నారు. వివాహశిధిలో జానకి ఇల్లంతా దివ్యంగా ఉంటే రామూ 'మరణించినట్లు' వార్త వినవస్తుంది. ఒక వర్తకుని అతను హత్య చేసి నట్లు వదంతి. రామూ కుటుంబం కొంపాయి చేరుతుంది. ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు చాందా ప్రేమిస్తుంది. అయితే అమ్మమ్మ గుడ్డిదయ్యేసరికి చాందా ఒక హోటలులో నాట్యంచేసి సంపాదిస్తూ ఉంటుంది. రామూ అసలు మరణించలేదు. జెయిలునుంచి పారిపోయి ఆ హోటలులో మారు రూపంలో ఉంటున్నాడు. హోటలు యజమాని చాందాను నిర్బంధించబోగా రామూ వచ్చి రక్షించి జానకి యింట్లో దిగవిడుస్తాడు. దీపావళికి రామూ అక్కడే ఉండి వెళ్ళిపోతాడు. అంతటితో ఇరుగుపొరుగు జానకి శీలాన్ని శంకిస్తారు. ఇంతలో రామూ హత్య చేశాడన్న వర్తకి బ్రతికివున్నట్లు తెలుస్తుంది. రామూపై నేరం మాఫీ అవుతుంది. కుటుంబం తిరిగి కలుస్తుంది. శ్రీ జి. డి. మడ్గూల్కర్ స్క్రీన్ ప్లే రచించారు. శ్రీ సి. రామచంద్ర సంగీతదర్శకుడు.

★



శ్రీకాంత్ ప్రొడక్షన్స్ "సతీసులోచన"లో అంజలీదేవి.

స రి గ మ లు

ఆర్ట్ ప్రసాదరావు...

ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్ అంటే ఒక సినిమా సంస్థ అంటారు కొందరు — ఒక విజయవంతమైన నిర్మాత అంటారు మరి కొందరు. ఈ రెండూ వినగానే అనుమానాలు వెంకటసుబ్బారావు అంటారు అందరూ

ఈ ఆర్ట్ ప్రసాదరావుగారు చేసే ప్రతిపనీ ఆయనంత హుందాగా, మర్యాదగా, పొందికగా ఉంటుంది. తూచి తూచి అడుగు వేసి చిత్రలోకంలో విజయవంతమైన చిత్రాలు (ఇల్లరికం) తీసిన ఈయన ఇప్పుడు తీస్తున్న చిత్రం నిజంగా చిత్రంగానే ఉంటుందని సినిమావర్గాలు దగ్గరగానే అనుకుంటున్నారు. ఆధ్యాత్మికమూ, వాస్తవికమూ అయిన యువకుల కథ దీని కథ. ఒకలక్ష పత్ని పూజావ్రతుడైన యువకుడు నడచిన, నడిపించిన కథ తగు వేగంతో, రాగంతో నడిపించామని నిర్మాత శ్రీ రావు అన్నారు.

* * *

శ్రీ శ్రీ షో కీ బా కీ

నింగి వేసకునిగుడ్డిన చూపులు. మనోమాత్రంగా మినో లోకంలో ఎప్పుడూ విహారం. గాత్రమాత్రంగా ప్రజాభ్యుదయాన్వేషణ వారిది. 'నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి' అంటున్నట్లు ముక్తి యుక్తంగా సిగరెట్ పట్టు పీలుస్తూ కలిసి శ్రీ శ్రీ గారు ఊహించుకుంటారు 'చిత్ర' కారులు. కాని శ్రీశ్రీ ద్విజాతు అయినా రెండు జన్మలలోను మహాకవే నాకు మహాప్రస్థానం సాగా, నేడు ప్రజాభ్యుదయాల్లోనూ అతనిస్థానం అతనిదే. 'నిజంగానే మానవత్వం ' అని ఆవేదించిన ఆ శ్రీశ్రీ—'జయభేరి' వగైరా చిత్రాలలో 'మానవులలో మహానుభావుడు' అంటూ తీర్మానించిన ఈ శ్రీశ్రీ ఒకటే. మారింది ఆ స్థానం ప్రస్థానం కాదు

★



ఫిల్మాలయావారి 'హమ్ హిందుస్తానీ'లో జయ్‌ముఖర్జీ, హెలెన్.

[illegible]

నీరవ నిశీథి నిర్మానుష్యం! చిక్కటి చిక్కటి చీకటి — చుట్టుముట్టుతున్న బరువైన కుంభవృష్టి కుంటుకుంటూ నడుస్తున్న మనిషి — భయంకర వాతావరణం — దానికి తోడుగా అను మాన పిశాచాలు, నీడగా దూర దూరాల మను షులు మసలే జాడలు — విరుచుకుపడిన గోడలు

అది పిచ్చి గాదా కాదు — అక్కడ పిచ్చి గాదా కాదు అమధ్యనిశీథిలో ఆ చీకటి వీథిలో ఒంట రిగా పోగా పోగా—

పోగాలం దాపురించి, మొహమంతా కేవురించి వికారవికృతరూపంచేసి విన్వెరపడి ఉరిమినట్లు అరచి ఆ చీకటి కడుపులో కదుల్తున్న ఉక్కు పిండం—ఎవడో వాడు ఏమిటో కథ

'హేమా ' అరచాడు ఈ హేమా లేడి పిల్లం వేడినెత్తుటి కూడుకోసం వచ్చిన్న గర్జాను సారం గర్జించి నిర్జీవతే మృగరాజులా గాండ్రిం చాడు అతడు.

అక్షణంలో అతని వేళ్ళమధ్య ఒక మృగ రాజమధ్యమునిక్కి కుక్కిన పేనులా, సింగం పంజాల మధ్య చిక్కిన హరిణంలా— కళకళలాడే కళ్ళు అప్పగించి చూస్తూ చూపుల్లో ప్రాణాలు రాల్చి అంత టితో మేనువాల్చి—కొంత వరకే తప్పరిల్లి తిరిగి లేచి నిలదొక్కుకుని నిలబడింది

అతగాడిచేత వాడి కత్తి నేలరాలింది అతడి కంటిచూపు వెంట వెళ్ళివారి ఆశ్చర్యం అను మానం కళ్ళల్లో చోటు చేసుకున్నాయి

"ఆ! ఎవరే నువ్వు హేమవుకాదూ చెప్పు ఎవరే నువ్వు " అని గర్జించాడు ఏలిన్ మరి అదేం కదల్లేదు ఆమె పెదవి మెదల్లేదు అతని బాధ వదల్లేదు

అప్పుడే తోటలోయనుంచి కుర్రాళ్లు అలా వస్తున్నారు వచ్చారు వాడి రాతకు ఆమె నుదుటి ముంగురులు గెంతి ఆడుకున్నాయి అతని ఆక్రోశం మంటలాగ భగభగమని పిల్లగాలిని కోస్తుంది

అదే చీకటి. అదేరాత్రి అర్ధరాత్రి అదృశ్యం అంతటితో అయిపోయింది

'కట్' అన్న దర్శకత్వం, 'లైట్స్' అన్న సహ దర్శకత్వం, 'హమ్మయ్య' అన్న నటీ నటులు, 'ఓ కే' అన్న ఆది కంఠం, 'సినిమా ఇది సినిమా' అని హెచ్చరించాయి

ప్రసాద్ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి తృతీయ చిత్రం కోడి పై ముక్కం చిత్రానికి ఇదమిత్థంగా నామ కరణం జరగలేదు దర్శకుడు ప్రత్యగాత్మ, రచన శ్రీశ్రీ, సంగీతం రాజేశ్వరరావు

ఆ భయానకమట్టంలో అతగాడుగా వచ్చి నాథం, హేమగా కనుపించిన 'ఆమె'గా కృష్ణ కుమారి కృషి చేశారు

నాగేశ్వరరావు, గిరిజ, రేలంగి, గుమ్మడి, రమణా రెడ్డి ఇదితరులు కూడా నటిస్తున్న ఈ చిత్రం తెలుగు తెరకు సరికొత్త కథ నివ్వతిది ★

పిలుపులో సొగసు

నితాంతలతాంత సురభి వసంత సీమ—ప్రశాంత సాయం సమయం ఇద్దరు ప్రేయసీ ప్రియుల హృదయ వీణల ఏకరాగ సమన్వయం ఆ రాగం పరస్పర హృదయానుమతరాగం! దాన్ని 'అనురాగం' అంటే అందరికీ తెలుస్తుంది

'పిలువని పిలుపాలి — నీ
 వని పిలుపాలి —
సొగసులు కలిపే తీరులలో
సొగసులు తమకే తెలియాలి —
మాటలు నేర్చిన జాబిలికే
మనసు తెలిపిన రాణివికే —'

ఇలా పాట అనురాగంలో అన్యోన్యంగా విన వస్తున్నది పీరో ప్రేమకథ సుఖానికో దుఃఖానికో పాటూపాటుని తీయండియని పాటల బాటల వడి ముందుకుసాగుతున్న ఆ వనంయో వనంలా పరువంతో పరిమళిస్తూ పరవశింప చేస్తున్నది

ఇటీవల అప్పుడప్పుడు ఈ యువ ప్రేమికులు అక్కడక్కడ సిని మానవుం తెదురవుతూ తమ 'పెండ్లి పిలుపు' కోసం మార్చిలో వయినా టి వి యస్ ప్రొడక్షన్స్ ద్వారా పంపిస్తామని వాగ్దానం చేస్తున్నారు ఆ జంటను మధు అనూరాధ అని పిలుస్తారు

అలా పిలిపించుకుంటూ, పిలుచుకుంటూ ఎన్ టి రామారావు, దేవిక నటిస్తున్న ఈ చిత్రం కనవట్టయిన కథతో నవరస ఘట్టంగా తయారయింది కన్నాంబ, రేలంగి, పి యస్ ఆర్, గిరిజ, కె వి యస్ శర్మ, నిర్మల, పేకేటి, తదితరులు కూడా నటిస్తున్నారు నాగయ్య అతిథి నటుడు కథకుడు తూలికా భూషణ్, ఆత్రేయ మాటలు, పాటలు శ్రీ శ్రీ, ఆరుద్ర, ఆత్రేయ సంగీతం కె (అమరసందేశం) ప్రసాదరావు, దర్శకుడు ఆమంచర్ల శేషగిరిరావు, కెమెరా బుల్ బులే, నిర్మాత దినవహి భాస్కర నారాయణ జనవరి 29, 30, 31 తేదీలలో పై దృశ్యాలు వండలూరు వద్ద చిత్రీకరించారు అన్నట్టు ఆ యుగళగీతం శ్రీ శ్రీ పాట. ★



లలితకళానికేతన్ వారి 'భక్తజయదేవ'లో నాగేశ్వరరావు, అంజలి



ఉదయా స్టూడియోస్ వారి 'సీత' (లవ–కుశ)లో దృశ్యం.

తియ్యబోయే చిత్రం ఎంత సక్సెస్ఫుల్‌గా వుం టాలో ఇప్పట్నుంచే కట్టుదిట్టం చెయ్యాలిగాదు వ. ద.

ఐనా తనకు దర్శకుడయ్యే యోగం వున్నదో లేదోనని వ. ద. 'స్ట్రగుల్' అయ్యాడు. శాస్త్ర విర్ధకుని జ్యోతిష్కుడి దగ్గరకుపోయి చెయ్యి చూపించాడు. జోతిష్కుడు ఆ చేతిని కిందకూ, పైదుకూతిప్పి దీక్షగా చూసి చూసి టపీమని 'జూమ్ లెన్స్' దృష్టివేసి, జేష్కోమని కేక వేశాడు

"ఏమైంది ?" అన్నాడు వ. ద.

"బ్రహ్మాండమైన చిత్రరేఖ. అంటే 'సినీ లైన్'—రెండు జెర్రిపోతుల లావున ఈ చివర నుంచి ఆ చివరకు ప్రాకిపోతోంది. అక్కడితో చెయ్యి ఐపోయిందిగాని, లేకపోతే అది ఇంకా ఎంత దూరం పోయేదో !" అన్నాడు జ్యోతిష్కుడు.

"ఏమిటది ?" అన్నాడు వ. ద. అర్థంకాక చూస్తూ.

"చిత్రరేఖండీ. చేతుల్లోవుండే మామూలు రేఖలతోపాటు ఈమధ్య ఈ చిత్ర రేఖలు కూడా 'ఫారమ్' అవుతున్నాయి ఈ రేఖగలవాడు సినీ ఫీల్డు మ (బ్రాక్టర్లతో దున్నేసి, మేడలుకట్టేసి, రాజై వూరుకుంటాడు. అందులో మన రేఖ సామాన్యమైందికాదు—చూడండి ఇదో" అన్నాడు జ్యోతిష్కుడు.

"నిజంగానా ?" అన్నాడు వ. ద. హీరోయిన్ లాగా కనురెప్పలుకొట్టి విదిలిస్తూ.

"నిజంగాను ఏమిటండీ, ప్రత్యక్షంగా కని పిస్తువుంటేనూ. ఇంక నేను మీతో కూడా వుండా ల్సిందే."

"ఎందుకేమిటి ?"

"ఎందుకేమిటేమిటి ? అడుగడుక్కీ మీకింత అశుభమూ శుభమూ చెబుతూ వుండటానికి దానికి

"అట్లాగేలెండి. ఆ రోజు రానీండి"

"శుభం"

"అభం అవి కూడా అనేయండి" అన్నాడు వ. ద.—అతని చేతిలో రూపాయి నోటు పెడుతూ:

* * *

వ. ద. రూములోని గోడమీదవున్న కాలెండర్లో ఎనిమిది కాగితాలు చిరిగాయి....వ. ద. 'ద' అయ్యాడు—అదే దర్శకుడయ్యాడు !

"నేను వేరే రచయితను పెట్టుకుంటాను. అందుకు అనుమతించండి" అన్నాడు నవ దర్శ కుడు అవుతూనే

"ఏం—పీడేమయ్యాడు ?" అన్నాడు నిర్మాత.

"ఐడియాలు రావటంలేదు. కాకపోయినా సాంఘికజీవితాన్ని అద్దంలో చూపించదలచు కున్నాను."

"అంటే సినిమా అంతా అద్దంలోనే తీస్తా వా ఏమిటి ?" అన్నాడు నిర్మాత ఆత్రుతగా లేస్తూ.


"అది కాదులెండి ఐనా టైటిల్స్ అద్దంలోనే చూపిస్తున్నాను మళ్ళీ చివరన అద్దంమీదే 'ఎండ్ చేస్తా'వన్నమాట. అంతా కొత్త టెక్నిక్‌తో తీద్దా మని"

"దానికి కొత్త కవి ఎందుకు ?"

"దానికేకాదు. మిగతా కథ కమామీషూ...."



ప్రసాద్ ప్రొడక్షన్స్ 'భార్యాభర్తలు'లో రేలంగి సంసారం.



భరణివారి 'బాటసారి' లో జానకి, నాగేశ్వరరావు.

"సరే" అని వూరుకున్నాడు నిర్మాత—డబ్బు తక్కువ ఇవ్వవచ్చుగదా అని

ఆ తర్వాత దర్శకుడు, కథకుడూ కమామీష కుడూ ఐన యువకుడిని తీసుకొచ్చాడు.

"ఇతను ఇట్లా వున్నాడనా ! సామాన్యుడుకాడు. నిర్మాతగారూ ! మహా కవి లక్షణాలు గలవాడు"

"ఆ, నామొహం —ఓ నా మహాకవిని" అన్నాడు యువ కవి నవ్వుతూ.

"చూశారా చూశారా బ్రిలియంట్ మాట న్నాడు. జీనియస్సండీ"

"ఏమిటి మీ కథ ?" అన్నాడు నిర్మాత కవిని.

"సినిమా కథేననుకోండి. ఐతే కొత్తరకంగా వుంటుంది. ప్లెయిన్ సబ్జెక్టు...."

"అది కాదు. మీరేం తీసుకుంటారో ఏమిటో.."

"మీ ఇష్టం...నేనేమి ..."

"అట్లాకాదు. ఇది 'ఫెయిర్ కండిషన్స్' రూము. అంతా నిక్కచ్చి వ్యవహారం"

"మీయిష్టం అనేశానుగా"

"సరే....అన్నట్టు మీ కథలో సెంటిమెంటు వుందా లేదా ?" అన్నాడు నిర్మాత అది చెప్పండి ముందన్నట్టు.

"మీదంతా సెంటిమెంటాలటీ. ఆ మెంటాలటీ మరి మారదు" అన్నాడు దర్శకుడు.

"సెంటిమెంటులేకుండా నువ్వేం చిత్రం తీస్తావయ్యా ?" అన్నాడు నిర్మాత దూకుడుగా.

"మీకు ఈ సెంటిమెంటు పిచ్చి బాగా పట్టుకుంది. మిమ్మల్నందర్నీ తీసుకెళ్ళి సెంటిమెంటల్ హాస్పిటల్‌లో పారెయ్యాలి" అన్నాడు దర్శకుడు మాట కొద్దిగా జోరయినా అతను గసరకుండా వుండేందుకు నవ్వేస్తూ.

"నాసెటాల్. ఐడోంట్" అన్నాడు నిర్మాత రుసరుసలాడుతూ.

(ఆ)దర్శకత్వం

"ఐతే సెంటిమెంటు వుండాలని తమ పట్టుదలా ?" అన్నాడు యువ కవి.

"ఆహా విధిగా"

"వుంచుదామండీ ఐతేనూ. కాకపోయినా సెంటిమెంటు పిప్పరమెంటు వంటిదన్నారు" అన్నాడు యువ కవి నవ దర్శకుడితో.

"నేను అనలేదు....ఐతే కథ దెబ్బతింటుంది"

"ఎందుకు తింటుందయ్యా—మరింత బలం వస్తుంది. స్టోరీకి టానిక్‌లాంటిది సెంటిమెంట్' అన్నాడు నిర్మాత.

"స్టోరీ వీక్ ఐనప్పుడుకదా టానిక్ అవసరం" అని దర్శకుడి వాదం.

"నాన్సెన్స్" అన్నాడు నిర్మాత. ఒప్పుకోలేదు. సెంటిమెంట్ జోడించటానికి దర్శకుడు అంగీకరించ తప్పలేదు!

యువ కవీ, నవ దర్శకుడూ సబ్జెక్టుమీద కూచున్నారు. అట్లా కొన్నాళ్ళు కూచున్నాక, ఒక నాడు లేచారు.

"ఐంది—అమ్మయ్య" అన్నాడు దర్శకుడు.

"అమ్మయ్య—ఐంది" అని కరక్టు చేశాడుకవి.

ఇద్దరూ కలిసి నిర్మాతకు వినిపించారు.

"ఏమిటిది—హాస్యమో ?" అన్నాడు నిర్మాత.

"హాస్యానికి చోటులేదండీ. హాస్యంకాదు—ఈ రకం కథలో. ."

"టేడియస్‌గా వుంటుంది"

"పిక్చరైజేషనల్ అవేవీ వుండవు"

మళ్ళీ మాట్లాడుకున్నారు—పోట్లాడుకున్నారు హీరోకి ఒక ఫ్రెండునుపెట్టి దాన్ని హాస్య పాత్రను చెయ్యమన్నాడు నిర్మాత.

"నా ఆదర్శం !" అనుకున్నాడు దర్శకుడు.

అతని ఆదర్శం దమ్మిడీ పని చెయ్యలేదు. హాస్య పాత్ర ప్రవేశించింది. తర్వాత పాత్రల నిర్ణయం చేశాడు నిర్మాత. స్టార్‌వాల్యూ వుండాలని హీరోయిన్ పాత్రకు పెద్ద తారను తీసుకోవాలన్నాడు.

"పెద్ద తారలు వద్దండీ చెప్పినట్టు వినరు. మనం ఒకటిఅంటే వాళ్ళు ఒకటి అంటారు. కొత్తమ్మాయిని...."

"కొత్తమ్మాయా, సింగినాదమా—అదేం పనికి రాదు. స్టార్ లేకుండా నువ్వు చిత్రం తీస్తావా—నన్ను మన్ను తినమనా ఏమిటి నీ ఉద్దేశం ?" అన్నాడు నిర్మాత కోపంగా.

దర్శకుడు దెబ్బతిన్నాడు 'మీ యిష్టం' అన్నాడు.

నిర్మాతా దర్శకుడూ పెద్ద తార ఇంటికి వెళ్ళారు. ఆమెకు కథ చెప్పారు.

"చెప్పు లేదు" అన్నదామె, లిప్‌స్టిక్ పెదవిని ముందుకుతోస్తూ.

"కొత్త టెక్నిక్‌ఖండి. అనవసరంగా హీరోయిన్‌కూ, హీరోకూ పాటలూ అవీ పెట్టి .." ఆగబోయాడు దర్శకుడు.

"బలేవారే, హీరోయిన్‌కు పాటలు అనవసరం అని మీరు అనగా చూశాను. ఇంకా కొత్తగా!—అనుభవం కావాలి" అన్నదామె నిర్మాతతో.

"హీరోవెళ్ళిపోయాక, ఆమె ఒంటరిదైపోయింది చూడూ, అక్కడో పాథటిక్ పాట పెట్టు' అన్నాడు నిర్మాత.

"రియాలటీకి ఎగినెస్టు నిర్మాతగారూ" అన్నాడు దర్శకుడు.

"ఏమీకాదు. ఇన్ని చిత్రాల్లో వుండగా లేనిది ఇందులోవచ్చిందా! సినిమా సినిమాలే" అన్నాడునిర్మాత.

"ఐనా నా పాత్ర గురించి ఇంకొంస్త మాట్లాడాలి. ఎక్కడో బరువు చాలనట్టు ఫీలయ్యాను" అన్నది తార.

'నా ఆదర్శమా' అనుకున్నాడు దర్శకుడు పైకి చూస్తూ. ఆ తర్వాత కవీ, హీరోయినూ కూచుని పాత్రను మార్చారు. నిర్మాత మెచ్చుకున్నాడు దర్శకుడికి ఏంచెయ్యాలో పాలుపోలేదు !

సెట్టుమీదకువెళ్ళేముందు చూసుకుంటే తను మొదట రాసుకున్న కథకూ ఈ కథకూ ఏమాత్రమూ పోలికలులేవు. తాను అనుకున్నవన్నీ అడ్డం కాసాగాయి.

ప్రప్రథమ దినం—కాల్ షీటు, హీరోయిన్ ఇల్లు వేశారు. సెట్టు చాలా వాస్తవికంగా వున్నది. పూరి గుడిసె, కోళ్ళు, చెత్త, మట్టిదిబ్బలూ అంతా చాలా బీదరికంగా వున్నది. ఆ సెట్టులో హీరోయిన్ వుండగా, అప్పులాళ్ళువచ్చి ఆమెను కొట్టే సీను తియ్యాలని నిర్మాత ఆదేశం. అదేట సెంటిమెంటు !

కాల్‌షీట్లో నాల్గు గంటలకాలం గడిచిపోయాక హీరోయిన్ ప్రవేశించింది—నవనాగరీకంగా

దర్శకుడు మొత్తుకున్నాడు. చాలా బీదగా వుండాలన్నాడు.

"ఇదేమిటండీ, బీదగా ఎట్లా ? గ్లామర్ లేకపోతే నా అభిమాన ప్రేక్షకులు ఎట్లా సహిస్తారూ" అన్నదామె. అంతలోనే సెట్టంతా కలియజూసి, 'ఏమిటీ సెట్టు ? హీరోయిన్ యిల్లు ఎంత పూరికొంపయినా, కాస్త పూలచెట్లూ, చక్కని దాలీ, ఒక అందమూ వుండాలి ఏమిటీ చండాలం?" అన్నదామె నిర్మాత వెంటనే ఆర్టు డైరక్టరుకు కబురు పెట్టి, సెట్టంతా అందంగా వెయ్యమన్నాడు.

"అది కాదండీ. కథలో మనకు ఏమిటంటే...." అనబోతున్నాడు దర్శకుడు.

"ఏమి కథయ్యా చెప్పినట్టు తియ్యి. ఓ అందమూ లేక చందమూ లేక ఏం తీస్తావయ్యా సినిమా? వెయ్యవయ్యా, ఆచార్ గ్రౌండులో చందమామను వెయ్యి" అని గట్టిగా ఆదేశించాడు ఆర్టువాళ్ళను.

"ఇది డేసీను కదా" అన్నాడుదర్శకుడుఅసిస్టెంటు.

"డే ఏమిటి, నైట్‌గా మార్చండి చందమామ లేకుండా హీరోయిన్ యిల్లా నువ్వునా" అని కోప్పడ్డాడు నిర్మాత.

దర్శకుడికి కాళ్ళూ చేతులూ ఆడలేదు. సెట్టు మార్చటానికిగాను ఆరోజు కాల్‌షీట్ కాన్సిల్ చేసి వెళ్ళిపోయింది హీరోయిన్.

నాలుగు గోడల మధ్య చాపమీద వెల్లకిలా పడుకుని చుట్టూ చూశాడు దర్శకుడు ! 'నా ఆదర్శాలు' అనుకున్నాడు ఓ సారి. ఇంకాస్సేపటికి లేచి కూచుని 'నా ఆదర్శాలు, నా ఆదర్శాలు' అన్నాడు. ఈసారి గట్టిగానే. ★

తావలచినదిరంభ

(23-వ పేజీ తరువాయి)

"డియర్ విశ్వం,

నేను పెళ్లి చేసుకుంటున్నానని తెల్పడానికి ఇందులో పంపుతున్న శుభలేఖ ఒక్కటే చాలును. కాని, ఒకప్పుడు నువ్వూ నేనూ వర్ణాంతర వివాహాలపై చర్చించాం. ఆనాడు నువ్వొక భోగం పిల్లను పెళ్లి చేసుకుంటానంటే, నేను నీకొక సలహా నిచ్చాను. అందువల్ల ఆనాటి నా మాటల్నీ, ఈనాటి నా చర్యనూ సమన్వయించుకొనవలసిన అవసరం వుండినందున నీకీ ఉత్తరం రాస్తున్నాను.

ఆనాడు నీ కటువంటి సలహా నివ్వడానికి కారణం అప్పటి నీ మనస్థితి. మానసికంగా నీవు నీ స్వగృహ వాతావరణంతో విసుగెత్తి వున్నావు. అందువలన నువ్వొక మార్పు కోరుతూ, పద్మని వివాహం చేసుకుంటే అది లభిస్తుందని ఆశించావు. మనలాంటి యువకులంతా ఈ పాత వాతావరణం వదిలిపోయి, మన జీవితాలలో నూతనత్వం రావాలని ఆశిస్తున్నారు. కాని దానికోసం ఏవో మనం పూర్తిగా హర్షించలేని పనులుచేసి, తప్పించు కోవాలనుకోవడం ఒక రకమైన "ఎస్కేపిజమ్" లాంటిది. మనలో పూర్తి పరిణామం వచ్చిననాడే మనం నూతన సంఘాన్ని సృష్టించగలం.

నీకు పాత వాతావరణం వదిలిపోవడానికి పద్మనే వివాహమాడక్కరలేదనీ, మన కులంలోనే ఒక చక్కని, చదువుకున్న అమ్మాయిని చేసుకోమనీ చెప్పాను. ఎందుకంటే నీకు పద్మని పెళ్లి చేసుకోవాలని వున్నా, దానివల్ల వచ్చే పరిణామాల్ని నువ్వు ఎదుర్కొనడానికి జంకుతున్నట్లు నాకు తట్టింది. పైగా నీ దృష్టిలో, దానివల్ల నువ్వు, పద్మని ఉద్ధరిస్తున్నట్లూ, సంఘ సంస్కరణ చేస్తున్నట్లూ, నీ తల్లితండ్రులకు దూరమయ్యే మహత్తర త్యాగం చేస్తున్నట్లూ వుంది. నీ మాటల ద్వారా, నువ్వు ఈ కార్యాన్ని చెయ్యలేవనీ, చేసినా నువ్వూ, పద్మా జీవితాంతం ఒకరి నొకరు సాధించుకుంటారనీ నేను గ్రహించాను. అందువలననే నిన్నాపని చెయ్యవద్దని సలహా నిచ్చాను. అది నువ్వు పాటించినట్లూ, నీ వివాహం నిశ్చయమైనట్లూ మీ నాన్నగారి ద్వారా తెలిసింది.

ఇప్పుడు నేను చెప్పబోయే విషయమేమిటంటే, ఆ సలహా నీ కోసమూ, నీలాటి వ్యక్తుల కోసమూ ఇచ్చినదేగాని, నా నిజమైన వుద్దేశం అది కాదు. అందువల్ల నా స్వంత అభిప్రాయాల్ననుసరించి నేను పెళ్లి చేసుకుంటున్నాను.

అసలు, ఇది ఎలా జరిగిందంటే ఈమధ్య మా నాన్నకి మళ్లీ మన వూరు బదిలీ అవడంవల్ల సెలవలకి అక్కడికివెళ్లి మోటారు సైకిలుమీద తెగ తిరుగుతుండేవాణ్ని. ఒకనాడు మంచి స్పీడులో పోతూండగా ఒక చిన్న సందులో మలుపు తిరుగుతూ ఒక ఇంటి ముందు గోడకు 'డాష్' ఇచ్చేశాను నేను సైకిలుమీదనుంచి ఎగిరి, పదిగజాల దూరంలో పడిపోయి, స్పృహ తప్పిపోయాను. అప్పుడు చాలా గొడవ జరిగి వుంటుంది. కాని నాకేమీ తెలియదు.

కళ్ళు తెరిచేటప్పటికి నేను స్వర్గంలో వున్నానో, మరే లోకంలో వున్నానో తెలియలేదు. ఎందుకంటే చక్కని మేడమీద గదిలో, అందమైన మంచం మీద, తెల్లని పరుపుపై నేను పడుకుని వుండగా నా ప్రక్కన రంభ (తరవాత తెలిసింది రంభ కాదటగానీ, రంభకు వారసురాలేనట) కూచొని తళుక్కుని మెరిసే కళ్లతో నన్ను జూస్తూ, "ఏమండీ, ఎలావుంది? కాఫీ త్రాగుతారా?" అని అడిగింది.

కాఫీ త్రాగిన తరువాత మరి జీవితంలో భగవంతుడిచ్చిన ఈ 'ఛాన్సు' వృధా చేసుకోకూడదని, ఆ రంభని పరిచయం చేసుకోవడమే కాకుండా, "నిన్ను పెళ్లి చేసుకోవాలని వుంది" అని చెప్పాను. రంభ సిగ్గు పడింది. నేను ముందూ వెనకా చూడకుండా, రంభని దగ్గరకు లాక్కొని, ముద్దెట్టుకున్నాను.

తరువాత రంభ అక్కయ్యవచ్చి గోల పెట్టింది. ఏదో—వాళ్లింటిముందర మోటారు సైకిలు ప్రమాదానికి గురై, పడిపోయానని జాలి దల్చి ఇంట్లోకి తీసుకువచ్చి, వుపచారాలు చేస్తే ఈ వెకిలి చేష్టలేమిటంది. నేను వెంటనే లేచి, "ఈ పిల్లని నా కిచ్చి పెళ్లి చేస్తారా? లేకపోతే ఈ మేడ మీదనుంచి క్రిందకు దూకమంటారా?" అని అడిగాను.

నేనలా అనగానే అక్కచెల్లెళ్లిద్దరూ, ఒకరి మొహం ఒకరు చూసుకొని నవ్వుకొన్నారు. దాంతో వాళ్లిద్దరూ అందు కంగీకరించినట్లు స్పష్టమైంది. రంభ అక్క, పెద్దవాళ్లతో మాట్లాడి ముహూర్తం నిర్ణయించమంది. రంభకి కూడా అలాటి చాదస్తం ఉన్నట్లున్నాయి. నేను, నాకాబోయే భార్యను తృప్తిపరచాలని, "సరే" నన్నాను.

నా గాయాలు రెండు రోజుల్లో మానిపోయాక మా యింటిదగ్గరికి ఆ అమ్మాయిని తీసుకువెళ్లి, మా నాన్నకి చూపించి, మే మిద్దరం పెళ్లి చేసుకోబోతున్నామని చెప్పాను. మా నాన్న సరే నన్నారు. అమ్మ కూడా ఒప్పుకుంది. ఆ అమ్మాయిది భోగం కులం అని వాళ్లకు తెలుసు.

వాళ్ళు అంత సులభంగా ఎలా ఒప్పుకున్నారా? అని నువ్వు ఆశ్చర్యపడవచ్చు. మా నాన్న పరమ ఛాందసుడని నీకు తెలుసు. ఆయనకు తెలియని శాస్త్రాలూ, పురాణాలూ లేవు. కాని ఆయన ఏమాత్రం అడ్డు పెట్టలేదు. ఆయన అడ్డుపెట్టినా నేను లక్ష్యం చెయ్యనని ఆయనకు తెలుసు

ఎందుకంటావా, సమాజం నానాటికి ముందుకు పోతూంది. వర్ణవ్యవస్థగానీ, మరి ఏ యితర మత వ్యవస్థగానీ, సమాజాన్ని బాల్యావస్థలో సరియైన దారిలో ముందుకు తీసుకుపోవడానికే పుట్టాయి. కాని సమాజం కొంత ఎదిగిన తరువాత అవి అనవసరం.

మనం చిన్నప్పుడు, పాతాళలోకం, దేవలోకం, ఆటలు ఆడుకునేవాళ్లం. ఆ వయస్సుకు, ఆ వూహాలు గొప్పవిగా కన్పిస్తాయి. పెద్దయిన తరువాత హాస్యానికైనా మా పందిరిపట్టె మంచంక్రింద పాతాళలోకం వుందంటే, ఎంత అసహ్యంగా వుంటుంది. ఆనాడు చిన్నతనంలో మనకు అంత స్పష్టంగా ప్రత్యక్షమైనవన్నీ, మనం వయస్సులో కొన్ని సంవత్సరాలు పెరగగానే, అవి చాలా నిస్సారమైన అబద్ధాలకింద రుజువైపోతాయి.

నేడు సంఘం చాలా ముందుకు వెళ్లింది. వర్ణవ్యవస్థను మనం నిరసిస్తున్నాం. అందులోంచి ఎలాగైనా బయట పడాలని చూస్తున్నాం. అది మన సమాజంయొక్క 'బాల్యం'లో ఉపకరించిన అబద్ధమని తెలుసుకొని, నేడు మనం విజ్ఞానాన్ని పెంపొందించుకొని, పురాతన ఛాందస భావాల్ని వదిలించుకొంటున్నాం.

నేను ఆ పిల్లనే ప్రేమించాను కాబట్టే పెళ్లి చేసుకుంటున్నాను. ఆమెను వుద్ధరిస్తున్నానని అనుకోను. పైగా రంభ తప్ప ప్రపంచంలో ఇంతవరకూ నాకు నచ్చరు, నచ్చబోరు అనుకొని ఆమెను వివాహమాడుతున్నాను.

ఒకవేళ సంఘంలో కొంతమంది చీడ పురుగులు మమ్మల్ని వెలివేస్తారా—వాళ్ళే వోడి పోతారు. ఆర్థికంగా మా కేమీ లోటు లేదు. నేటి సంఘ వ్యవస్థలో ఆర్థికంగా బలవంతులైన వాళ్లదే అగ్రస్థానం. లేదూ--సోషలిజమే వస్తే—అప్పుడే వర్ణ సమస్యేలేదు రంభ ఒకవేళ భోగం పిల్లకాకపోవచ్చు. ముస్లింకానీ, క్రిస్టియన్‌కానీ, ఏ మతమైనాకానీ, నా రంభకాక తప్పదు.

అన్నట్లు ఈ రంభ ఎవరోకాదు నీకు కూడా స్నేహితురాలే. మన పద్మ. ఈ అయిదారేళ్ల లోనూ ఎంతో మారిపోయి, చాలా అందంగా, నాజూకుగా తయారైంది. మా వివాహానికి నువ్వు తప్పక రావాలి.

ఇట్లు
నీ శీను"

విశ్వానికి విశ్వమంతా గిర్రున తిరుగుతున్నట్లయింది. తన స్నేహితుడు శీను—ఆనాడు పరధ్యానంలో తను తాగడం మానేసిన—తన కాఫీ త్రాగేసి తనకోసం వేరొక కప్పు కాఫీకి, తన ఖర్చుమీదే ఆర్డరిచ్చాడు. ఈనాడు తను ప్రేమించి, కలలుగన్న యువతిని తన కళ్లముందరే ఎత్తుకుపోయి, పెళ్లి చేసుకుంటున్నాడు. చిన్నప్పుడు తామందరం కలిసి వేసిన "బాల నాగమ్మ" నాటకంలో శీను మాయల ఫకీరు వేషం వేశాడు జీవితంలో కూడా వాడు తన పాలిటి 'మాయల ఫకీరు'గానే మారాడు

పద్మలోవున్న అందం, ఆకర్షణా ఎవర్నైనా మైమరిపిస్తాయి. అందుకే పద్మని చూసీ చూడగానే శీను పెళ్లి చేసుకుంటానని వుంటాడు. మూడేళ్ళ క్రిందటే తను పద్మని పెళ్లాడదామనుకొన్నాడు. కాని తెగింపు లేక పోయింది.

విశ్వం ఆలోచిస్తూ, సినిమాతార ఫోటో వైపు చూశాడు. ఫోటోలో లవె, "ఏదైనా చెయ్యి జారిపోయిం తరువాతే దాని విలువ తెలుస్తుంది' అన్నట్లుగా చూసింది ★

ముఖచిత్రం కథ

(15-వ పేజీ తరువాయి)

వల్ల అంజలి అలసి సెట్ పైనే స్పృహతప్పి పడిపోయిన రోజులున్నవి. చన్నీళ్ళు ముఖాన కొట్టి లేపితే, ఏదో ఘోరమైన తప్పు చేసినట్లు భావించి టెక్నీషియనులకు అంజలి క్షమాపణ చెప్పేవారు. అంత హడావుడితో, శ్రమపై తీసిన చిత్రంలోనే ఆమె అద్వితీయంగా నటించారు. ఆ రోజులలో కళకు జీవిత మర్పించిన సిద్ధులైనారు. ఆమె దీక్షకు, అందులో ఆమె నటనకు ఎంతటి సత్కారమైనా చాలదు. విశిష్ట నటుడు లారెన్స్ ఒలీవియర్‌కు బ్రిటన్ 'సర్' బిరుదమిచ్చింది. అభ్యుదయ పాశ్చాత్యదేశాలలో విశిష్ట నట నటుల గౌరవార్థం తపాలా బిళ్ళలు వేశారు. ఇక్కడ మన ఆంధ్రదేశంలో ముఖచిత్రాలే కొందరికి కష్టం కలిగిస్తున్నవి. అదే మనకూ వారికీ భేదం.

అర్టిస్టుల కోఆపరేషన్‌కు నాటి శ్రీ లక్ష్మమ్మ అంజలి విశిష్ట నిదర్శనంగా ఉదహరించవచ్చు. నేడు కూడా చిత్ర నిర్మాణంలో సహకరించే తారలలో ఒకరిగా అంజలిని ఎవరైనా పేర్కొంటారు. రెండు మూడు చిత్రాల నిర్మాణానికి 'స్టార్ ట్రబుల్' వల్ల బ్రేకు పడితే నిర్మాతలు అంజలి సహాయం అభ్యర్థించారు. అంటే ఆమె ఎంత మంచితనం సంపాదించుకొని వున్నారో వూహించవచ్చు. అతి చిన్న పాత్రలు (పాండురంగ మహాత్మ్యం", "బాల నాగమ్మ") కూడా ఆమె ఒప్పుకోవడం ఈ సహకారానికి మరొక నిదర్శనం.

పాత్రకు అతివ్యాప్తి దోషం

అయితే ఈమెతో వచ్చిన చిక్కు అల్లా కొన్ని చిత్రాలలో తన పాత్రకు అత్యధిక ప్రాధాన్యమిచ్చి వుండడం. ముఖ్యంగా "ఋణానుబంధం" వంటి స్వంతచిత్రాలలో ఈ 'అతి వ్యాప్తి దోషం' కొట్టవచ్చినట్లు కన్పిస్తుంది. తెలుగురంగంలోని చాలా పెద్ద ఫిలిం కంపెనీలు అయిన మూడు నాల్గింటిలో ఆమె నటించనేలేదు. పెద్ద దర్శకులైన ఇద్దరు ముగ్గురు వద్ద పని చేసే అవకాశం కూడా ఆమెకు లభించలేదు ఎక్కువగా చిన్న కంపెనీలలో "చిన్న దర్శకులతో" పని చేశారు. అయినా వాటిలో ఆమె నటన చిరస్మరణీయమంటే ఆమె వ్యుత్పన్నత ఒక ముఖ్య కారణం. ఏ భావమైనా పలికే లేత వదనం ఆమెది (ఎక్స్‌ప్రెసివ్ ఫేస్). ఎన్ని క్షణాలైనా ఒకే భావ ముద్ర ధరించగల పటిమ ఆమెకు వున్నది. సతతం అమాయకతను ప్రకటించే ఆమె కళ్ళు ఇంతలో కోరచూపులు, అంతలో కొంటె చూపులూ ప్రదర్శించగలవు కొంటెతనంతో చిలిపినవ్వు జోడించడంలో ఆమె ఒక ప్రత్యేకత సంపాదించుకొన్నారు. అంగికాభినయానికి అధిక ప్రాధాన్యమిచ్చారు.

ఇంత ప్రతిభ వుండి కూడా స్వంత చిత్రమనేసరికి తన పాత్రను కృత్రిమంగా, మహోకృత్రిమంగా సృష్టించుకొని నటించ ప్రయత్నించినప్పుడల్లా ఆమె విఫలమైనారు. నటి తన హోదాను, తనబాధ్యతను విస్మరించి సంచరించినప్పుడల్లా అపజయం పొందారు. అంజలిలోని నటిని నిర్మాత్రి అనే నిశీధి పట్టినప్పుడల్లా అభినయకళ వెలుగు మరుగైనది. శ్రీ సామ్యూల్ గోల్డ్విన్ (సీనియర్) చెప్పిన నీతిని—"తారలను సృష్టించేది కథ, తారలు కథను సృష్టించలేరు. చెడ్డ కథలవల్ల తారల ప్రకాశం తగ్గుతుంది" అన్న విషయాలన—అంజలి పిక్చర్స్ పాటించివుంటే కొన్ని చిత్రాలలో అంజలి కృత్రిమనటన కన్పించేదికాదు. ఆమె ప్రతిభ యింకా పెరిగి వుండేది; ప్రకాశించి వుండేది.

స్వయం బాధ్యతవల్ల కొద్ది చిత్రాలలో అంజలి నూటికి ఏభయి పాళ్ళు రాణించకపోతే ఇతరుల బాధ్యతవల్ల మరికొన్నిటిలో, నటనలో ఉన్నత శిఖరాలను అందుకొనలేకపోయారు. ఎంతటి తారకైనా నటన శక్తిలో నిమ్నోన్నతాలు తప్పవు. హిందీ, తమిళ, తెలుగు రంగాల అంజలికీ ఈ సూత్రం వర్తించింది.

సమష్టి సృష్టిలో బాధ్యతలు

తారలు బాగా నటిస్తే అది వారి గొప్ప, బాగా నటించకపోతే టెక్నీషియనులది (దర్శకుడు, కథకుడు....) బాధ్యత అన్నది సినీ రంగంలో చెల్లుబడి అవుతున్నది. సమష్టి సృష్టి అయిన సినిమాలో కీర్తినీ, అపకీర్తినీ అందరూ పంచుకోవలసి వుంటుంది. ఇటు అంజలి విషయంలోనేమి, అటు మరెవ్వరి విషయంలోనేమి అభినయ ప్రమాణం సాధారణంగా దిగి పోతున్నది. ఎన్నికలలో ఒక పార్టీ తమ గతవైభవంగురించి చెప్పుకొన్నట్లు ఎంత సేపటికీ భారత తారల గత శక్తే ఘనంగా చెప్పుకొనవలసివస్తున్నది. దర్శక కళకు ప్రాధాన్యంపోయి, పట్టుమని పది నిమిషాలు సృజనాత్మకంగా ఆలోచించే తీరిక కథకులకు, నటించే తీరుబాటు తారలకూ లేక సెట్లు, దుస్తులు నాట్యాలు, స్కోపులూ అనే ఆడంబరాలు పెరిగి అసలు సిసలు అభినయశక్తి అడుగున పడి పోతున్నది. క్షీణిస్తున్నది. కలకత్తాతో సహా మొత్తం భారతదేశ స్థితే అలావుంది. ఫ్రాన్సు, ఇటలీ, ఉభయ జర్మనీలు, హాలీవుడ్ అభినయ ప్రమాణంలో ఎంత ముందుకు పోతూ వుంటే భారతదేశం ముఖ్యంగా ఆంధ్ర, అంత వెనుకకు పోతున్నది. ఉత్తమ నటనపోయి, 'ఉత్త' నటన మిగులుతున్నది.

ఈ సంవత్సరంలోనే నూరు చిత్రాల నోము పూర్తిచేసుకొంటున్నారు, అంజలి. మరొక్క మారు అంజలి అసలు ప్రతిభ అంతా గోచరించే చిత్రంకోసం నిరీక్షించుదాము.

— బొమ్మకంటి సుబ్బారావు.

గళ్లనుడికట్టు-41

ఆధారాలు

ఈవారం నుడికట్టులో సరికొత్తఆకర్షణ 'ఏకాక్షరి'. అంటే ఒకే అక్షరంతో ఒక అర్థం వచ్చే మాట. దీనికి ఆధారాలు విడిగా ఇవ్వడం జరిగింది. అడ్డము, నిలువుల ప్రమేయంలేదు. ఆధారం తాత్పర్యాన్నిబట్టి ఆఒక్క అక్షరంవేసి అవి నింపాలి. మిగతావి మామూలే.

ఏకాక్షరి:


3. ప్రబంధ కవులంతా ఈ కారం చుట్టంగే కృతి చెప్పేవారు కారు.
12. ప్రపంచం అంతా ఈ కారంలోంచే పుట్టింది.
13. ఇది రెండుసార్లు అంటే చాలు దండోరా వేసినట్టే.
24. ఒక్కసారి రమ్మనండి.
25. పాలులేని పాపాయి యిలా అయిపోయింది.
26. ఈ బుద్ధి ప్రళయాంతక మన్నారు.
27. ఆడది ఏ కంట చూసినా ఫరవాలేదు కాని, ఈ గంట చూస్తే దాసుడు కానివాడు లేడంటారు.
39. నాదన్నమాటే.
40. నాది కాదన్నమాటే.
48. కొందరీ మాటంటే కోటి మంది వస్తారు.

గ్రమ

ఉపాధ్యాయుడు "గుర్రము" అని వ్రాయమంటే గోపి "గ్రమ" అని వ్రాసిచూపాడు.
ఉపా-మరి కొమ్ములేవిరా?
గోపి—గుర్రానికి కొమ్ములు లేవనిమీరేగా చెప్పారు సార్?

—ఎ. విశ్వం ((జగ్గయ్యపేట)

అడ్డము



1. ఏమైనా మంచి జరిగితే హస్తగుణం అంటారు.
4. పోగాలం వచ్చినపుడు చేప దీని జోలికి పోతుంది.
6. పానకం మధ్య పుడక పోయేసరికి అది చిక్కనైంది.
7. విక్షేపం తోటిదే. అలాటిదే.
9. పనివాడితనం గలవాడి బుద్ధి పదును తెలీదా ?
10. వెయ్యి. బహువచనం వెయ్యి.
* 14. త్రిపుటతాళం వేసి పేజీ చింపండి.
16. అసలే నాటకరంగం అందులో గంద్రగోళం.
19. వత్తుం పెట్లో డబ్బులు దాచుకునే నాయనమ్మ.
20. 8 నిలువును పైతునా అన్న రాక్షసుడు.
22. ఈశ్వరుడి కంఠంలోని గరళంలోని కంఠం.
28. చంద్రమతికి వరం ఉంది, తన మాంగల్యం ఇతనికి తప్ప మరొకరికి కనబడదని.
31. అదిగో అనడమే తప్ప వక్రమంగా కనబడ్డం లేదది.
33. చూడండి, అక్కైన చేసిన పని రాయండి.
34. పాపి కటికనేలమీదే పరుండామన్నా అదీ సరిగా లేదు.
37. ఇవి నువ్వు అలకించు.
41. జాలు సరిచేస్తే సరి.
43. గోపు తివ్వే నాటిలోనే పాటా మాటా కూడా ఉంది.
44. రెండో కోణంలోంచి కూడా చూస్తే గాని అసలు గుణం కనబడదు.
46. అనగనగా రాజుల కొడుకులు రోజూ అడవిలో ఆడే ఆట.
47. కదంబం కలగలుపే గదా.
49. ఏ పాటు తప్పినా ఈ పాటు తప్పదు.

నిలువు

1. ముందొక్కసారి వాయిస్తే సరి, పా శా ల పుస్తకం దొరక్కేం జేస్తుంది ?
2. ఎవని ధైతేనేమి తోట చూసి ఆనందించండి.
4. గాడిద ఎపుడూ వెళ్లి వచ్చేదారి దానిలోనే ఉంది.
5. తినగా తినగా తీయన యేది. తిరగేస్తే సరి.
6. జపాను పుస్తకం పక్కపీదుంది. ఆ పక్కనే చూడండి.
8. ధిక్కారమున్ సహించలేననేవాడు కృష్ణలీలలో గర్గయ్యగారు.
9. మీరనే వీరినా లేక ......
11. కీయిస్తే ఆడే బొమ్మ.
15. తలా తోకా ఒక్కలాగే వున్న ముల్లు తెగింది.
16. చాలా అన్నమాట.
17. పీట తిరగెయ్యండి.
18. సాక్షాత్తు భగవంతుడి నెత్తెక్కి కూర్చున్నది.
19. పాములో పరుషమైనది సరళమైనా కష్టమే.
21. వసుమతిలో బుద్ధిమంతుడు.
23. ఈసారి యుద్ధం వస్తే ఆ గంద్రగోళములో భూమి ఇలా అయిపోతుంది.
28. తాపసిలో 'క్రూర' తనం తొంగిచూస్తోంది.
29. వాకిటిలో వంది ఉంది.
30. ప్రపంచంలో అందరికన్న గొప్పవాడిని ఎవరు?
31. అహోరాత్రాలూ సముద్రం ఒడ్డుకి వస్తూ పోతూ ఉండేది.
*32. మంచి పుస్తకాలు చదివితే స్వర్గం కనిపిస్తుంది.
33. నెలలు నిండిన గర్భిణి.
35. కాళ్లూ చేతులూ లేకపోయినా కంచికి నడిచేవి.
36. బయట పడక రణం సాగించగల గడసరి.
38 బ్రహ్మరాత ఇటు ఉండునట.
42. ధర్మరాజా ! దంచేస్తున్నా ననుకుంటున్నావు గాని అది వ్యసనం అని తెలుసుకో.
43. రాపాకలో నీ కో గుడిశ ఉందటగా !
45. రబ్బరు—తుంది తిరగేసుంది.
46. —కత్తితో వేసేది.

ఆధారాల పోటీ

గళ్ల నుడికట్టు—41 లో 14 అడ్డం మాటకు, 32 నిలువు మాటకు మేము ఇచ్చిన ఆధారాల కన్న ఉత్తమమైనవి పంపేవారికి రు. 5 లు బహుమతి ఇస్తాము. ఆధారాలు మాకు చేరవలసిన ఆఖరి తేది మార్చి 4, 1961.

గళ్ళ నుడికట్టు-39

ఆధారాలపోటీ ఫలితం

శ్రీ కె. రామకృష్ణ (విశాఖపట్టణం) పంపిన ఆధారాలు ఉత్తమమైనవిగా నిర్ణయించి, ఆయనకు బహుమతిగా రు. 5 లు పంపుతున్నాము.

శ్రీ రామకృష్ణ పంపిన ఆధారాలు ఇవి :

8 నిలువు. "ఓ లిప్తకాలం ఇలా రండి, పిల్లనమ్మిన డబ్బేది ?" (మేము ఇచ్చినది — కన్యాశుల్కానికి 'యాస బాసా ?') జవాబు—ఓలి.

16 అడ్డం. "విసాళని 'వినా' వినా." (మేము ఇచ్చినది—10 నిలువులో పట్టుకు పీడించే గ్రహం) జవాబు—శని.

పొట్టి కథలు

పెద్దగుప్పిడి

ఐదేళ్ల బాబు వాళ్లమ్మతో బజారు కెళ్లాడు. షాపులో కావలసిన వస్తువులన్నీ కొనుక్కున్న తరువాత షాపుయజమాని బాబునుచూచి ముచ్చటపడి - 'అబ్బాయీ' ఇదుగో ఈసీసాలోనిచాక్లెట్లు తీసుకో. నీవు చేయిపెట్టి తీసుకో" అన్నాడు. బాబు ఊరుకున్నాడు. ఏమీ అనలేదు. మళ్లీ షాపు యజమాని 'ఏం బాబూ! నీకు చాక్లెట్లంటే ఇష్టంకదూ!' అని బాబుని అడిగాడు. బాబు 'అవును' అని మెల్లగా అన్నాడు.

కుర్రవాడు సంకోచిస్తున్నాడని షాపు యజమాని తానే సీసాలో చేయివేసి, గుప్పిట్లో చాక్లెట్లుతీసి బాబు జేబుల్లో నింపాడు. బాబు జేబులను అనుకూలంగా తెరచి ఉంచుకున్నాడు కూడాను.

దారిలో బాబును వాళ్ళమ్మ ఎందుకు మొదటే చాక్లెట్లు తీసికొమ్మంటే తీసికోలేదని అడిగితే, బాబు ఇలా సమాధానము చెప్పాడు:

"మరి నా పిడికిలికన్న షాపు వాడి గుప్పిడి పెద్దదికదూ? అందుకని."

—ఎమ్. ప్రభాకరరావు, మద్రాసు.

—బహుమతి పొందిన కార్టూన్—



చిత్రకారుడు - ఎస్. వెంకటేశ్వరశాస్త్రి (విజయపురి సౌత్)

ఏదిముఖ్యం?

ఒకనాటి అర్థరాత్రి ఒకాయన పోలీస్ఠాణాకు రొప్పుతూ రోజుతూవచ్చి సబ్ ఇనస్పెక్టరుతో ఇలా అన్నాడు:

"అయ్యా! నిన్న సాయంత్రంనుండి నాభార్య కనిపించడంలేదు. దయచేసి దర్యాప్తు చేయించండి."

స. ఇ:- వివరాలు?

ఆయన:- అంటే?

స. ఇ:- పొడవూ, బరువూ, రంగూ, గుర్తులూ ఏమైనా?

ఆయన:- సరిగ్గా చెప్పలేనండి.

స. ఇ:- పోనీ ఆమె ఇంటినుండి వెళ్ళేముందు కట్టుకున్న దుస్తుంవివరాలు?

ఆయన:- సరిగా చూళ్ళేదండి..

స. ఇ:- పోనీ ఆమెకూడా తీసుకెళ్ళిన వస్తువులు?

ఆయన:- వస్తువులేం తీసుకెళ్ళిందో చూళ్ళేదండి. గాని మా కుక్కమాత్రం ఆమె వెనకాల వెళ్ళినట్టు గుర్తుంది.

స. ఇ:- పోనీ ఆ కుక్క వివరాలు?

ఆయన:- వ్రాసుకోండి. పులిలాభీకరంగా వుంటుంది. తోక పదీ లేక పన్నెండు అంగుళాల పొడవూ; ఎత్తు రెండు అడుగుల రెండుం ముప్పావు అంగుళాలూ; పొడవు రెండడుగుల పదకొండున్నర అంగుళాలూ; బరువు ఎనభై మూడు పౌన్లూ; కుడికాలిమీద నల్లని మచ్చ; వెనుక ఎడమ కాలి మీద కాలిన గాయం మచ్చ; గోధుమ వర్ణం...

స. ఇ:- చాల్లెండి. మీ కుక్కను వెతక ప్రయత్నిస్తాం.

—డి. వి. రమణమూర్తి (కలకత్తా-48)


Printed and Published for NageswaraRao Estates (Private) Ltd,. by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad




బోరీబందర్ (బొంబాయి)

ఫోటో—ఎస్. వి. సత్యనారాయణ (సికిందరాబాదు)

Regd. No. M 4479 ANDHRA-SACHITRA VĀRA PĀTRIKA




పిల్లలందరికీ ఇష్టం బ్రౌన్ అండ్ పాల్సన్‌వారి బ్లామాంజి



బ్రౌన్ అండ్ పాల్సన్ సువాసనగల కార్న్‌ఫ్లవర్

బ్లామాంజి నోట్లోవేయగానే కరిగిపోయే అత్యుత్తమ ఫలాహారము. దీనిని మీరు బ్రౌన్ అండ్ పాల్సన్‌వారి సువాసనగల కార్న్‌ఫ్లవర్‌తో చేస్తే సర్వదా భోగ్యమైన సఫల సిద్ధం, ఎందుచేత ననగా బ్రౌన్ అండ్ పాల్సన్ వారి కార్న్‌ఫ్లవర్ మెత్తని సమాన చిక్కదనముగా మిశ్రమ మగును ఏమాత్రమూ ముద్దగా కరుడు కట్టదు అది 5 రుచికరమైన సువాసనలలో లభించుచున్నది. వనిల్లా, రాస్‌బెర్రీ, కారమెల్, స్ట్రాబెర్రీ, పైనాపిల్ బ్రౌన్ అండ్ పాల్సన్‌వారి ఇతర వివిధ రకములు, పేటెంట్ కార్న్‌ఫ్లవర్, రైన్లీ వెరైటీ కస్టార్డ్స్, కస్టార్డు పౌడరు.



బ్రౌన్ అండ్ పాల్సన్
ఫ్లేవర్డ కార్న్ ఫ్లవర్

కార్న్ ప్రొడక్ట్స్ కొ., (ఇండియా) ప్రయివేట్ లి.,



ఉచితం: ఉత్సాహకరమైన కొత్త ఫలహార ముల ఉచిత పుస్తకము కోసం ఈ కూపన్, పూరించి పంపండి. ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగు గుజరాతీ, మలయాళం, మరాటీ, ఉరుదు. లేక బెంగాలిభాషలలో లభించును (అక్కర్లేని భాషను కొట్టివేయండి.)

తపాలా ఖర్చుల నిమిత్తం 25 న. పై. తపాలా బిళ్లలను నేను ఇందుతో పంపితిని.

శ్రీ. శ్రీమతి, కుమారి ....
. .. .
చిరునామా . . ..
....

డిపా. నం. APW-3
కార్న్ ప్రాడక్ట్స కొ. (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్.
పోస్టుబాక్సు నం 994, బొంబాయి 1
ఈ బహుమతి భారతదేశంలో మాత్రమే

భారతదేశంలో ఏజెంట్లు: ప్యారీ & కం. లి.